# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 244 | ఆదివారం 31 -08 -2025 | పేజీలు : 12 | వెల-3


# కుప్పంకు కృష్ణా జలాలను తీసుకువచ్చాం:సీఎం

- హంద్రీ-నీవా ద్వారా కుప్పం నియోజకవర్గానికి చేరిన కృష్ణా జలాలు
- పరమ సముద్రం వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన ముఖ్యమంత్రి
- 1999లో తాను ప్రారంభించిన ప్రాజెక్టు కల నెరవేరిందని వెల్లడి
- ఎన్నో అడ్డంకులు దాటి లక్ష్యాన్ని సాధించామని పేర్కొన్న చంద్రబాబు
- రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరందిస్తామని స్పష్టమైన హామీ

నీటి విలువ తెలిసిన పార్టీ టీడీపీ అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. చిత్తుశుద్ధి అంటే ఏదైనా సాధ్యమని, ముఠా రాజకీయాలు లేకుండా చేసిన పార్టీ టీడీపీ అని ఆయన చెప్పారు. హంద్రీనీవా ఫేజ్-1, 2 లతో 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, హంద్రీనీవాతో పరిశ్రమలకు కూడా నీళ్లు ఇస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. హంద్రీనీవాతో చిత్తూరుకు కూడా నీళ్లిచ్చే బాధ్యత నాదని సీఎం చెప్పారు.

సీఎం చంద్రబాబు ఇవాళ కుప్పం నియోజకవర్గంలో పర్యటించారు. కుప్పంలో క ృష?మ్మకు జల హారతి ఇచ్చిన సీఎం.. హంద్రీనీవా కాల్వల విస్తరణ పనుల ద్వారా కుప్పంలో చివరి భూముల వరకు క ృష? జలాలు చేరాయని సంతోషం వ్యక్తం చేశారు.



2లో

కుప్పం,ప్రతినిధి ఆగస్టు 30 :పల్లె వెలుగు

## వచ్చిన యూరియా గోరంత... పంపిణీ అంతంత.

**రైతులకు తప్పని యూరియా తిప్పలు. రాత్రింబవళ్లు యూరియా కోసం ఎదురుచూస్తున్న రైతులు.**

2లో



కేసముద్రం, ఆగస్టు 30 (పల్లె వెలుగు : ఎన్ని ప్రయత్నాలు చేసినా రైతులకు యూరియా తిప్పలు తప్పడం లేదు. వచ్చే యూరియా గోరంతయితే ఇచ్చే యూరియా అంతంత మాత్రంగానే ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలకు సకాలంలో యూరియా అందివ్వకపోతే పంటలు చేతికొచ్చే పరిస్థితి లేదని, రాత్రింబవళ్లు ఎదురుచూసిన చేతికి మాత్రం ఒకటే బస్తా వస్తుందని, రైతులకు సరిపడా యూరియాను ప్రభుత్వం ఎందుకు అందచేయక పోతుందని ప్రశ్నిస్తున్నారు. శనివారం కల్వల గ్రామంలో యూరియా పంపిణీ ఉద్రిక్తతలకు దారి తీసింది. రాత్రి నుండి ఎదురుచూస్తున్న రైతులు లైన్లో నిలబడడంతో రోడ్డుపై రాకపోకలకు ఇబ్బందిగా ఉండడంతో సీఐ సర్వయ్య నేత ృత్వంలో ఎస్సైలు మురళీధర్



2లో



# జన సైనికుల కోసం త్రిశూల్



- గుర్తింపు-నాయకత్వం-భద్రత
- దసరా తర్వాత నాయకులకు శిక్షణ
- పనిచేసేవారినే బాధ్యులుగా తీసుకుంటాం
- పదేళ్ల సమయం ఇవ్వండి నాకు..దేశ పునర్నిర్మాణ నేతలుగా మారుస్తా
- మండల స్థాయి నుంచి పార్టీని పర్యవేక్షిస్తా
- ప్రతి రోజూ నాలుగు గంటలు కేటాయిస్తా
- సినిమాల్లో హీరోనే అయినా'లోపల రగిలే అగ్నిగుండం' ఉంది
- కూటమిలో కోపతాపాలు వద్దు
- మేమొచ్చాక చాలానే చేశాం
- విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాం
- పోలవరానికి వేల కోట్లు తెచ్చాం
- 67 లక్షల మంది తల్లులకు ఆర్థిక సాయం
- దీపం-2 కింద ఉచితంగా కోటి సిలిండర్లు
- బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
- పంచాయతీల్లో 4 వేల కి.మీ. సీసీ రోడ్లు
- 1.2 కోట్ల మందికి తాగునీరు అందించాం
- 'సేనతో సేనాని' సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్

క్రియాశీల కార్యకర్తలు నాయకులుగా ఎదిగేందుకు రోడ్ మ్యాప్ రూపొందించానని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. దసరా తర్వాత 'త్రిశూల్' పేరిట శిక్షణ ఇస్తామని తెలిపారు. త్రిశూల్ అంటే 'గుర్తింపు-నాయకత్వం-భద్రత'గా పేర్కొన్నారు. 'పదేళ్ల సమయం నాకు ఇవ్వండి.. దేశ పునర్మిర్మాణం చేసే నాయకులుగా మారుస్తా.. దేనినైనా తట్టుకుని నిలబడగలమని నమ్మకం ఉంటే ముందుకురండి.. మీ విజయం వెనుక నేనుంటా'.. అని జనసైనికులకు భరోసా ఇచ్చారు. విశాఖపట్నంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో శనివారం సాయంత్రం 'సేనతో సేనాని' పేరిట క్రియాశీల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దీనికి 15 వేల మందిని ఆహ్వానించారు.ఒడిసా, తెలంగాణ, కరా?టక, తమిళనాడు, మహారాష్ట్ర నుంచి కూడా అభిమానులు తరలివచ్చారు. వారినుద్దేశించి గంటసేపు ఆయన ప్రసంగించారు. జనసేన ఆవిరావేం నుంచి కూటమి ప్రభుత్వ భాగస్వామిగా ఎదగడం వరకు పుష్కర కాలంలో ఎదుర్కొన్న ఆటుపోట్లను వివరించారు. భవిష్యత్‌లో పార్టీ ఎలా ఉంటుందో విశదీకరించారు. అన్నీ తట్టుకుని నిలబడినందునే ఇప్పుడు భారతదేశంలో 100 శాతం స్ట్రయిక్ రేట్ సాధించిన పార్టీగా గుర్తింపు వచ్చిందని చెప్పారు. 'మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్' పేరుతో చేపట్టే 'త్రిశూల్' కార్యక్రమంలో కార్యకర్తలకు గుర్తింపు కార్డులు ఇచ్చి..

2లో



## ఎస్‌సీవో సదస్సు కోసం చైనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీ



- ఎస్‌సీవో శిఖరాగ్ర సదస్సు కోసం చైనాకు ప్రధాని మోదీ
- టియాన్జిన్ నగరానికి చేరుకున్న భారత ప్రధాని
- చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ప్రత్యేకంగా భేటీ
- రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ చర్చలు జరపనున్న మోదీ
- అమెరికా సుంకాల నేపథ్యంలో పర్యటనకు పెరిగిన ప్రాధాన్యం

2లో

అమెరికాతో వాణిజ్య సంబంధాలు కాస్త బెడిసికొట్టిన కీలక తరుణంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటనకు వెళ్లారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఆయన శనివారం చైనాలోని టియాన్జిన్ నగరానికి చేరుకున్నారు. ఏడేళ్ల విరామం తర్వాత చైనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీకి అక్కడి ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది.ఇటీవల భారత్‌పై అమెరికా 50 శాతం మేర వాణిజ్య సుంకాలను విధించిన సంగతి తెలిసిందే.

## టీచర్ల ప్రమోషన్‌లలో దొంగాట

- ఆరుగురికి అడ్డగోలుగా ఉద్యోగోన్నతులు
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు ఫిర్యాదులు
- విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలతో రీ కౌన్సెలింగ్
- నలుగురికి ఎస్‌జీటీలుగా రివర్షన్!

2లో





# రేషన్ మాఫియా

- తాడేపల్లిగూడెం టు కాకినాడ
- జోరుగా బియ్యం అమ్మకాలు
- గూడెం కేంద్రంగా ఇతర జిల్లాల నుంచి భారీగా తరలింపు
- కూటమి ప్రభుత్వం వచ్చిన మొదట్లో కఠిన చర్యలు
- తనిఖీలు నామమాత్రం.. కట్టడికి అధికార యంత్రాంగం విఫలం

2లో

పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది. గతంలో రేషన్ బియ్యా నికి ఉమ్మడి పశ్చిమలోని నల్లజర్ల, ఉంగుటూ రు డెన్‌లుగా ఉండేవి. అటువంటి దందా ఇప్పుడు తాడేపల్లిగూడెం పట్టణానికి విస్తరిం చింది. కూటమి ప్రభుత్వం వచ్చిన కొత్తలో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడింది. తర్వాత తర్వాత తనిఖీలు నామమా త్రం కావడంతో మళ్లీ మాఫియా రెచ్చిపో తోంది. పట్టణానికి చెందిన ఓ వ్యాపారి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు.


# స్టీల్‌ప్లాంటు పరిరక్షణకు ముఖ్యమంత్రి కృషి



- ప్రక్షాళనలో భాగంగానే యాజమాన్యం సింగిల్ విండో కాంట్రాక్టర్ విధానాన్ని తీసుకొస్తోంది
- 42 విభాగాలకు 42 మంది కాంట్రాక్టర్లు మాత్రమే ఉండేలా చర్యలు
- నిర్వాసితులకు అన్యాయం జరగదు
- కాంట్రాక్టు కార్మికుల పోస్టుల్లో 50 శాతం నిర్వాసితులకు కేటాయించాల్సిందే
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

2లో

## 2న ముఖ్యమంత్రి రాక?



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వచ్చే నెల రెండో తేదీన నగరానికి రానున్నారు. తూర్పుతీరంలో నౌకా వ్యాపారం విస్తరణ, ఇతర అంశాలపై మంగళవారం ఉదయం నోవాటెల్ హెూటల్‌లో జరగనున్న ఈస్టుకోస్టు మేరిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో ఆయన పాల్గొననున్నారు.

# కుప్పంకు కృష్ణా జలాలను తీసుకువచ్చాం: సీఎం చంద్రబాబు

పరమసముద్రంలో బహిరంగ సభలో కుప్పం ప్రజలను ఉద్దేశించి ప్రసగించారు. కుప్పానికి రెండేళ్లు ముందుగానే కృష్ణా పుష్కరాలు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఇంకా అనేక అంశాలపై మాట్లాడారు. 'రాజకీయం అంటే రౌడీయిజం కాదు. సూపర్ సిక్స్.. సూపర్ హిట్. పోలవరం-బనకచర్ల పూర్తయితే ఎంతో ఉపయోగం. నదుల అనుసంధానంతో కరవు ఉండదు.. తెలంగాణ నేతలు ఈ విషయాన్ని గ్రహించాలి. వైసీపీ విష వృక్షంగా తయారైంది.. ఏ మంచి పనిచేసినా వైసీపీ దానిపై విష ప్రచారం చేస్తుంది. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు అత్యంత కీలకం. పోలవరం-బనకచర్ల పూర్తి చేస్తే కరవు అనే సమస్య ఉండదు. రెండు తెలుగు రాష్ట్రాలకు నదుల అనుసంధానం అవసరం. మంచి పనులు చేస్తుంటే కొందరు అడ్డుకుంటున్నారు. కొందరు విషవృక్షంలా మారి అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారు. కుప్పంలో రఫ్ఫా రఫ్ఫా రాజకీయం చేయాలనుకున్నారు. పులివెందుల, ఒంటిమిట్టలో ఏం జరిగిందో అందరూ చూశారు. దేశానికే అన్నదాతగా కృషా?, గోదావరి రైతులు. హంద్రీనీవా నీళ్లు తరలించేందుకు 27 లిఫ్ట్ ఇరిగేషన్లు ఏర్పాటు చేశాం. కుప్పానికి రెండేళ్ల కంటే ముందే కృషా? పుష్కరాలు వచ్చాయి' అని చంద్రబాబు చెప్పారు. ఒకప్పుడు రాయలసీమ రాళ్లసీమగా ఉండేదన్న సీఎం చంద్రబాబు.. ఇప్పుడు కుప్పానికి కృషా? జలాలను తీసుకువచ్చామని, కృషా? జలాలను సీమకు తరలించాలని ఎన్టీఆర్ భావించారని అది ఇప్పుడు నెరవేర్చామని తెలిపారు. 'నేను ఏ పనిచేయాలన్నా వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తా. పవిత్రమైన సంకల్పం ఉంటే జయప్రదమవుతుంది. 2014-19 మధ్య రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.12,500 కోట్లు వ్యయం చేశాం. వైసీపీ పాలనలో కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. నీళ్లు వస్తే కొందరు జీరి?ంచుకోలేకపోతున్నారు. ప్రతీ చెరువుకు నీరు ఇచ్చే బాధ్యత నాది. వైసీపీ నేతలు గేట్ల సెట్టింగ్ వేసి డ్రామాలాడారు. జగన్ హెలికాప్టర్ ఎక్కేలోపే నీరు ఆగిపోయింది. అబద్ధాలు చెప్పడంలో వైసీపీ దిట్ట. అసాధ్యమైన పనులను సాధ్యం చేయడం %చీణా% లెక్క.' అంటూ సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.



# జన సైనికుల కోసం త్రిశూల్

సెంట్రల్ ఆఫీసు నుంచి, పార్టీ నాయకులతో, పనిచేసే వ్యవస్థతో అనుసంధానం చేస్తామని చెప్పారు. దీనికి బాధ్యులుగా పనిచేసే వారినే తీసుకుంటామని, గాలికి తిరిగే వారు అర్హులు కాదని స్పష్టంచేశారు. మానసిక స్థైర్యం ఉంటే జనసేన జాతీయ పార్టీగా మారుతుందని వ్యాఖ్యానించారు. కులం కోసం తాను రాలేదని, మానవాళి సంక్షేమం కోసం వచ్చానన్నారు. అన్ని మతాలను గౌరవిస్తానని చెప్పారు. డిప్యూటీ సీఎం ఇంకా ఏమన్నారంటే..

**ఆంధ్రాలో పోరాట పటిమ ఉంది** ఆంధ్రప్రదేశ్‌లో పోరాట పటిమ లేదని చాలామంది వ్యాఖ్యానిస్తున్నారు. కానీ ఇక్కడ ఆ పటిమ ఉంది. అందుకే కూటమికి 164 సీట్లు, జనసేనకు అందులో 21 ఇచ్చారు. నాయకత్వం పదవి కాదు.. బాధ్యత. ప్రజాసమస్యల పట్ల అంకిత భావంతో పనిచేసే వారు నిలబడతారు. పార్టీలో సభ్యుడిగా చేరితే క్రియాశీల కార్యకర్తగా.. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయి నాయకులుగా జనసేన నడిపిస్తుంది. దీనికోసం శిక్షణ, వర్క్‌షాపులు వంటివి నిర్వహిస్తాం. త్వరలో కర్షక, కార్మిక విభాగాలు కూడా ప్రారంభిస్తాం. పోరాడి నిలబడడానికి నాకు పుష్కర కాలం పట్టింది. మీరు కూడా మీ ప్రాంతాల్లో గట్టిగా నిలబడితే పోరాటానికి అవసరమైన వనరులను నేనందిస్తా. ఇకపై పార్టీని మండల స్థాయి నుంచి నేనే పర్యవేక్షిస్తా. రోజుకు నాలుగు గంటలు పార్టీకి కేటాయిస్తా. పార్టీ సంస్థాగత నిర్మాణం ఎలా ఉండాలనే దానిపై ఇప్పటికే ప్రణాళిక రూపొందించాం.

**కూటమి బలంగా ఉండాలి..** లేదంటే రాష్ట్రానికే నష్టం

కూటమి బలంగా ఉండాలి. తెలుగుదేశం పార్టీతో ఏమైనా చిన్నచిన్న ఇబ్బందులు ఉంటే నాకు చెప్పండి. వాటిని సరిచేస్తాం. కోపతాపాలకు పోయి కూటమి విడిపోయేలా చేయొద్దు. అలా చేస్తే ప్రజలకు, రాష్ట్రానికి నష్టం జరుగుతుంది. మళ్లీ అరాచక పాలకులు వస్తారు.

**కన్‌ఫ్యూజన్‌లో ఉన్నానన్నారు..** 2019-24 మధ్య ఐదేళ్లు అన్ని విధాలుగా నాటి అధికార పార్టీ నలిపేసింది. కులాలను కలిపే ఆలోచన చేశా.. పర్యావరణం గురించి మాట్లాడా.. అవినీతి రహిత సమాజం కావాలన్నా.. రోజుకొక మాట చెబుతాడు. కన్‌ఫ్యూజన్‌లో ఉన్నాడని చాలామంది అన్నారు. కానీ కార్యకర్తలైన మీరంతా నమ్మారు.. మీరు నాలో భవిష్యత్ చూశారు. ఆ ఫలితమే 21 మంది జనసేన నుంచి గెలుపొందారు. జనసేన 150 మందితో మొదలై నేడు 15 వేల మంది క్రియాశీల కార్యకర్తలు, 12 లక్షల మంది సభ్యత్వం కలిగిన పార్టీగా ఎదిగింది. ఉద్దానంలో కిడ్నీ సమస్యకు పరిష్కారం చూపించింది. గిరిజన గ్రామాలకు డోలీ మోతలు తప్పించి రహదారులు వేయగలిగింది. 2019లో పార్టీ ఓడిపోగానే చాలామంది పారిపోయారు. నత్తగుల్లలు వెళ్లిపోయాయి. రక్తనాళాలు మిగిలాయని భావించా. నిస్వార్థంగా పనిచేయడం వల్లే ఫలితాలు వచ్చాయి. అధికారంలో భాగస్వాములు కాగలిగాం.

**మీరంతా అన్‌సంగ్ హీరోస్..**

పార్టీ కోసం అనేక కష్టనష్టాలు ఓర్చి పనిచేస్తున్న జన సైనికులు, వీర మహిళలు 'అన్‌సంగ్ హీరోస్'. కష్టమైనా వెరవకుండా అండగా నిలబడ్డారు ఇక నుంచి ప్రతి ఒక్కరూ వేదికపై నుంచి మాట్లాడి తమ అభిప్రాయాలు చెప్పాలి. గడచిన పదేళ్లలో తగిలిన ప్రతి దెబ్బతో రాటుదేలుతూ ఒక్కొక్క అడుగూ వేసుకుంటూ ముందుకెళ్తూ.. మరింత ధైర్యంతో పనిచేస్తున్నాను. ఈ ప్రయాణంలో ఏ పదవి, హోదా ఆశించకుండా పనిచేసే వీరమహిళలు, జన సైనికులు నిజంగా అన్‌సంగ్ హీరోస్. మీరంతా నిజమైన యుద్ధవీరులే. సినిమాల్లో హీరోనే అయినా 'లోపల రగిలే అగ్నిగుండం' ఉంది. అది బయటవారికి తెలియదు. జనవాణి కోసం నేను విశాఖ వస్తే నోవాటెల్ హోటల్‌లో బంధించారు. భీమిలి జనసేన నాయకులపై హత్యాయత్నం కేసులు పెట్టారు. అయినా ఏ రోజూ భయపడలేదు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా తెలుసు. అయినా ఒక్క ఫోన్ కాల్ కూడా చేయలేదు. ఇది నా నేల.. నేనే తేల్చుకుంటానని పోరాడా. జనసేన వీర మహిళలు వీధిలో పేరంటాలకు వెళ్లాలి.. ఊళ్లో పోరాటాలు కూడా చేయాలి. మహిళలకు 33% రిజర్వేషన్ తప్పనిసరిగా అమలు చేస్తాం. అయితే అవి భర్తల అజమాయిషీలో పనిచేసేవారికి కాదు. స్వతంత్రంగా పనిచేసేవారికే ఇస్తాం.

**ఇవన్నీ మనమే చేశాం**

అధికారంలోకి వచ్చాక ఏంచేశారని చాలామంది ప్రశ్నిస్తున్నారు.. చాలానే చేశాం. విశాఖ స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణ ఆపాం. రెండు విడతలుగా రూ.8,625 కోట్లు, రూ.3,295 కోట్లు ఆర్థిక సాయం ఇప్పించాం. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,157 కోట్లు, రెండోసారి 5,936 కోట్లు మం జూరు చేయించాం. తల్లికి వందనంలో 67.27 లక్షల మంది తల్లులకు ఆర్థిక సాయం చేశాం. దీపం-2 పథకం కింద కోటి గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇప్పించాం. మూడుసార్లు ఉచిత గ్యాస్‌కు రూ.13,425 కోట్లు కేటాయించాం. స్త్రీశక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచి త ప్రయాణం కల్పిస్తున్నాం. దీనికి రూ.2 వేల కోట్లు కేటాయించాం. పంచాయతీల్లో 4 వేల కి.మీ.ల సీసీ రోడ్లు వేయించాం. జల జీవన్ మిషన్ కింద రూ.1.2 కోట్ల మందికి రూ.7,910 కోట్లతో తాగునీరు అందించే ఏర్పాట్లు చేశాం.

**గురజాడ ఇల్లు నిలబెడతాం** విజయనగరంలో గురజాడ అప్పారావు ఇల్లు పాడైందని, దానిని కాపాడాలని ఆయన మనవళ్లు పోస్టుకార్డు ఉద్యమం చేశారు. ఆయన ఇంటిని ఆధునికీకరించి, రచనలన్నీ డిజిటలైజేషన్ చేయిస్తామని హామీ ఇస్తున్నా.

# స్టీల్‌ప్లాంటు పరిరక్షణకు ముఖ్యమంత్రి కృషి

స్టీల్ ప్లాంటు పరిరక్షణకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశేష కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. శనివారం గాజువాకలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లాంటు ప్రక్షాళనలో భాగంగా యాజమాన్యం సింగిల్ విండో కాంట్రాక్టర్ విధానాన్ని తీసుకువస్తున్నదన్నారు. గతంలో వెయ్యి మంది కాంట్రాక్టర్‌లు ఉండేవారని, ప్లాంటుపై ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రస్తుతం 42 విభాగాలకు 42 మంది కాంట్రాక్టర్‌లు మాత్రమే ఉండేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. దీనిని కొంతమంది ప్రైవేటీకరణగా చిత్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. గతంలో కొంతమంది కాంట్రాక్టర్‌లు, అధికారులు, కార్మిక నాయకులు కుమ్మక్కై లేని రెండు వేల మంది కాంట్రాక్టు కార్మికుల పేర్లను చూపించి జీతాలు దోచుకున్నారన్నారు. బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టిన తరువాత అవకతవకలు బయపడ్డాయన్నారు. వెంటనే తప్పుడు పేర్లను తొలగించడం జరిగిందన్నారు. స్టీల్‌ప్లాంటు నిర్వాసితులకు అన్యాయం జరగదని, అందరికీ ఉపాధి కల్పించడానికి కృషి చేస్తున్నామని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కాంట్రాక్టు కార్మికుల పోస్టుల్లో యాభై శాతం నిర్వాసితులకు కేటాయించాల్సిందేనని స్పష్టం చేశారు. ప్లాంటులో ఈ నిబంధనను తప్పనిసరిగా పాటించాలన్నారు. నిర్వాసిత కాంట్రాక్టు కార్మికులను తొలగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మిగిలిన నిర్వాసితులకు కూడా ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. నిర్వాసిత కార్మికులు, సీనియర్ కాంట్రాక్టు కార్మికులను కాంట్రాక్టర్లు కొనసాగించాలన్నారు. నిర్వాసితులకు అన్యాయం జరగదని, వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్‌లు, నాయకులు పాల్గొన్నారు.

## ఏనుగు దాడిలో గుంటూరు జిల్లా వ్యక్తి మృతి

తమిళనాడులోని నీలగిరి జిల్లాలో ఏనుగు దాడి చేయడంతో గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పెన్స్‌టాక్ ప్రాంతంలోని ఓ ప్రైవేటు గెస్ట్‌హౌస్‌లో వంటమాస్టర్‌గా పని చేస్తున్న గుంటూరు జిల్లాకు చెందిన పేర్లి సుగంధరావు (36) శుక్రవారం రాత్రి 11.30 గంటల ప్రాంతంలో తన గది నుంచి బయటకు వచ్చాడు. అదే సమయంలో అక్కడకు వచ్చిన ఏనుగు.. అతనిపై హఠాత్తుగా దాడి చేసింది. దీంతో అతను అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న పోలీసులు, అటవీశాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఊటీ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.



# ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి




రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో కిరాయి లేక తీవ్రంగా నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ నాయకుడు బలసా శ్రీను డిమాండ్ చేశారు. శనివారం రామభద్రపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన జీవో -21ను రద్దుచేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన ప్రభుత్వ హామీ నెరవేర్చాలని కోరారు. ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబరు 19న చలో విజయవాడ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ అజురఫీ జాన్‌కు వినతిపత్రం అందించా రు. కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు లోకేష్, వెంకటేష్, రామకృష?, సోములు, మురళీ, రాజు, శ్రీను, అప్పారావు, లెంక మురళి పాల్గొన్నారు.

**ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు** ఆటో డ్రైవర్లు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని బొబ్బిలి రూరల్ సీఐ కె.నారాయణరావు హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో శనివారం ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. వృద్ధులకు, చిన్న పిల్లలకు సహాయం అందించాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వెలమల ప్రసాదరావు పాల్గొన్నారు.

# ప్రతి హామీ పక్కాగా అమలు

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని పక్కాగా అమలు చేస్తామని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన తెలిపారు.. వైసీపీ అరాచకపాలన పుణ్యమా అని రాష్ట్రం సర్వనాశనమైపోయిందని, దీనిని చక్కదిద్దేందుకు కూటమి ప్రభుత్వం రాత్రింబవళ్లు శ్రమిస్తోందని చెప్పారు.శనివారం బొబ్బిలిలో విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడుచేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. పారాది వంతెన నిర్మాణం పూర్తి చేయడం చేతకాకపోవడంతో ఆ బాధ్య తలను తాము నిర్వహిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గ రోడ్ల దుస్థితిని ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో బొబ్బిలి-తెర్లాం రోడ్డుకు రూ.4.50 కోట్లు, స్టేట్‌హైవేకు రూ. 4.50 కోట్లు, ఆకులకట్ట-పినపెంకి రోడ్డుకు రూ.2.50 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.బొబ్బిలిలోని పలు రోడ్లకుమరమ్మతుల కోసం సుమారు రూ.10 లక్షలు వెచ్చించామని, వీటికి సంబంధించిన పక్కా లెక్కలు ఉన్నాయని చెప్పారు. ఎన్నికల్లో ఘోర పరాజయంచూసిన తరువాత శంబంగి మతిసక్రమంగా పనిచే యడం లేదన్నారు.

# వచ్చిన యూరియా గోరంత... పంపిణీ అంతంత.





రాజ్, కరుణాకర్ ల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. తోపులాట జరగకుండా ప్రతి రైతుకు యూరియా బస్తాను అందివ్వాలని రైతులను రైతు వేదిక ఎదురుగా ఉన్న ఆదర్శ పాఠశాల ఆవరణలోకి రైతులను తీసుకెళ్లారు. దీంతో కొద్దిగా ఉద్రిక్తపు వాతావరణం నెలకొంది. మాకంటే మాకంటూ రైతులందరూ ఒకేసారి యూరియా బస్తాల టోకెన్ ల కోసం ఎగబడడంతో పోలీసులు కూడా ఒకింత అసహనానికి గురయ్యారు. 400కు పైగా వచ్చిన యూరియా బస్తాలకు వెయ్యికి పైగా రైతులు ఉండడంతో గ్రామాల వారిగా రైతుల జాబితాలను పోలీసులు సిద్ధం చేశారు. అయినా కూడా శాంతించని రైతులు తిరిగి రైతు వేదిక వద్దకు చేరుకొని టోకెన్ల కోసం ఎదురు చూశారు. ఈ పరిస్థితులల్లో మండల వ్యవసాయ అధికారి రైతులతో మాట్లాడే అవకాశం కూడా లేకుండా పోయింది. సీఐ సర్వయ్య, ఎస్సైలు మైకు ద్వారా, డీజే సౌండ్ సిస్టం ద్వారా రైతులకు ఎంత నచ్చ చెప్పిన కూడా రైతులు శాంతించని పరిస్థితి నెలకొంది. అసలు పోలీసుల వల్లే రావాల్సిన యూరియా బస్తాలు కూడా రాలేకపోయాయని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా బస్తా తీసుకున్న సమయంలో ఒక మహిళ కళ్ళు తిరిగి పడుకోవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తుందని, ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు సరిపడా యూనియన్ అందజేయాలని ప్రభుత్వాన్ని రైతులు కోరారు. చివరికి పోలీసుల బందోబస్తు మధ్య మండల వ్యవసాధికారి మండల కేంద్రానికి చేరుకోవడం, క్యూ లైన్ లో ఎదురు చూసిన వారికి కాకుండా బయటి వారికి టోకెన్లు ఎలా ఇస్తారని రైతులు అధికారులపై తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ పరిస్థితి ఎప్పటికీ మారుతుందో తెలియదంటూ రైతులు వాపోయారు.



# రేషన్ మాఫియా

నేరుగా కాకినాడ పోర్టుకు తరలిస్తున్నారు. ఎగుమ తిదారులకు అమ్మకాలు జరిపి సొమ్ములు చేసుకుంటున్నారు. ప్రభుత్వం షార్టెక్స్ బియ్యం సరఫరా చేస్తుండడంతో ఎగుమతికి అనువుగా ఉన్నాయి. మిల్లర్లు 15 శాతం నూకతో ప్రభు త్వానికి బియ్యాన్ని అప్పగిస్తున్నారు.

ఇప్పుడు దందా మారింది. ఇతర ప్రాంతాల నుంచి వ్యాపారులు వచ్చి జిల్లాలో కొనుగోలు చేయడానికి లేదు. కొనుగోలు చేసినా సరే తాడేపల్లిగూడెం దళారికి అప్పగించాలి. గూ డెంతోపాటు, ఇతర నియోజకవర్గాలకే కాకుం డా, ఇతర జిల్లాల నుంచి రేషన్ బియ్యాన్ని రప్పించుకుంటున్నారు. ఇప్పటి వరకు 25 లారీల్లో తాడేపల్లిగూడెం నుంచి కాకినాడకు తరలించినట్టు తెలుస్తోంది. రేషన్ బియ్యాన్ని పక్కదారిపట్టకుండా అధికార యంత్రాంగం తనిఖీలు చేస్తూ.. కేసులు నమోదు చేస్తున్నా.. ఇది సరిపోవడం లేదు. అధికారులపై ఒత్తిడి తెచ్చి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.

**రేషన్ బియ్యానికి డిమాండ్** గతంలో తెలంగాణ నుంచి జిల్లా మీదుగా కాకినాడకు రేషన్ బియ్యం తరలివెళ్లేవి. తెలం గాణలో సన్న బియ్యం పంపిణీ చేస్తుండడం తో ఆ రాష్ట్రం నుంచి రేషన్ బియ్యం దిగుమ తులు తగ్గిపోయాయి. జిల్లాలో డిమాండ్ పెరి గింది. వ్యాపారులు జల్లెడ పడుతున్నారు. లబ్ధి దారుల నుంచి కొనుగోలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం తాజాగా రేషన్ షాపుల వద్ద బి య్యం తీసుకునేలా చర్చలు చేపట్టింది. వృద్ధు లకు మాత్రమే ఇంటింటికి తీసుకువచ్చి అంది స్తున్నారు. డీలర్ల నుంచి రేషన్ పక్కదారి పట్టే అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతో ఇటీవల విజిలెన్స్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. అయిన ప్పటికి తాడేపల్లిగూడెం వ్యాపారి దందా ఇతర జిల్లాల అధికారులకు తలనొప్పిగా మారింది.

# టీచర్ల ప్రమోషన్‌లలో దొంగాట

ఉమ్మడి జిల్లాలో ఇటీవల నిర్వహించిన టీచర్ల బదిలీలకు ముందు సెకండరీ గ్రేడ్‌లకు స్కూల్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతులు కల్పించారు. ఈ క్రమంలో 17 సోషల్ స్టడీస్ స్కూలు అసిస్టెంట్ పోస్టులకు ఒక్కోదానికి ముగ్గురు చొప్పున 51 మందిని కౌన్సెలింగ్‌కు పిలిచారు. వారిలో 11 మంది మాత్రమే సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ తీసుకున్నారు. మిగిలిన వారు ముందుకు రాలేదు. దీంతో ఆరు పోస్టులు మిగిలిపోయాయి. నిబంధనల ప్రకారం ఈ పోస్టులకు మళ్లీ ప్రమోషన్ కౌన్సెలింగ్ తేదీ ప్రకటించి సీనియారిటీ జాబితాలోని తదుపరి టీచర్లను ఆహ్వానించాల్సి ఉంది. అయితే ఆ నిబంధనలకు అధికారులు నీళ్లొదిలారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పక్కనబెట్టి అందు బాటులో ఉన్న జాబితాలకు ఉద్యోగోన్నతులు కట్టబెట్టారు. మొదటి కౌన్సెలింగ్‌కు సీనియారిటీ జాబితాలోని 120వ నంబరు వరకు పిలవగా ఆ తర్వాత సీనియారిటీని విస్మరించి జాబితాలో ఎక్కడో 386 వరస నంబరు ఉన్న టీచర్‌కు కూడా ప్రమోషన్ కల్పించారు.

**గుట్టుచప్పుడు కాకుండా రీ కౌన్సెలింగ్** అక్రమ ఉద్యోగోన్నతుల గుట్టు రట్టవడంతో పాఠశాల విద్య డైరెక్టర్ ఆదేశాల మేరకు గత మంగళవారం గోప్యంగా రీకౌన్సెలింగ్ నిర్వహించారు. ఎలాంటి పత్రికా ప్రకటన కూడా ఇవ్వకుండా డీఈవో కార్యాలయం నుంచి నేరుగా అభ్యర్థులకు ఫోన్లు చేసి కౌన్సెలింగ్‌కు పిలిచారు. గతంలో అక్రమంగా ఉద్యోగోన్నతులు పొందిన ఆరుగురిని కూడా ఆహ్వానించారు. ఈ కౌన్సెలింగ్‌లో ప్రమోషన్ల జోన్‌లోకి గతంలో అక్రమంగా ఉద్యోగోన్నతి పొందిన వారు ఇద్దరు రాగా మిగిలిన నాలుగు పోస్టులు ఇతరులు కోరుకున్నారు. దీంతో పాతవారిలో నలుగురి ప్రమోషన్లను రద్దు చేశారు. వీరికి ఎస్‌జీటీలుగా రివర్షన్ ఇవ్వనున్నారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా ఈ నలుగురికి ముందస్తు నోటీసులు జారీ చేశారు.

## ఎస్‌సీవో సదస్సు కోసం చైనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీ



ముఖ్యంగా రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్నందుకు గానూ ఇందులో 25 శాతం సుంకాన్ని విధించింది. ఈ పరిణామాల నేపథ్యంలో మోదీ చైనా పర్యటనకు అంతర్జాతీయంగా ప్రాధాన్యం ఏర్పడింది. ప్రపంచ దేశాలన్నీ ఈ పర్యటనను ఆసక్తిగా గమనిస్తున్నాయి. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మోదీ ఈ పర్యటన చేపట్టారు. సదస్సు సందరరేగా ఆయన జీ జిన్‌పింగ్‌తో పాటు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తోనూ విడిగా సమావేశం కానున్నారు. ఇతర దేశాల నేతలతోనూ ప్రధాని చర్చలు జరిపే అవకాశం ఉంది. జపాన్ పర్యటనను ముగించుకున్న వెంటనే ప్రధాని మోదీ నేరుగా చైనాకు బయల్దేరి వెళ్లారు.

# పారిశుద్ధ్య పనులు చేపట్టిన అధికారులు



## పల్లె వెలుగు వార్తకు స్పందన

### ఇంటింటా తిరిగి మందుల పంపిణీ

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 30:** బండి ఆత్మకూరు బస్టాండ్ లో పంచాయతీ అధికారులు శనివారం పారిశుద్ధ్య పనులను చేపట్టారు. వణికిస్తున్న విష జ్వరాలు శీర్షికన పల్లె వెలుగులో శనివారం ప్రచురితమైన వార్తకు పంచాయతీ అధికారులు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి అక్బర్ హరిత రాయబారులను ఆ ప్రాంతానికి రప్పించి పారిశుద్ధ పనులను చేయించారు. ఆ ప్రాంతమంతా బ్లీచింగ్ పౌడర్ ను చల్లించే పనులు చేపట్టారు. తర్వాత ఇంచార్జి ఎంపీడీవో రామకృష?వేణి ఆ ప్రాంతానికి చేరుకొని పారిశుధ్య పనులను పరిశీలించారు. అక్కడే ఉన్న ఆరోగ్య కార్యకర్త చక్రవర్తి అక్కడి పరిస్థితులను గురించి ఇన్చార్జి ఎంపీడీవోకు వివరించారు. ఈ ప్రాంతంలో పురాతనమైన బావి ఉందని ఈ బావిలో నీరు ఎక్కువగా నిల్వ ఉండటం వల్ల దోమలు ఉత్పత్తి చెంది వ్యాధులకు కారణమవుతున్నాయని వివరించారు. ఒక్కొక్క దోమ వెయ్యి లార్వా గుడ్లను పెడుతుందని ఇక్కడ ఉత్పత్తి అయిన దోమలు రెండు కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణిస్తాయని చెప్పారు. లార్వా ఉత్పత్తి కాకుండా వేస్ట్ ఆయిల్ చల్లించాలని లేనిపక్షంలో బావిని పూడ్పించే పనులను చేపట్టాలని చక్రవర్తి ఎంపీడీవో రామకృష?వేనికి వివరించారు. శుక్రవారం నాడు ఈ బావిలో లార్వా ఉత్పత్తి కాకుండా వేస్ట్ ఆయిల్ ను చల్లించడం జరిగిందని తెలిపారు. ఇక్కడి వారంతా ఎక్కువగా డ్రమ్ములలో నీళ్లను నిల్వ ఉంచుకుంటున్నారని ఈ కారణంగా లార్వా ఉత్పత్తి అయితుందని తెలిసి డ్రమ్ములలోని నీటిని అంతా పారబోయించారు. తర్వాత ఎం పి హెచ్ ఎస్ రవికుమార్, ఎంపిహెచ్ఈ శివన్నతోపాటు మలేరియా ఆరోగ్య కార్యకర్త చక్రవర్తి, సిహెచ్ ఓ మనీషా, ఏఎన్ఎం భాగ్య రత్నమ్మ, ఆశ వర్కర్లు మరియమ్మ, రంగమ్మ, పుల్లమ్మ తదితర వైద్య సిబ్బంది వైద్య సిబ్బంది ఆ ప్రాంతంలో ఇంటింటా తిరిగి జ్వరాలు వస్తున్నాయా లేదా అన్న విషయాలపై విచారించారు. సీజనల్ కారణంగా వ్యాధులు వస్తున్నాయని గుర్తించి పలువురికి మందులను పంపిణీ చేశారు.

**పత్రికలకు సమాచారం ఇవ్వవద్దు**

తమకు తెలియకుండా పత్రికలకు, పాత్రికేయులకు ఎలాంటి సమాచారం ఇవ్వవద్దని సంబంధిత వైద్యాధికారులు కింది సాయి సిబ్బందికి ఆంక్షలు విధించినట్లుగా తెలుస్తుంది. ఏదైనా ఉంటే తమకు చెప్పే చేయాలని లేని పరిస్థితిలో పత్రికలకు సమాచారం ఇవ్వవద్దని ఆదేశించినట్లుగా సమాచారం. అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీహెచ్ఎస్ రవికుమార్ ఆసుపత్రికే పరిమితమయ్యారన్న విమర్శలు వినవస్తున్నాయి.



# గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు....శనివారం సమాచార శాఖ కార్యాలయం ప్రాంగణం లో ఏర్పాటు చేసిన పాత్రికేయ గణపతిని జిల్లా కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణనాథుని ఆశీర్వాదంతో ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా, సుఖశాంతులతో ఉండాలని కోరారు... అదే విధంగా జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు..... అనంతరం పాత్రికేయ ఉత్సవ గణపతి సమితి సభ్యులు కలెక్టర్ గారికి సన్మానం చేశారు ... జిల్లా కలెక్టర్ గారితో పాటు సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు కె.జయమ్మ, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు...

# నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులుగా నాగసారి సుంకన్న

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగ సారి సుంకన్న నియమితులయ్యారు. ఈ సందఠరేగా వారు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా నంద్యాల లో ప్రతి సోమవారం నిర్వహించే" ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ"లో ఇచ్చే ఫిర్యాదులను కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి అధికారులు గాని మండల స్థాయి అధికారులు గాని ఫిర్యాదుదారు ని యొక్క సమస్యను పూర్తిస్థాయిలో విచారణ చేయకుండా వాళ్లు కుర్చీలో కూర్చున్నటువంటి కుర్చీ నుంచి కదలకుండా పి జి ఆర్ ఎస్ ఫిర్యాదులను మేము పరిష్కరించాము అని కలెక్టర్ కి ఎన్ క్లోజ్ చేసేస్తున్నారు అని ఫిర్యాదుదారులు వాపోతున్నారు. నేను ఎలా చెబుతున్నాను అంటే ఒక ఫిర్యాదుదారుడు( గిలక పుల్లయ్య ఎస్ టి ఎరుకల ) గత రెండు నెలల నుంచి ఒక కుటుంబం తప్పుడు (క్యాస్ట్ సర్టిఫికెట్ ఎస్ టి ఎరుకల )అని తీసుకొని ఉద్యోగంలో



చేరాడు. వారి కుటుంబంలోని పిల్లలు తప్పుడు క్యాస్ట్ సర్టిఎ?కెట్ తో డాక్టర్స్ చదువుకున్నారు. పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదుకు సంబంధించి నంద్యాల జిల్లా కలెక్టర్ అర్జీ పరిష్కారానికి నంద్యాల తాసిల్దార్ కి ఆదేశాలు ఇవ్వడం జరిగినది. కానీ నంద్యాల తాసిల్దార్ అదే అర్జీ పరిష్కారానికి మహానంది తాసిల్దార్ కి పంపడం జరిగినది. అర్జీదారుడు మహానంది మండల తాసిల్దార్ ని కలిసి మా అర్జీ సమస్య ఎంతవరకు వచ్చింది అని అడగగా మీరు ఇచ్చిన అర్జీకి మహానంది మండల తహసిల్దార్ ఆఫీస్ లో ఎటువంటి సమాచారం లేదు అని మాకు రిపోర్టుఇవ్వడం జరిగినది. కానీ మాకుతెలిసి 1990లో వారి కి కుల ధ్రువీకరణ పత్రం ఎస్టి ఎరుకల అని మహానంది నుండి ఇవ్వడం జరిగినది. ఆ తప్పుడు క్యాస్ట్ సర్టిఫికెట్ మీద సంబంధిత వ్యక్తి ఊరికి వెళ్లి విచారణ చేయకుండా నంద్యాల తాసిల్దార్ ఇచ్చారని , చెప్పడం నంద్యాల తాసిల్దార్ దగ్గరికి వెళ్తే ఇది మాకు సంబంధించిన కాదు అని ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని అర్జీదారుడు వాపోతున్నాడు. పి జి ఆర్ ఎస్ లో సమస్యలు పరిష్కారం కాకపోతే పి జి ఆర్ ఎస్ నిర్వహించడం దేనికి అని ప్రజలు వాపోతున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ పథకం వరం లాంటిదని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...కర్నూలు జిల్లా ఆస్పరికి చెందిన తెవుళ్ల రంగస్వామికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందిన ఆర్థిక సహాయాన్ని ఆయన పంచలింగాల గ్రామంలోని తన నివాసంలో అందజేశారు....రంగస్వామి ఆరోగ్య సమస్యలతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికత్స పొందాడు... వైద్య ఖర్చుల సహాయం కోసం ఎంపీ నాగరాజును సంప్రదించి ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.72,820 మంజూరు అయ్యాయి...కాగా సీఎంఆర్ఎఫ్ ద్వారా డబ్బులు రావడానికి కృషి చేసిన ఎంపీకి లబ్దిదారుడు కృతజ్ఞతలు తెలిపారు...



# ఆపదలో తోడు శక్తి యాప్..

**మహానంది, పల్లె వెలుగు** శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకుంటే ఆపదలో మరొక వ్యక్తి తోడు ఉన్నట్లే అని నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుల్లు డీఎన్. ప్రసాద్, వెంకటేశ్వర్లు, మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. శనివారం నంద్యాల ఏఎస్పి మందా జావలి ఆదేశాల మేరకు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి ఆధ్వర్యంలో విద్యార్థినులకు శక్తి యాప్, చట్టాలు, 100,110,1930, రోడ్డు భద్రత నియమాలు, వన్ స్టాప్ సెంటర్, మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థునులకు ఆపద కలిగితే ఎవరైనా పిలవాలి ఎలా పిలవాలి ఎవరిని పిలవాలి అనే సందేహాలు వస్తూ ఉంటాయని, ఆపద కలిగితే వెంటనే పోలీసుల సమాచారం ఇస్తే క్షణాల్లో సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా శక్తి యాప్ ను రూపొందించిన దీని ద్వారా ఆపద సమయాల్లో ఉన్న వారి లైవ్ లొకేషన్ వీడియో సైతం పోలీసులకు చేరుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రతి తమ ఫోన్లో ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో వినియోగించుకోవాలన్నారు.



# రాయలసీమ కరువుకు శాశ్వత పరిష్కారం: హెచ్ఎన్ఎస్ఎస్ బ్రాంచ్ కెనాల్‌కి కృష్ణ జలాలు విడుదల



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** దశాబ్దాలుగా కరువుతో అల్లాడుతున్న రాయలసీమకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్ఎన్ఎస్ఎస్ (హంద్రీ-నీవా సుజల ప్రవంతి) బ్రాంచ్ కెనాల్‌కు కృషా? నది జలాలను విడుదల చేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టం సందఠరేగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారు హెచ్ఎన్ఎస్ఎస్ బ్రాంచ్ కెనాల్‌కి జలహారతి ఇచ్చి, ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందఠరేగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ, కృషా? జలాల విడుదలతో రాయలసీమ రైతులకు కొత్త ఆశలు చిగురించాయని, ఈ ప్రాజెక్టు పూర్తైతే ఈ ప్రాంతంలో ఇకపై కరువు ఉండదని అన్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారి దూరదృష్టికి, రాయలసీమ అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనమని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి పార్వతమ్మ, అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జలాల విడుదల పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహించారు. ఈ నీటితో తమ పొలాలకు సాగునీరు అందుతుందని, పంటలు బాగా పండుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.





# రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ కూలీల బకాయిలను విడుదల చేసి కూలీల కుటుంబాలను ఆదుకోవాలి.

## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ డిమాండ్ .

**పల్లె వెలుగు నంద్యాల.** రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు గత 15 వారాలుగా బకాయిలను విడుదల చేయకపోవడంతో అర్ధాకలి తో అలమటిస్తున్నారని , ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర స్థాయి ఉద్యోగులకు వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లిస్తామని, ఏ ఒక్కరూ అర్ధాకలితో అలవటించకూడదని, ఊకదంపుడు ఉపన్యాసాలు చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉపాధి కూలీల బాధలను అర్థం చేసుకొని వారు చేసిన పనికి డబ్బులు ఇప్పిచ్చేలా చొరవ చూపాలని ఆంధ్రప్రదేశ్లో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ ఒక ప్రకటనలో కోరారు.స్థానిక సాయి బాబా నగర వద్ద ఉన్న సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వామపక్షాల పోరాటంతో సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిర్వీర్యం చేయాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని,కేంద్ర బడ్జెట్లో 4,60,000 కోట్ల రూపాయలు కేటాయించవలసి ఉండగా, కేవలం 86 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని, ఉపాధికి నిధులు ఏటేటా బడ్జెట్లో తగ్గించుకుంటూ ఇది చాలా దుర్మార్గమని అన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి కూలీలతో ఆందోళనలు చేసినప్పటికీ, రాష్ట్రంలో ఉన్న కూటం ప్రభుత్వ స్పందించకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. అలాగే కూలీలకు రెండు పూటల పని చేయాలని కూలీలపై ఒత్తిడి చేస్తున్నారని, రెండు పూటల పని విదానాన్ని రద్దు చేసి, ఉపాధి కూలీల వేతనాలు 15 వారాల వేతనాలు పెండింగ్లో ఉన్న కూలీల వేతనాలు కూలీల అకౌంట్లో వేసి వంద రోజులు పని రోజులు పని దినాలు అయిపోయిన వారికి వెంటనే పని దినాలు పెంచి, పనిముట్లు ఇవ్వాలని కోరారు . ఉపాధి కూలీలకు రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, ఉపాధి కూలీలు పనిచేసే ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించాలని, ఉపాధి హామీ చట్టం పేద ప్రజానీకానికి ఒక వరం లాంటిదన్నారు. ఆ చట్టం సూర్తేని దెబ్బతీయవొద్దని కోరారు. కావున ఇలాంటి చట్టాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గత ఎన్నికల ముందు యాత్రలో భాగంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉపాధి కార్మికులకు నేను అండగా ఉంటానని చెప్పిన మాట అమలు చేయలేకపోవడం విచారకరమని , అలాగే ఉపాధి హామీ చట్టం ఏర్పడిన నుంచి పనిచేస్తున్న క్షేత్రస్థాయి ఉద్యోగులు నాటి నుండి నేటి వరకు ఒకటే వేతనంతో పనిచేస్తున్నారని, వారికి వేతనాలను పెంచాలని ఆలోచన ప్రభుత్వాలకు రాకపోవడం శోచనీయమన్నారు. ఉపాధి హామీలో పని చేసే క్షేత్రస్థాయి సిబ్బందికి పని భద్రత కూడా లేదని, విచారణ వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయి ఉద్యోగులకు వేతనాలు పెంచి పని భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే రాధాకృష? ఎస్.బాబా ఫక్రుద్దీన్ లు పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీలో పాలక పార్టీ ప్రజాప్రతినిధుల ప్రమేయంతో అవినీతి విచ్చలవిడిగా జరుగుతున్నదని, ఉపాధి హామీలో ఇస్తానుసారంగా రాజ్యమేలుతున్నారని ఇప్పటికీ కూలీలు చేసిన డబ్బులు వారికి చేతికి రాకపోవడంతో అనేకమంది ఉపాధి కూలీలు దిగాలు చెందుతున్నారని , తక్షణమే జిల్లాలో పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించడానికి జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న బకాయిలు వెంటనే విడుదల చేయకపోతే భవిష్యత్తు ఆందోళనకు దిగుతామని తెలిపారు.




# మార్కెట్ గేట్లలో దోపిడీ రాజ్యం - మున్సిపాల్టీ నష్టపోయింది, ముగ్గురు లాభపడ్డారు. సిపిఐ.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల మున్సిపల్ పరిధిలో మార్కెట్ గేట్లను బహిరంగ వేలం వేయకుండా మున్సిపల్ అధికారులు నేరుగా వసూళ్లు చేస్తూ, అధికార పార్టీ %--% ప్రతిపక్ష నాయకులతో ముగ్గురూ చేతులు కలిపి ప్రభుత్వ ఆదాయాన్ని దోచుకుంటున్నారని సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, సహాయ కార్యదర్శులు భూమిని శ్రీనివాసులు, జి.లక్ష్మీదేవి ఆరోపించారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ %--%జిల్లా కేంద్రం నంద్యాలలో మార్కెట్ గేట్లకు 5 నెలలుగా వేలం జరగకపోవడం వల్ల మున్సిపాల్టీకి రావలసిన ఆదాయం భారిగా కోల్పోయిందన్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం రూ.80 లక్షలకుపైగా వచ్చే భారీ ఆదాయం అధికారులు రాజకీయ నాయకుల దోపిడీ బారిన పడిందని వారు విమర్శించారు.అధికారుల అవినీతికి తోడుగా అధికార%--%ప్రతిపక్ష పార్టీల నేతలు కూడా లాభాలు పంచుకుంటుండటంతో మున్సిపాల్టీ అభివృద్ధి పూర్తిగా దెబ్బతింటోందని సిపిఐ నాయకులు మండిపడ్డారు. పలు పనులు కూడా ఈ కలయిక కారణంగా నాసిరకం స్థాయిలో జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ అవినీతి, దోపిడీపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకపోతే సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.




# పల్లె నుంచి పతాక స్థాయికి మూడు ఉద్యోగాలు సాధించిన మద్దెల చంద్రశేఖర్

**పల్లెవెలుగు ఆగస్టు 31:-** నంద్యాల మండలంలోని కానాల గ్రామానికి చెందిన మద్దెల పుల్లయ్య %--% చిన్న వెంకటమ్మ దంపతుల కుమారుడు మద్దెల చంద్రశేఖర్, కష్టపడితే ఏదైనా సాధ్యమే అని నిరూపించాడు. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు అయినప్పటికీ, ఆయన తన కృషి, పట్టుదల, విద్యపై నిబద్ధతతో ముందుకు సాగి డీఎస్సీలో ముచ్చటకరమైన విజయం సాధించాడు.

**విజయాలు:**

1)ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎస్ ఏ ఇంగ్లీష్‌లో 7వ ర్యాంకు
2)జోన్-4లో పీజిటీ ఇంగ్లీష్‌లో 18వ ర్యాంకు
3)జోన్-4లో టీజిటి. ఇంగ్లీష్‌లో 20వ ర్యాంకు

అలా ఒకే సారి మూడు ఉద్యోగాలకు ఎంపికై అరుదైన విజయాన్ని అందుకున్నాడు. తన విజయానికి కుటుంబ సభ్యులు, స్నేహితుల ప్రోత్సాహమే తోడైందని చంద్రశేఖర్ తెలిపాడు.



# ప్రజా సమస్యల పై పోరాటాలు చేయాలి.

## దేశంలో కార్పొరేట్ శక్తులకు పాలకులు ఊడిగం చేస్తున్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్.

**పల్లె వెలుగు నంద్యాల.** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ శాఖ కార్యదర్శి, హోల్ టైమర్స్, పట్టణ, మండల కమిటీ సభ్యుల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశం నకు నంద్యాల పట్టణ కార్యదర్శి దర్శనం. లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి రామచంద్రుడు, పార్టీ సీనియర్ నాయకులు తోట మద్దులు,జిల్లా నాయకులు రత్నమయ్య,పుల్ల నరసింహులు, బాల వెంకట్ లతోపాటు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్,మౌలాలి, పి వెంకట లింగం లతోపాటు గోస్పాడు, ఆళ్లగడ్డ,కోవెలకుంట్ల,పాణ్యం, గడివేముల, మహానంది మండలాల నాయకులు పాల్గొనడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. రాబోయే కాలం పోరాటాల కాలమని, నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత 11 ఏళ్ల కాలంలో కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడంతో పాటు, దేశ సహజ సంపదను ఆదాని,అంబానీలకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. దేశంలో మతం పేరుతో ప్రజల మధ్య ఐక్యతను విచ్చిన్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని, పి4 పేరుతో పేద ప్రజలను బంగారు కుటుంబాలుగా మారుస్తామని చెప్పడంలో అర్థం లేదన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించకుండా, పరిశ్రమలు స్థాపించకుండా పేదలకు భూములు పంచకుండా పేదల జీవన పరిస్థితులను ఎలా మెరుగు పరుస్తారని ప్రశ్నించారు . స్మార్ట్ మీటర్ల పేరుతో అన్ని వర్గాల ప్రజల పైన మరోసారి విద్యుత్ చార్జీల భారాన్ని వేయబోతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై ఆయన మండిపడ్డారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలను ఆందోళనకు సమయాత్తం చేయాలని ఆయన సిపిఎం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.




# కర్నూలు జిల్లాలో ప్రెస్ క్లబ్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా కేంద్రంలో కొత్తగా కేటాయించిన ప్రెస్ క్లబ్‌ను మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా, సీనియర్ ఫోటోగ్రాఫర్ కరణ్, రాము, సీనియర్ రిపోర్టర్లు సత్యనారాయణ, చంద్రశేఖర్‌లను కలిసి మాట్లాడారు.ప్రెస్ క్లబ్ పై ప్రశంసలు: ప్రెస్ క్లబ్ కేటాయించినందుకు జిల్లా కలెక్టర్‌కు హఫీజ్ ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సౌకర్యం జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, సామాజిక ప్రముఖులు తమ అభిప్రాయాలను పంచుకోవడానికి చాలా అవసరమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారి పాలనలో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి ఈ ప్రెస్ క్లబ్ ఫైల్‌ను ప్రారంభించారని, అయితే ఆయన అకాల మరణం కారణంగా ఈ ప్రక్రియ నిలిచిపోయిందని గుర్తు చేసుకున్నారు.అత్యాధునిక సౌకర్యాల కోసం విజ్ఞప్తి: జిల్లా కలెక్టర్, అన్ని రాజకీయ పార్టీలు, జర్నలిస్టు సంఘాలు కలిసి అత్యాధునిక ప్రెస్ క్లబ్ నిర్మాణానికి సహకరించాలని హఫీజ్ ఖాన్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత ప్రభుత్వ నిధులతో పాటు, గ్రీన్కో, జై రాజ్ స్టీల్ వంటి కార్పొరేట్ సంస్థల %జూ=% నిధులు కూడా సేకరించాలని సూచించారు. మంచి సౌకర్యాలతో కూడిన ప్రెస్ క్లబ్‌ను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడానికి అందరూ ముందుకు రావాలని కోరారు. పచ్చదనానికి చేయూత: ఈ సందర్శనలో భాగంగా, హఫీజ్ ఖాన్ ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో ఒక చెట్టు నాటి, పచ్చదనానికి తన వంతు సహకారాన్ని అందించారు.

# మరో వారంలో ఎంపీడీవో పోస్టుల భర్తీ

## బండి ఆత్మకూరు పోస్ట్ కు పెరుగుతున్న పోటీ

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 30:** మరో వారం రోజులలో ఎంపీడీవోల పోస్టులను భర్తీ చేసే విషయంలో ప్రభుత్వం కసరత్తు చేస్తూ ఉంది. ఆయా ఎంపీడీవో కార్యాలయాల్లో ఈవో ఆర్డీలుగా, ఏవోలుగా పనిచేస్తున్న వారికి పదోన్నతులు లభించనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 158 ఈ ఓ ఆర్ డి లు, ఏవోలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులుగా పదోన్నతులు పొందనున్నారు. రాయలసీమ జోన్లో అంటే అనంతపూర్ కడప చిత్తూరు కర్నూలు నంద్యాల జిల్లాలలో 56 మంది ఈఓఆర్డిలు ఏవోలు ఎంపీడీవోలుగా పదోన్నతులు పొందనున్నారు. పదోన్నతులుగా పొందిన వారిని ఇతర జిల్లాలకు కేటాయించే విషయంలో ప్రభుత్వం నుండి చర్యలు చురుకుగా సాగుతున్నాయి.

**బండి ఆత్మకూరు ఎంపీడీవో పోస్టుకు పెరుగుతున్న పోటీ**

బండి ఆత్మకూరు ఎంపీడీవో పోస్టుకు పోటీ తీవ్రంగా ఉంది. ఇక్కడ ఎంపీడీవో గా పనిచేస్తున్న దస్తగిరి జూన్ 31న పదవీ విరమణ పొందారు. ఈ స్థానంలో ఇక్కడే ఈఓఆర్డిగా పని చేస్తున్న రామకృష? వేణిని ఇన్చార్జి ఎంపీడీవోగా ప్రభుత్వం నియ మించింది. రామకృష? వేణి ఇక్కడే ఎంపీడీవో గా పని చేయాలని ఆ మేరకు ప్రయత్నాలు చేసుకుంటున్నట్లుగా తాజా సమాచారం. పాములపాడు లో ఏవో గా పని చేస్తున్న గాయత్రి కూడా ఇక్కడికి రావాలని ప్రయత్నాలు చేసుకుంటున్నట్లు గా తెలుస్తుంది. గోస్పాడు మండలంలో ఏవోగా పనిచేస్తున్న నాగ అనసూయ కూడా బండి ఆత్మకూరుకు, రావాలని ప్రయత్నాలు చేసుకుంటున్నారు. కొద్దిరోజుల క్రితమే నాగ అనసూయ తరపున ఆమె బంధువులు సంబంధిత ఎమ్మెల్యేను కలిసి వచ్చినట్లుగా తెలుస్తోంది. బేతంచెర్ల కు చెందిన ఏవో దస్తగిరి బాబు కూడా ప్రయత్నాలు చేసుకుంటున్నారు. మహానంది మండలంలో ఈవో ఆర్డీగా పనిచేస్తున్న నాగేంద్ర కూడా బండి ఆత్మకూరు మండలానికి ఎంపీడీవో గా రావాలని ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇప్పటికే నాగేంద్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని కలిసి పదోన్నతి విషయంలో నంద్యాల జిల్లాకు కేటాయించాలని సిఫార్సు లేఖతో సిద్ధంగా ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. కొంతమంది మాత్రం సొంత జిల్లాలోని ఎంపీడీవోలుగా పని చేయాలని ఆశిస్తూ ఆ మేరకు రాజకీయ నాయకుల ఇల్లు చుట్టూ ప్రదక్షిణాలు చేసుకుంటూ వారిని ప్రసన్నం చేసుకునే విధంగా ప్రయత్నాలు చేసుకుంటున్నాట్లుగా వినికిడి. పదోన్నతులు పొందబోయే వారంతా గతంలో ఎన్నడు లేని విధంగా బండి ఆత్మకూరు ఎంపీడీవో పోస్టుకు పోటీ పడుతూ ఉండటం కోసం మెరుపు.

# మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే గౌరు చరిత



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** మహిళల ఆర్థిక సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. పాణ్యం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో జరిగిన స్త్రీశక్తి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం, పాణ్యం మండల పొదుపు మహిళా సమాఖ్య సభ్యులకు రూ.5 కోట్ల, 10 లక్షల, 75 వేల రూపాయల చెక్కును ఆమె అందజేశారు. ఇది మహిళా సాధికారతకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ, అర్బన్ ఫైనాన్స్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, పాణ్యం మండల టీడీపీ అధ్యక్షులు జయరాం రెడ్డి, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారత దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.



# ఆదోని జిల్లా సాధనకై అందరూ స్వచ్ఛందంగా ఎందుకు వస్తున్నారు





## ఆదోని జిల్లా పోరాటానికి రోజురోజుకు పెరుగుతున్న మద్దతు. హర్షం వ్యక్తం చేసిన నూర్ అహ్మద్ ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు.

**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 30** వెనుకబడిన,నిర్లక్ష్యానికి గురయిన ఆదోని ప్రాంతమును ఆదోని జిల్లాగా ఏర్పాటు చేసే ఉద్యమం కోసం వివిధ రాజకీయ, సామాజిక,వృత్తి సంఘాలు ముందుకు రావటం ఆదోని జిల్లా సమితికి మద్దతు పలకటం శుభపరిణామం అని తెలియజేసు కుంటున్నాము. ఆదోని జిల్లాకు మద్దతు తెలిపిన వారిలో మేము కలిసిన ఆదోని ప్రాంత ఉద్యోగ,ఉపాధ్యాయ ఎన్జీవో సంఘాల ప్రముఖులు,వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, కమ్యూనిస్టు పార్టీల నాయకులు, సమాజ సేవకులు,పారిశ్రామిక వేత్తలు, వ్యాపార వేత్తలు,హోటల్ సంఘాలకు చెందిన నాయకులు, కేబుల్ టీవి యజమానులు ఆదోని జిల్లా ఏర్పాటు ఉద్యమంలో ఆదోని జిల్లా సమితికి మద్దతు తెలపటం జరిగినది.ఆదోని ప్రాంతం చర్చ్,పాస్టర్ల సంఘం అధ్యక్షులు రెవరెండ్ ఆనంద్ రాజ్ కూడా ఆదోని జిల్లా ఏర్పాటు ఉద్యమానికి మద్దతు పలకటం శుభసూచకం.ఆదోని ప్రాంతానికి చెందిన ప్రతి ఒక్కరు ఆదోని వెనుకబాటుతనం, నిరుద్యోగం,విద్యా వైద్య సౌకర్యాల కల్పనలో నాయకుల నిర్లక్ష్యము,కనీస సౌకర్యాల కల్పనలో వైఫల్యం, ముఖ్యంగా ఎడతెగని వలసల నివారణ కోసం ఖచ్చితంగా ఆదోని జిల్లా ఏర్పాటే శరణ్యమని నిర్ధారించి ప్రజలు ఆదోని జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదోని జిల్లా ఏర్పాటు పోరాటానికి స్వఛరేదంగా ముందుకు వస్తున్నారు.ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి,ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూధన్ కూడా ఆదోని జిల్లా ఏర్పాటు కోసం మద్దతు తెలపటం ఆదోని జిల్లా ఉద్యమం బలాన్ని తెలియజేస్తోంది. రాబోయే రోజులలో ప్రతి ఒక్కరూ ఆదోని జిల్లా సమితి ఉద్యమంలో పాల్గొనే విధంగా ప్రతి ఒక్కరిని కలుస్తామని, గడప గడపకు వెళ్లి ప్రతి ఒక్క పౌరుని, మహిళలను యువకులను,పిల్లలను సైతం ఉద్యమంలో భాగస్వామ్యులను చేసి ఆదోని జిల్లా సాధించుకొని ఆదోని జిల్లా ఆంధ్ర రాష్ట్రంలోనే గాక దేశంలోనే ఒక గొప్ప జిల్లాగా మార్చే టందుకు ఆదోని జిల్లా సమితి కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆదోని ప్రాంత ప్రజలకు మనవి చేసుకుంటున్నాము.

# ఎస్.పి.జి హై స్కూల్ హెచ్ఎం జీవలత గారి రిటైర్డ్ ఫంక్షన్ కు హాజరైన ఎన్ఎండి ఫిరోజ్.




**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల ఎస్.పి.జి హై స్కూల్ గ్రౌండ్ లో జరిగిన హెచ్ఎం జీవలత రిటైర్డ్ ఫంక్షన్ కు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరవ్వడం జరిగింది. అనంతరం ఫిరోజ్ జీవలత దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే హెచ్ఎం జీవలత కుటుంబ సభ్యులు ఫిరోజ్ ని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బర్డ్స్ సొసైటీ చైర్మన్ రాజారావు , మాజీ కౌన్సిలర్ కృపాకర్, 33 వార్డు టిడిపి ఇంచార్జ్ జోసఫ్ , 38 వార్డు టిడిపి ఇంచార్జ్ బుగ్గరాముడు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ(ఎం ఎల్)లిబరేషన్ గడివేముల మండల నూతన కమిటీ ఎన్నిక..




**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** గడివేముల మండలంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అలగనూరు రిజర్వాయర్ కట్ట పునర్నిర్మాణానికి నిధులు ఎక్కడ? లిబరేషన్ పార్టీ ప్రశ్న గడివేముల మండలంలోని ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలి: సిపిఐ(ఎం ఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు

జిందాల్ పరిశ్రమ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: సీపిఐ(ఎం ఎల్)లిబరేషన్ సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ గడివేముల మండల నాయకుల సమావేశం జిల్లా నాయకులు శీలన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సీపిఐ(ఎం ఎల్) లిబరేషన్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.. మండల కన్వీనర్‌గా షేక్ అబ్దుల్ సలాం ను కమిటీ సభ్యుల ఏకగ్రీవ నిర?యంతో ఎన్నుకోగా, మొత్తం 15 మందిని కమిటీ సభ్యులుగా సిపిఐ(ఎం ఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గడివేముల మండలంలో జిందాల్ సిమెంట్ లారీలు రాకపోకల వల్ల తీవ్ర ట్రాఫిక్ సమస్యలు నెలకొన్నాయని, ఇప్పటివరకు దాదాపు 7 మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన పేర్కొన్నారు.మండలానికి జీవనాడిగా ఉన్న అలగనూరు రిజర్వాయర్ కట్ట గత 5 ఏళ్లుగా తెగిపోయి ఉన్నా, పునర్నిర్మాణం జరగలేదని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆయన విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం 32 కోట్ల అంచనాతో నిధులు మంజూరు చేస్తామని చెప్పినా, ఆ నిధులు ఎక్కడ ఉన్నాయో ఇప్పటికీ స్పష్టత లేదని తెలిపారు.జిందాల్ పరిశ్రమ, సోలార్ గని తదితర ప్రాజెక్టుల కారణంగా రైతులు భూములు కోల్పోయి, నష్టపరిహారం కోసం నేటికీ కోర్టులు, తాసిల్దార్ కార్యాలయాలు, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కొత్రపోలూరు, చిన్నపల్లి, ఎల్కే తాండ, ఓడుట్ల తదితర గ్రామాల్లో భూ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వాటిని తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, తాసిల్దార్‌ను డిమాండ్ చేశారు.

ఈ సమస్యల పరిష్కారం కోసం సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ గడివేముల మండల కమిటీ కఠినమైన ఉద్యమాలు చేపట్టాలని తీర్మానించిందని తెలిపారు. సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లింగాల శ్రీనివాసులు టీ.నర్సింహులు కాటేపోగు సామన్న పిక్కిలి మాధవ నాయుడు మరియు స్థానిక పార్టీ నాయకులు ఎస్.రసూల్ ఇబ్రహీం ఎస్ వహీద్ బొడ్డు వెంకటేశ్వర్లు సుంకన్న షరీఫ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళల కళ్ళల్లో ఆనందం చూస్తున్నాం : ఎమ్మెల్యే





**పాణ్యం, ఆగస్టు 30, పల్లె వెలుగు:** పాణ్యం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే "స్త్రీ శక్తి" పథకం కార్యక్రమంలో పాల్గొన్న పాణ్యం శాసన సభ్యురాలు గౌరు చరిత రెడ్డి.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి మహిళలకు వివరించారు. అనంతరం పాణ్యం మండలం పొదుపు మహిళ సమైక్య సభ్యులకు రూ.5 కోట్ల, 10 లక్షల 75 వేల చెక్కు మహిళలకు అందజేశారు. తదనంతరం జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షుడు,టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ స్టీరింగ్ పట్టి బస్సును కొద్దిదూరం స్వయంగా డ్రైవింగ్ చేస్తూ అందర్ని ఆశ్చర్యపరిచాడు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది నెలల్లోనే పెన్షన్ పెంపు, దీపం పథకం ద్వారా ఉచిత సిలిండర్లు,గ్రామీణ రహదారుల పునరుద్ధరణ,రైతులకు అన్నదాత సుఖీభవ, వంటి పథకాల అమలుతో పాటు,మహిళల రవాణా సౌకర్యం కోసంఐదు రకాల బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం సాగించే అవకాశం మహిళలకు ఈ పథకాన్ని ప్రభుత్వం కల్పించిందని అన్నారు.పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు,సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్,మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం చేయవచ్చు అని ఎమ్మెల్యే అన్నారు.ఈ పథకం ద్వారా స్త్రీలకు లబ్ది చేకూరుతుందన్నారు.ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్, ఓటర్ కార్డ్ ఏదైనా చూపిస్తే మహిళలు జిల్లాలో ఎక్కడైనా,ఏ ఊరికైనా ఉచితంగా బస్సులో ప్రయాణించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పాణ్యం మండలం వెలుగు ఏపీఎం,నాగ ప్రసాద్ గడివేముల మండలం, ఏపీఎం జ్యోతి, తహసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,సిఐ కిరణ్ కుమార్ రెడ్డి,ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి గ్రామపంచాయతీ ఈఓ ఆనందరావు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ,మార్కెట్ యార్డ్ చైర్మన్ గీత,టిడిపి మండల కన్వీనర్ జయరామిరెడ్డి,కల్లూరు టిడిపి మండల కన్వీనర్ రామాంజనేయులు, మంచాలకట్ట శ్రీనివాస్ రెడ్డి,ఎంపీటీసీలు రంగా రమేష్,భాస్కర్ రెడ్డి,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యుడు దానం,అమర సింహా రెడ్డి, శంకర్ రెడ్డి,రాంపుల్లారెడ్డి, లాయర్ బాబు మరియు ఇతర నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు.



**రుద్రవరం. పల్లె వెలుగు :** సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సచివాలయ డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ పి శివారెడ్డి, ఎంపీడీవో భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం వారు మండలంలోని ఆలమూరు,ముత్తలూరు, చందలూరు సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో భాగంగా అన్ని సర్వేలను తనిఖీ చేసి సచివాలయ సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం జరిగినది .అటు తరువాత సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. అలాగే చందలూరులో సేవా మిత్రా తనిఖీ చేస్తూ పారిశుధ్యం పై సూచనలు ఇవ్వడం జరిగింది. సిబ్బంది సమయపాలన పాటించాలని ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఆయన వెంట సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వినాయక మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.





**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలో వినాయక చవితి 4 వ రోజు లో భాగంగా 6 వార్డు నందు శ్రీరామయువసేన మరియు 38వ వార్డు ఎస్.పి.వై రెడ్డి టౌన్ షిప్ నందు చత్రపతి శివాజీ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ వినాయక చవితిని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు . ఎలాంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని, ఏదైనా సమస్య తలెత్తితే నా ద ృష్టికి తీసుకొని రావాలని తెలిపారు . అనంతరం కమిటీ సభ్యులు ఎన్ఎండి ఫిరోజ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు , 6 వార్డు టిడిపి ఇంచార్జ్ పల్లె వెంకటసుబ్బయ్య , 38 వార్డు టిడిపి ఇంచార్జ్ బుగ్గరాముడు , చలం బాబు , 6 వార్డు విగ్రహదాత గోపాల్, పల్లె భీమశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సన్మాన సభ..



**కోసిగి, ఆగస్టు - 30 (పల్లె వెలుగు):** నియోజకవర్గంలోని కోసిగి మండల అధ్యక్ష పదవి రావడంతో మంత్రాలయం నియోజకవర్గం తెదేపా ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి, ఎన్. రామకృష్ణ రెడ్డి, ఎన్. రఘునాథ్ రెడ్డి కి శాలువా పూలమాలతో భారీ ఎత్తున హాజరై సన్మాన సభ ను విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తలు, నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, బాలక ృష? అభిమానులకు, రుణపడి ఉంటాం అని రామిరెడ్డి అన్నారు. అదే విధంగా మండల అధ్యక్షులుగా నన్ను ఎన్నుకున్నందుకు చాలా సంతోషంగా భావిస్తున్నాము అని ఆయన అన్నారు. అదే విధంగా మండలంలో ప్రతి ఒక్క కార్యకర్తలకు, నాయకులకు శ్రద్ధ సక్తులతో పని చేసి వాళ్ళ యొక్క రుణం తీర్చుకుంటాం అని రామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పి. ముత్తురెడ్డి, నాడిగేని అయన్న, తోవి రామక ృష?, వాక్రని వెంకటేష్, చింతలగేని నర్సారెడ్డి, షో రూమ్ వీరేష్, వాళగుందు కోసిగయ్య, గాలేం వీరేష్, ఎన్టీఆర్ అభిమానులు, బాలక ృష? అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యంబిబిస్ సీట్లు సాధించిన విద్యార్థినిలకు సన్మానం



**గూడూరు పల్లెవెలుగు ఆగస్టు 30** గూడూరు మండలనికి చెందిన ఇద్దరు విద్యార్థినులు యంబిబిస్ సీట్ల్ సాదిచడంతో కుర్ని యువసేన సభ్యులు సన్మానించారు గూడూరు పట్టణంలోని కుర్ని కులానికి చెందిన ఎం.వెంకటేష్ కుమార్తె శ్రీధన్య, ఎం.తిమ్మప్ప కుమార్తె ఊర్మిళ పోటీ పరీక్షలో అధిక మార్కులు సాధించి ఎంబిబిఎస్ సీట్లను సాధించారు. శ్రీధన్య 592 మార్కులు సాధించి మంగళగిరిలోని ఎయిమ్స్ మెడికల్ కళాశాలలో, ఊర్మిల 488 మార్కులుసాధించి అనంతపురం మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్లనుసాధించారు. విద్యార్థినిల ప్రతిభను ప్రశంసిస్తూ గూడూరు కుర్ని యువసేన సభ్యులు ఇద్దరు విద్యార్థులను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుర్ని సంఘం పెద్దలు మెడికల్ షాప్ నాగభూషణం, మరియు చంద్రశేఖర్, నరసింహులు, సురేంద్రనాథ్, శ్రీను, వెంకటేష్, ఈశ్వరప్ప మరియు సభ్యులు ఇద్దరు విద్యార్థినిలను ఘనంగా సన్మానించి అభినందించారు.

# రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలి



**పల్లెవెలుగు-కోసిగి.** గ్రామంలోని రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని మండల ప్రజా సంఘాల నాయకులు రాముడు , రామకోటి , హనుమంతు , వీరేష్ , నాగేంద్ర లు అన్నారు. శనివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికంగా వర్షానికి కిరోడ్లు గుంతలు ఏర్పడి , వర్షపు నీరు చేరడంతో వాహనదారులు నడిచి వెళ్లేవారు ఎటు వెళ్లాలో అర్థం గాక ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యాలయం దగ్గర మరియు సబ్ రిజిస్టర్ కార్యాలయం దగ్గర రైల్వే గేట్ అవతల వైపు రోడ్లు పూర్తిగా ధ్వంసమ య్యాయన్నారు.మరియు చాప వంక దగ్గర గుంతలు ఏర్పడి వర్షపు నీరు చేరి వాహనదారులకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. అదేవిధంగా కోసిగయ్య తేరు మైదానంలో చిన్నపాటి వర్షానికి రహదారి చిత్తడి చిత్తడిగా మారుతుందన్నారు. తేరుబజార్ ఆవరణంలో వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని , తీవ్ర దుర్వాసన ఉండటంతో అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్లు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య , నాగరాజు , నరసింహమూర్తి , బసవరాజు , ఈరన్న , హరి తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు గుర్రాలు గా పని చేయాలి..



**కోసిగి, ఆగస్టు - 30 (పల్లె వెలుగు):** నియోజకవర్గంలోని కోసిగి మండల అధ్యక్ష పదవి రావడంతో రామిరెడ్డి ఎమ్మిగనూరు శాసనసభ్యులు %ಡ% పిఏసి సభ్యులు బివి. జయనాగేశ్వర్ రెడ్డి కి శాలువా పూలమాలతో సన్మానించారు. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు గుర్రాలు గా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా పని చేయాలని జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. అదేవిధంగా రామిరెడ్డి కూటమి ప్రభుత్వం ఎమ్మెల్సీ బీటీ. నాయుడు కి శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తోవి రామక ృష?, వాక్రని వెంకటేష్, నాడిగేని చిన్న తాయన్న, వళగుంద కోసిగయ్య, చింతకుంట హనుమంతు, గాలేం వీరేష్, సొట్టయ్య, దుబయ్య,పాల్గొన్నారు.

# ఉల్లాస్ ఆంధ్ర అక్షరపై దృష్టి సారించండి









**గూడూరు పల్లె వెలుగు ఆగస్టు 30** గూడూరు మండలం నందు ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమమును డిఆర్డిఏ ఏపీఎం ఆయమ్మ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమమును నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలలోని వాలంటరీ టీచర్స్ పాల్గొన్నారు అదేవిధంగా కర్నూలు జిల్లా వయోజన విద్య సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు పాల్గొని వాలంటరీ టీచర్స్ కు అక్షరాంధ్ర కార్యక్రమం గురించి వివరించి చెప్పారు ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ఒక వాలంటరీ టీచర్ పదిమంది నిరక్షరాశుల అభ్యాసకులకు చదువు చెప్పాలని వారికి చదవడం రాయడం చిన్నచిన్న లెక్కలు చేయడం నేర్పించాలని అభ్యాసకులను సెంటర్కు ఏ విధంగా వచ్చేటట్టు చేయాలని వారికి వివరించి చెప్పారు అదేవిధంగా ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ అక్షరాస్యత గురించి వివరించి చెప్పారు 2026 మార్చి నెలాఖరులో ఎన్ ఐ ఓ ఎస్ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ఆ పరీక్షలో ఉత్తీరు?లైన వారికి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం మీద అవగాహన చేసుకుని చదువు చెప్పే బాధ్యత వహించాలి అని చెప్పారు ఎంఈఓ మాట్లాడుతూ నిరక్షరాస్యత మహిళలలో ఎక్కువగా ఉంది వారికి మీరు చదువు చెప్పి వారిని అక్షరాసులు చేయాలని చెప్పారు ప్రతి గ్రామంలో వాలంటరీ టీచర్స్ అభ్యాసకుల కు చదువు చెప్పాలని గ్రామంలోని ప్రతి పిల్లవాడు పాఠశాలకు వెళ్లాలని చెప్పారు . ఈ కార్యక్రమంలో వయోజన విద్య సూపర్వైజర్ కే రమణయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అక్షరాస్యతాకేంద్రాల లో నిరక్షరాశులకు చదువు చెప్పి 1380 మంది నిరక్షరాశులను అక్షరాసులుగా చేయాలని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ సిబ్బంది పాల్గొన్నారుచదువు చెప్పాలని గ్రామంలోని ప్రతి పిల్లవాడు పాఠశాలకు వెళ్లాలని చెప్పారు . ఈ కార్యక్రమంలో వయోజన విద్య సూపర్వైజర్ కే రమణయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అక్షరాస్యతాకేంద్రాల లో నిరక్షరాశులకు చదువు చెప్పి 1380 మంది నిరక్షరాశులను అక్షరాసులుగా చేయాలని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ సిబ్బంది పాల్గొన్నారు

# ఆదోని అభివృద్ధికి కృషి చేస్తాం ఎమ్మెల్సీ బీ.టి. నాయుడు

## కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్సీని సన్మానించిన మున్సిపల్ చైర్ పర్సన్ లోకేశ్వరి





**ఆదోని అర్బన్ పల్లె వెలుగు, ఆగస్టు 30,** ఆదోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో శనివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్సీ బీ.టి.నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సిహెచ్. లోకేశ్వరి, కమిషనర్ క ృష?, వైస్ చైర్మన్లు మహమ్మద్ గౌస్, నరసింహులు, కౌన్సిలర్లు బాలాజీ, సందీప్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, ఉస్మాన్, ఫయాజ్ అహ్మద్, వసీం, చిన్న, అశోక్, చలపతి, ఇంతియాజ్ తదితరులతో కలిసి ఎమ్మెల్సీని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్సీ బీ.టి. నాయుడు మాట్లాడుతూ, ఆదోని పట్టణ అభివ ృద్ధి కోసం కౌన్సిలర్లు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పట్టణ సమస్యల పరిష్కారం కోసం అందరి మద్దతు అవసరమని, అభివ ృద్ధికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని చెప్పారు.ఆదోనిలో అర్థాంతరంగా నిలిచిపోయిన మెడికల్ కాలేజీ, రోడ్ల విస్తరణ, సమ్మర్ స్టోరేజ్, మౌలిక వసతుల సమస్యలపై సీఎం ద ృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టేలా క ృషి చేస్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడమే తన ముఖ్య ధ్యేయమని తెలిపారు. పట్టణంలోని సమస్యలపై కౌన్సిలర్లు లేవనెత్తిన అంశాలను పూర్తిగా పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆదోని అభివ ృద్ధిని వేగవంతం చేయడానికి అందరూ కలిసి పనిచేసేలా సమన్వయం కల్పిస్తానని ఎమ్మెల్సీ బీ.టి. నాయుడు స్పష్టం చేశారు.

# వినాయక నిమజ్జనంలో విద్యుత్ షాకుకు గురై వ్యక్తి మృతి





**సి బెళగల్ పల్లె వెలుగు ఆగస్టు 30** సి బెళగల్ మండలంలో శుక్రవారం జరిగిన వినాయక నిమజ్జనంలో అపశ ృతి చోటుచేసుకుంది క ృష్ణ దొడ్డి రోడ్డులోని చెరువు కట్టపై విద్యుత్ వైర్లు తగలడంతో ట్రాక్టర్ లో ఉన్నవారు కరెంట్ షాక్కు గురయ్యారు ఈ సంఘటనలో రుద్రయ్య ఏకైక కుమారుడు చంద్ర (19) అస్వస్తకు గురికాగా కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు మార్గం మధ్యలో మ ృతి చెందినట్లు చందు తండ్రి రుద్రయ్య తెలిపారు సి.బెళగల్ మండల కేంద్రంలో రుద్రమోహన్ కుమారుడు చందు విద్యుత్ షాకు గురై కర్నూలు సర్వజన వైద్యశాలకు తరలించారని సి బెళగల్ మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి ద్వారా సమాచారం రావడంతో హాస్పిటల్ కు చేరుకున్న మాజీ కుడా చైర్మన్ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి , కోడుమూరు నియోజవర్గ వైయస్సార్సీపి ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ హాస్పటల్లో చందు కోలుకోలేక తుది శ్వాస విడిచాడు. తమ కుమారుడు చందు ఇక లేడన్న తల్లిదండ్రులు శోకసద్రంలో మునిగారు. తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని వారు అన్నారు. వారితోపాటు మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, సి బెళగల్ గ్రామ సర్పంచ్ పాండురంగన్న తదితరులు ఉన్నారు.

# గుండెల నిండుగా కన్నుల పండువగా గణేష్ నిమజ్జనం.

## బేతంచెర్ల లో అంగ రంగ వైభవంగా గణేష్ నిమజ్జనం.

బేతంచెర్ల మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని, భక్తి శ్రద్ధలతో వినాయకుడుకు పూజలు నిర్వహించి,గ్రామాల చెరువులలో, కుంటలలో ఆనవాయితీ ప్రకారం నిమజ్జన కార్యక్రమం ను శుక్రవారం నిర్వహించడం జరిగింది. బేతంచెర్ల పట్టణంలో వీధి వీధిలో గణపయ్య మండపాలను నిర్మించి బుధవారం నుండి గురువారం వరకు రకరకాల అలంకరణలతో, సాంస్క ృత కార్యక్రమాలను గుండెల నిండుగా కన్నుల పండువగా నిర్వహించి శనివారం పురవీధులగుండా ఆహ్లాద కరంగా, సంతోష సంబరాలతో అశేష జన సందోహం నడుమ నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో వినాయకుల ప్రతిమలను అంగరంగ వైభవంగా ఊరేగిస్తూ, నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. జై గణేశా-జై జై గణేశా- గణపతి బొప్పా -హెూలీయా అను యువకుల నినాదాలతో, పుర వీధులు మార్మోగాయి.

# ప్రశాంతవాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి

**కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.**
**1000 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు.**
**నిమజ్జనం కార్యక్రమం అంతా డ్రోన్, బాడి ఓన్ కెమెరాలు, సిసికెమెరాలు, విడియో కెమెరాలతో చిత్రీకరణ.**
**ప్రశాంతంగా కొనసాగేలా భద్రతా చర్యలు చేపట్టాం.**
**ఆదోనిలో 448 వినాయక విగ్రహాల నిమర్జనం.**

**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 30** ఆదోని పట్టణం ప్రజలు పోలీసులకు సహకరించాలి.రేపు 5 వ రోజు ఆదోని లో 448 వినాయక విగ్రహాల నిమజ్జనం జరగనున్న సంధర్బంగా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భారీ బందోబస్తుతో భద్రతా చర్యలు చేపట్టిందని, ప్రశాంత వాతవరణంలో శాంతియుతంగా నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శనివారం తెలిపారు.బందోబస్తు విధులలో ఇద్దరు అడిషనల్ ఎస్పీలు,5 మంది డిఎస్పీలు,40 మంది సిఐలు మరియు ఆర్ ఐలు,60 మంది ఎస్సైలు,122 మంది ఎఎస్సై మరియు హెడ్ కానిస్టేబుల్స్,264 మంది పోలీసు కానిస్టేబుల్స్, 20 స్పెషల్ ట్రైకింగ్ ఫోర్సు ,79 మంది స్పెషల్ పార్టీ పోలీసులు,201 మంది హొంగార్డులు మరియు రూఫ్ పార్టీ,మొబైల్ పార్టీ పోలీసులను భారీ సంఖ్యలో మోహరింప చేశామన్నారు.ఎవరికీ అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిమజ్జన ప్రక్రియ సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు,గణేష్ ఉత్సవ విగ్రహ నిర్వహకులకు ఈ క్రింది సూచనలు, సలహాలు తెలియజేశారు.విగ్రహాల నిర్వహకులు సమయపాలన పాటిస్తూ విగ్రహాల ఊరేగింపుకు అవసరమైన వాహానాలను, క్రేన్ల ను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విగ్రహాల ఊరేగింపు వాహనాల పై చిన్నపిల్లలు ఉండకుండా ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలన్నారు.నిమజ్జన సమయంలో పిల్లలు, మహిళలు, వ ృద్దులను దూరంగాఉంచాలన్నారు.ఊరేగింపులో వినాయక విగ్రహాలు తరలించే సమయంలో కరెంటు తీగలు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఇతరుల మనోభావాలనుగౌర వించాలన్నారు. నిబంధనలకు ఎవరు విరుద్ధంగా ప్రవర్తించరాదన్నారు.అల్లరి మూకల పై గట్టి నిఘా ఏర్పాటుచేశామన్నారు.బాంబు డిస్పోజబుల్,డాగ్ స్క్వాడ్ బ ృందాలతో విస్త ృత తనిఖీలు చేస్తున్నామన్నారు.అనుమానిత వస్తువులు గాని,వ్యక్తులు గాని తారసపడితే డయల్ 100 లేదా డయల్ 112 కు గాని,స్థానిక పోలీసులకు గాని ప్రజలు సమాచారం అందించాలన్నారు. జిల్లా ప్రజలు,మతపెద్దలు, రాజకీయ పార్టీలు, యువత , మిడియా నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు సహాయ సహాకారాలు అందించాలని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.



# డా.బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు

## స్థలాన్ని పరిశీలించిన పంచాయితీ రాజ్ శాఖ ఇంజనీర్



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 30** ఎమ్మిగనూరు పట్టణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి సర్వేనెంబర్లు 251/1, 251/3 లో గల విస్తీర?ం: 1.60 ఎకరముల భూమిని ప్రభుత్వం 2018 లో కేటాయించింది. అందులో భవన నిర్మాణాన్ని చేపట్టేందుకుగాను నిధులు కేటాయింపు విషయములో కమిటి సభ్యులు సంబంధిత అధికారులకు విన్నవించడంతో కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ఆదేశాల మేరకు సాంఘిక సంక్షేమ శాఖ జీవో ఎం.ఎస్. నెంబర్: 35 %ాఔా (దీబ౦% -1) డిపార్ట్ మెంట్ తేది:4-6-2013 డిపిఆర్ మేరకు ప్రణాళిక సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ శాఖ ను ఆదేశించడంతో శనివారం శాఖ ఇంజనీరు జయన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి సభ్యులతో కలసి స్థలాన్ని పరిశీలించారు. రూ.50 లక్షల వ్యయంతో భవన నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు ఇంజనీరు తెలిపారు. ఈ సందరరేగా డా. బిఆర్ అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న మాట్లాడుతూ... అంబేద్కర్ భవన స్థలాన్ని 2018 లో ఆరు సంవత్సరాలు సుదీరె పోరాట ఫలితంగా మా కమిటీ సాధించిందని గుర్తు భవన నిర్మాణం కోసం గతంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు, డైరెక్టర్,సాంఘిక సంక్షేమ శాఖ అమరావతి, కర్నూలు జిల్లా కలెక్టర్ కు విన్నవించడం భవన నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ గారు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డోల బాల వీరాంజనేయ స్వామి, కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తి పార్టీ నాగరాజు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వర రెడ్డి గార్లను అంబేద్కర్ భవన సాధన కమిటీ కలిసి రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి గౌరవాధ్యక్షులు యస్. దేవ సహాయం, కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, సభ్యులు జి. ఆనంద్ చైతన్య మాదిగ, రుద్రాక్షల పెద్దయ్య బుడగ జంగం, ఎల్ఐసి పరిగెల భాస్కర్, ఎరుకల క ృష?,ఆరెకంటి భాస్కర్, రుద్రాక్షల దస్తగిరి బుడగ జంగం, కనకవీడు రాజు, ఆర్ అండ్ బి ప్రభు కుమార్, రోజా ఆర్ట్స్ ఉసేని, కూలూరు ఇసాక్, పొనకలదిన్నె లక్ష్మన్న, సోమల గూడూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవం నిర్వహించిన తహసిల్దార్







**కుల మత వర్ణ భేదాలను నిర్మూలించాలి**
**అన్ని వర్గాల వారు సోదరాభావంతో కలిసిమెలిసి ఉండాలి**
**ఎవరి హక్కులకు భంగం కలిగించిన చట్టపరంగా చర్యలు**
**తహసిల్దార్ జాలి సునీత, ఎస్సై బి అశోక్**

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు30** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించిన తహసిల్దార్ జాలి సునీత, ఎస్సై బి, అశోక్ వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మన భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాజంలో సమాన హక్కులు కల్పించిందని, ఎవరి హక్కులకు భంగం కలిగించిన చట్టపరమైన టువంటి చర్యలు తీసుకుంటామని, కుల మత వర? భేదాలను నిర్మూలించాలని, అన్ని వర్గాల వారు సమానంగా ఉండాలని, కల్పించిన హక్కులను కాపాడుకోవాలని, హక్కులపై ప్రజలకు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, చట్టాలు అందరికీ సమానం అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని, సమాజంలో శాంతి సామరస్యాన్ని పెంపొందించాలని,సామాజిక వివక్ష అంటరానితనం నిర్మూలించాలని, అన్నారు. అంతేకాకుండా ఎస్సీ ఎస్టీలను అగౌరపరచడం పౌర హక్కులను వినియోగించుకోకుండా చేయడం బహిరంగ ప్రదేశాలలో పబ్లిక్ రోడ్లను వినియోగించుకోనీయకపోవడం గాని, మంచినీటి హక్కులను హరించడం మీరు తక్కువ వారు అని కనుచూపుతో బెదిరించడం ఇలాంటి చర్యలు ఎవరైనా చేపడితే వారిపై కఠినమైన చట్టపరమైన శిక్షలు విధించబడతాయి ఎస్సీ ఎస్టీ ఆక్ట్ ప్రకారం నేరం రుజువైతే ఆరు నెలల నుండి 7 సంవత్సరాల వరకు శిక్ష విధించబడుతుంది అలాగే జరిమానా కూడా విధించబడుతుంది.

కావున మండలంలోని సమాజంలోని ప్రజలంతా కలిసిమెలిసి సోదరా భావంతో ఎవరి హక్కులను వారు వినియోగించుకోవాలని ఒకరి హక్కును ఇంకొకరు భంగం చేసే విధంగా ఉండకూడదని ఈ సందరరేగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కుమారస్వామి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి నరేష్, అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు బండారి కుమార్, ప్రధాన కార్యదర్శి బండారి అశోక్, సంఘం సభ్యులు రెవెన్యూ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది, ఎస్సీ కాలనీ నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని కలిసిన నూతన సీఐ నాగభూషణం



**ప్రొద్దుటూరు ఆగస్టు 30 పల్లె వెలుగు** ప్రొద్దుటూరు రూరల్ సిఐగా బదిలీపై వచ్చిన నాగభూషణం నేడు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని ఆయన స్వగ ృహం నందు మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది ఈ సందరరేగా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు టౌన్ లో ప్రజలకు అందుబాటులో ఉండి సమన్యాయం చేయాలని అదేవిధంగా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా పనిచేయాలని నూతన సీఐ నాగభూషణం కు ఎమ్మెల్యే వరదరాల రెడ్డి సూచించారు

# సెప్టెంబర్ నెల 1న శి రివెళ్ళ లో ఉచిత కంటి వైద్య శిబిరం: ఆయుష్ యోగా సేవా సమితి: ఖండే ఆనంద్ గురూజీ ,ఖండే శ్యామ్:



**శిరివెళ్ళ: పల్లె వెలుగు** మండల కేంద్రంలోని స్థానిక శ్రీవాణి స్కూల్ పక్కన-ఉల్లి నగేష్ -కాంప్లెక్స్ -నందు ఉచిత కంటి వైద్య శిబిరం సెప్టెంబర్ నెల ఒకటో తేదీన నిర్వహించ డం జరుగుతుంద ని భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శత జయంతి వేడుకల సందరరేగా ఉదయానంద హాస్పిటల్ డాక్టర్లు ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరుగుతుంద అని ఆయుష్ యోగా సమితి నిర్వాహకులు ఖండే ఆనంద్ గురూజీ, ఖండే శ్యామ్ సుందర్ లాల్ వారు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ కంటి వైద్యం నిపుణురాలు డాక్టర్ వ్యాసం సౌమ్యారెడ్డి పాల్గొని పలు రకాలైన కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి కంటి అద్దాలు ఇస్తామన్నారు. ఈ క్యాంప్ కు హాజరైన వారికి ఉచితంగా పరీక్షలు చేయబడినది తెలిపారు. పేర్ల నమోదు కొరకు9032908777,9989983673,9000682886 ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

# కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**భూపాలపల్లి ఆగస్టు 30 పల్లె వెలుగు ప్రతినిధి:** వినాయక చతుర్థి నవరాత్రి వేడుకల్లో భాగంగా శనివారం గణపురం మండల కేంద్రంలోని కార్పెంటర్ కాలనీలో యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.గణపతి వద్ద పూజా కార్యక్రమాలను కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీడీవో ఎల్ భాస్కర్ భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, బి ఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, బైరగాని కుమారస్వామి గౌడ్ తదితరులు ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ సభ్యులు, నాగపురి శ్రీనివాస్ గౌడ్, రౌతు కిషోర్, తోట నవీన్ కుమార్ ,కొయ్యల గౌతమ్ గౌడ్, బాలాజీ నవీన్, నాగరాజు, గౌర్రె ఎల్లన్న, పెద్ది ప్రశాంత్ కాంబత్తుల ప్రభాకర్ యువసేన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా కీర్తి రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**భూపాలపల్లి ఆగస్టు 30 పల్లె వెలుగు ప్రతినిధి:** రేగొండ మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిదర్ రెడ్డి హాజరై పుట్టినరోజు కేకును కట్ చేయడం జరిగింది.ఈ సందరరేగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ చందుపట్ల కీర్తి రెడ్డి ఆయురారోగ్యాలతో సంతోషంతో ఉంటూ రాజకీయాల్లో ముందంజలో నడవాలని వారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెల రాజు జిల్లా నాయకులు మెతుకుపెల్లి బుచ్చిరెడ్డి, గనరెడ్డి లింగారెడ్డి మండల ప్రధాన కార్యదర్శిలు దయ్యాల కిరణ్, తూర్పటి మల్లేష్,మండల ఉపాధ్యక్షులు శివక ృష?, బిజెవఎం జిల్లా అధ్యక్షులు గలీఫ్ బిజేవైఎం జిల్లా నాయకులు గుర్రం రమేష్, మత శంకర్, కౌడగాని రాకేష్,బానోతు రాజేందర్ ముషీకే నరేందర్,సాదు దేవేందర్, విక్రమ్,చల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 11కేవీ బుద్ధారం ఫీడర్ లో కొత్త బ్రేకర్ ఏర్పాటు

**భూపాలపల్లి ఆగస్టు 30 పల్లె వెలుగు ప్రతినిధి:** 11 కెవి బుద్ధారం ఫిడర్ కు నూతనంగా బ్రేకర్ ఏర్పాటు చేసినట్లువిద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్చూర్ నాయక్ శనివారం తెలిపారు.ఈ బ్రేకర్ అమర్చడం వల్ల గణపురం మండలంలోని నగరంపల్లి, బుద్ధారం వినియోగదారులకు విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించడం జరుగుతుందని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్చూర్ నాయక్ తెలిపారు.ఆయన చేతుల మీదుగా కొత్త బ్రేకర్ ను ఛార్జ్ చేశారు. వారి వెంట డిఇ పాపి రెడ్డి,ఏ డి ఈ ప్రొటెక్షన్ ప్రశాంత్ రెడ్డి ఏఈ వెంకటరమణ,సబ్ ఇంజనీర్ రజినీకాంత్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



# సింగరేణి పాఠశాలలో నూతన బస్సులను ప్రారంభించిన జిఎం.

**భూపాలపల్లి ఆగస్టు 30 పల్లె వెలుగు ప్రతినిధి:** స్థానిక క ృష్ణ కాలనీలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి శనివారం ముఖ్య అతిథిగా విచ్చేసి నూతనంగా పాఠశాలకు నియమింపబడిన 2 బస్సులను ప్రారంభించారు. జిఎం మాట్లాడుతూ ఈ స్కూలు బస్సులు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, విద్యార్థులకు ఇచ్చిన మాట ప్రకారం, త్వరగా సేవలలోకి బస్సులలో తీసుకురావడం జరిగిందని.విద్యార్థులకు ఇది ఎంతో సౌకర్యవంతంగా,ఉపయోగకరంగా ఉంటుందని వారి విలువైన సమయమును కోల్పోకుండా ఈ బస్సుల ద్వారా త్వరగా పాఠశాలకు చేరుకోవచ్చునని.అలాగే విద్యార్థులు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా సురక్షితంగా పాఠశాలకు ఈ బస్సుల ద్వారా చేరుకోవచ్చని విద్యార్థులకు తెలియజేశారు.అదేవిధంగా సింగరేణి పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో గత సంవత్సరం మంచి ర్యాంకులను కైవసం చేసుకున్నారని, నూటికి నూరు శాతం ఉత్తీరు?లు అయ్యారని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా 10వ తరగతి విద్యార్థులు జిల్లా స్థాయి ర్యాంకులను తీసుకువచ్చి పాఠశాలకు మరియు సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలో, ఏరియా పర్సనల్ మేనేజర్, పాఠశాల కరస్పాండెంట్ కావూరి మారుతి, పాఠశాల ప్రిన్సిపల్, ఝాన్సీ రాణి, మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# స్వామి దర్శనానికి వెళ్తూ మృత్యు ఒడిలోకి

**బనగానపల్లె ఆగస్టు 30** శనివారం ఆర్ఎస్ రంగాపురం లో ఉన్న మద్దిలేటి స్వామి దర్శనానికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో. మ ృత్యు ఒడిలోకి చేరిన విషాద ఘటన యాగంటి నుండి మద్దిలేటి స్వామికి వెళ్లే కటికవానికుంట రోడ్డులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలకు పెద్దముడియం గ్రామానికి చెందిన భక్తులు శనివారం మద్దిలేటి స్వామి దర్శనం కోసం కటిక వాని కుంట రోడ్డు మార్గం లో ఆటోలో వెళుతుండగా మార్గమధ్యంలో అదుపుతప్పి ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో శివమ్మ అనే, 68 సంవత్సరాల వయసుగల మహిళ మ ృతిచెందగా ఆటోలో ప్రయానిస్తున్న మరికొంతమందికి గాయాలయ్యాయి.

# వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణకు చర్యలు.





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరోఆగస్టు 30, పల్లె వెలుగు** భారీ వర్షాల కారణంగా ఏర్పడుతున్న వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలో, మాతా శిశు ఆసుపత్రి, రామ్ నగర్ ప్రాంతాలలో వరద పరిస్థితిని డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సంపత్, ఎ.సి.పి. ప్రకాష్, మండల తహసిల్దార్ రఫతుల్లా లతో కలిసి పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి 8 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరిందని తెలిపారు. నది తీర ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎగువన ఉన్న ఎస్.ఆర్.ఎస్.పి., కడెం ప్రాజెక్టుల నుండి వరద నీటిని విడుదల చేయడంతో, జిల్లాలోని వాగులు, చెరువుల నుండి అదనంగా వరద నీటిని కలుపుకొని 8 లక్షల క్యూసెక్కుల నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టులోనికి ఇన్ ఫ్లో అవుతుందని తెలిపారు. వరద నీటి కారణంగా మొదట ప్రభావితమయ్యే మాత శిశు ఆసుపత్రి నుండి గర్భిణీలు, బాలింతలు, పిల్లలను ఇతర ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల నుండి 27 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, నివాస ప్రాంతాలలో వర్షపు నీటి నిల్వలను తొలగించి, దోమల అభివృద్ధిని అరికట్టే దిశగా ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాలలో నీటి ట్యాంకుల ద్వారా త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వాగులు, నది ఉధృతంగా ప్రవహిస్తున్న అందడం సమీప ప్రాంతాలకు ఎవరు వెళ్లకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందని, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్/పంచాయితీ శాఖల సమన్వయంతో ప్రజా రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు చోటు లేకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలకు తక్షణ సహాయం, సమాచారం అందించేందుకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736- 250501 నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు అందుబాటులో ఉంటూ తక్షణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# కోటగుళ్లలో మెడికల్ ఆఫీసర్ నిహారిక పూజలు



**భూపాలపల్లి ఆగస్టు 30 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో మండలంలోని సీతారాంపూర్ పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుద్దాల నిహారిక శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గౌరవ సన్మానం



**జడ్చర్ల ఆగస్టు 30, పల్లె వెలుగు దినపత్రిక** మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండలం మల్లాపూర్ గ్రామంలో కప్పేర చెంద్రకళ కుటుంబం గుడిసెలో నివసించేది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో తనకు ఇందిరమ్మా ఇల్లు అవకాశం కల్పించి బేస్మెంట్ బిల్లు లక్షరూపాయలు (100000/-)తన బ్యాంక్ ఖాతాలో పడిందని ఎంతోసంతోషంగా ఉందని.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతగా తన గ్రామంలో పది సంవత్సరాల నుండి ప్రతి పక్షంలో కూడ కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన నిజమైన గ్రామా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు టిపిసీసీ కో ఆర్డినేటర్ కొప్పుల మధుకి, గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చిల్వేర్ గౌడ్ కి శాలువతో సన్మానం చేసి సంతోషంతో వారికీ మిఠాయి తినిపించి.తనకు ఇందిరమ్మా ఇల్లు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,జిల్లా కలెక్టర్ విజయంద్ర బోయి కి,జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కి,మిడ్జిల్ మండల ఎంపీడీఓ గీతాంజలి కి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపిన లబ్దిదారుల కుటుంబం ఈ కార్యక్రమంలో గ్రామ మహిళాసంఘం అధ్యక్షురాలు యశోద ఉపాధ్యక్షురాలు ఎల్లమ్మ కార్యదర్శి అలివేల, గ్రామ మాజీ మహిళా సంఘం అధ్యక్షురాలు లక్షుమమ్మ, బుక్ కిపర్ అంజమ్మ,గ్రామా మహిళలు భాగ్యమ్మ, షామల, అంజమ్మ, పద్మా, మంగమ్మ, నర్సమ్మ గ్రామ యువకులు మల్లేష్, శ్రీను, నవీన్, మున్నా, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# ఎస్టీల్లో ఆ మూడు వర్గాలను చేర్చడంపై సుప్రీంకోర్టులో పిటిషన్

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ



**న్యూ డిల్లీ: ఆగస్టు 30 పల్లె వెలుగు దినపత్రిక** లంబాడీలు, సుగాలీలు,బంజారాలను ఎస్టీల్లో చేర్చడాన్ని సవాల్‌చేస్తూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపూరావు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసుకోవడానికి స్వేఛనేస్తూ తమ పిటిషన్ ముగిస్తున్నట్లు తెలంగాణ హైకోర్టు గతేడాది డిసెంబరు 17న ఆదేశాలు జారీ చేసింది. దీన్ని సవాల్ చేస్తూ వారు దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపిన న్యాయమూర్తులు జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిషో?య్‌లతో కూడిన ధర్మాసనం ప్రతివాదులకు నోటీసులు జారీచేసింది. అదే సమయంలో ఈ కేసును సీఏ నం.6129/2024(గోండ్వానా వెలేరే సొసైటీ వర్సెస్ స్టేట్ ఆఫ్ తెలంగాణ)తో జతచేయాలని ఆదేశించింది. సుగాలీలు, లంబాడాలు,బంజారా వర్గాలను ఎస్టీల్లో చేర్చడంతో నిజమైన ఆదివాసీలకు అన్యాయం జరుగుతోందని పిటిషనర్లు తొలుత 2016లో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలను విన్న తర్వాత ఈ అంశాలపై తమ ఫిర్యాదులను కేంద్రానికి చెప్పుకోవడానికి స్వేఛనేస్తూ హైకోర్టు విచారణను ముగించింది.

# కేశంపేట మండలంలో ఓటర్ల జాబితా సవరణలపై సమావేశం



**కేశంపేట, ఆగస్టు 30:పల్లె వెలుగు దినపత్రిక** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కేశంపేట మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఓటర్ల జాబితా సవరణలపై సమావేశం జరిగింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ కిష్టయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామపంచాయతీల వారీగా ఓటర్ల జాబితా ముసాయిదా, పోలింగ్ స్టేషన్ల పబ్లికేషన్ వివరాలు వివరిస్తూ సంబంధిత రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు.ప్రస్తుతం కేశంపేట మండలంలో 29 గ్రామపంచాయతీలు, 260 వార్డులు, కలిపి 36,967 మంది ఓటర్లు ఉన్నారని అధికారుల వివరాలు వెల్లడించాయి. ఈ సందరరేగా ఓటర్ల జాబితా సవరణలపై ఎవరైనా అభ్యంతరాలు ఉంటే వాటిని తక్షణమే తెలియజేయాలని కోరారు. ఈ సమావేశానికి తాసిల్దార్ ఆజం అలీ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులు హాజరయ్యారు.

# ప్రజా పాలన ప్రభుత్వంలో రోడ్డున పడ్డ రైతులు

## యూరియా కోసం రైతుల ఆవేదన

### అంతా ఇంతా కాదు అంతకు మించి



**జడ్చర్ల ఆగస్టు 30 పల్లె వెలుగు దినపత్రిక** మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండల కేంద్రంలోనీ మిడ్జిల్ గ్రామంలో రైతులు యూరియా కోసం బారులు తీరిన వైనం.వానలో తడుస్తూ యూరియా సరఫరా కేంద్రాల ముందు రైతులు క్యూ కడుతున్నారు.పెద్ద సంఖ్యలో రైతుల బారులు.. చెప్పులు ఉంచిన దృశ్యాలు.. రాస్తారోకోలు.. అటు ఆదిలాబాద్ నుంచి ఇటు ఖమ్మం సరిహద్దు వరకు చాలా జిల్లాలలో కనిపిస్తున్నాయి.తెలంగాణలో యూరియా కొరతకు ఈ పరిస్థితి అద్దం పడుతోంది.యూరియా కొరత సమస్య రైతుల ఇబ్బందులకే పరిమితం కాలేదు.రాజకీయంగానూ తెలంగాణలో మూడు ప్రధాన పార్టీల మధ్య కాక రేపింది.కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఎరువుల కోసం సరఫరా కేంద్రాల ముందు బారులు తీరాల్సి వస్తుందని ముందే చెప్పామని బీఆర్ఎస్ విమర్శిస్తోంది.అయితే ఎరువుల కొరతకు కేంద్రం నుంచి తగినంత సరఫరా లేకపోవడమే కారణమని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుంటే.కేంద్రం నుంచి అవసరమైన సరఫరా జరుగుతోందని బీజేపీ అంటోంది.

**ఇలా ఎవరి వాదన వారిది.** అసలు యూరియా కొరత ఎందుకు వచ్చింది? యూరియా కోసం రైతులు ఎందుకు ఇంతలా ఇబ్బందులు పడుతున్నారు?1.32 కోట్ల ఎకరాల్లో పంటల సాగు వానాకాలంలో పత్తి, వరి పంటలకు యూరియా అవసరం ఎంతో ఉంటుంది. తెలంగాణలో 2025 సీజన్‌లో 1.32 కోట్ల ఎకరాల్లో అన్ని రకాల పంటలూ సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా.ఇందులో ఆహార ధాన్యాలు 76.14 లక్షల ఎకరాల్లో సాగవుతున్నాయని తెలంగాణ వ్యవసాయ శాఖ అంచనా వేసింది.ఇందులో ప్రధానంగా 62.47 లక్షల ఎకరాల్లో వరి, 48.93 లక్షల ఎకరాల్లో పత్తి, 6.69 లక్షల ఎకరాల్లో కంది, 5.21 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటలున్నాయి. మిగిలిన విస్తీర?ంలో ఇతర ఆహార, వాణిజ్య పంటలున్నాయి.సీజన్ మొదట్లో ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, మహబూబ్ నగర్ వంటి జిల్లాల్లో అక్కడక్కడ యూరియా కొరత కనిపించింది.ఇప్పుడు వానలు పడి రైతులు పూర్తి స్థాయిలో సాగుకు సిద్ధమయ్యారు.కానీ ఏటా కంటే ఈసారి యూరియా కొరత ఎక్కువైందని, దీనివల్ల పంట వేసేందుకు ఇబ్బందికరంగా మారిందని మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన రైతులు తెలిపారు. యూరియా కోసం ఉదయాన్నే వెళ్తే రెండు బస్తాలు ఇచ్చి పంపించారని చెప్పారు. 10 ఎకరాలు ఉన్న రైతులు ఐదు ఎకరాలు ఉన్న రైతులు మాకు రెండు బస్తాలు ఇస్తే ఏం సరిపోతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల పట్ల ప్రభుత్వం ఈ విధంగా చేయడం సరికాదని రైతులందరికీ యూరియాని అందుబాటులో ఉంచి ఆదుకోవాలని మండల కేంద్రానికి చెందిన రైతులు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్ఎంపీ వైద్యం వికటించి మహిళ మృతి



**నాగర్ కర్నూల్ ఆగష్టు 30 (పల్లె వెలుగు దినపత్రిక** ఆర్ఎంపి వచ్చిరాని వైద్యం చేయడంతో ఆ వైద్యం వికటించి మహిళ మృతి చెందింది. ఈ ఘటన నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం యన్మనబెట్ల గ్రామంలో శనివారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కొల్లాపూర్ మండలం జవాయిపల్లి గ్రామానికి చెందిన సుభద్ర (60) శుక్రవారం మధ్యాహ్నం చాతినొప్పి ఉందని యన్మనబెట్ల గ్రామంలోని ఆర్ఎంపి ఆసుపత్రికి వెళ్ళింది. అక్కడి వైద్యుడు డబ్బులకు ఆశపడి తన స్థాయికి మించిన వైద్యం చేస్తూనే పరిమితికి మించిన డోస్ యాంటీబయోటిక్ సూది మందు ఇవ్వడంతో కొద్దిసేపటికే మహిళ అక్కడికక్కడే కుప్పకూలింది. కుటుంబ సభ్యులు వెంటనే కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు ఆర్ఎంపి వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఇదే ఆర్ఎంపి వైద్యుడు స్థాయికి మించిన వైద్యం చేసి పదుల సంఖ్యలో సామాన్యుల ప్రాణాలను బలిగొన్నాడని గ్రామస్తులు ఆరోపించారు.

## గుండెపోటుతో వైద్యుడు మృతి



**కల్వకుర్ తిఆగష్టు 30 (పల్లె వెలుగు దినపత్రిక:**నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ సర్జన్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎన్ రాములు నాయక్ శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. రెండు రోజులుగా జ్వరం రావడంతో హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నల్గొండ జిల్లా దేవరకొండకు చెందిన రాములు నాయక్ 18 నెలల నుండి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నారు. తోటి వైద్యుని ఆకస్మిక మృతి పట్ల ఆసుపత్రి సూపరిండెడ్ డాక్టర్ శివరాం, వైద్య సిబ్బంది విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకి శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం:

**కల్వకుర్తి ఆగస్టు 30 పల్లె వెలుగు దినపత్రిక:** శనివారంకల్వకుర్తినియోజకవర్గం, కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామానికి చెందిన కటిక శ్రీనివాసులు గారురోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తాండ్ర గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు %డ% మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంతో పాటుగా తాండ్ర గ్రామంలోనీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముందుకు వచ్చి తమ వంతుగా కూడా డబ్బులని జమ చేసి మృతుడి కుటుంబానికి అందించడంతో పాటుగా మృతుడు పిల్లల చదువులకు అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ సుశీల ఈశ్వరయ్య, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్,మాజీ ఉప సర్పంచ్ మైబు యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ నిరంజన్, మల్లేష్ యాదవ్, పరుశరాములు,రమేష్, యాకుబ్,నారయ్య, ఈదమయ్య,రామస్వామి,ఎల్లమ్మ, జంగయ్య, ఖాజా,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలి

## కొల్లాపూర్ నియోజక వర్గంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు



**నగర్ కర్నూల్ ఆగస్టు 30 పల్లె వెలుగు దినపత్రిక** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంతోపాటు కొల్లాపూర్ లో జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం స్థలాన్ని కేటాయించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష? తోపాటు నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందరరేగా జిల్లాలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను మంజూరు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ కోసం స్థలం కేటాయించాలని అంతవరకు ఏదైనా ప్రభుత్వ కార్యాలయాలలో ఖాళీగా ఉన్న భవనాలను కేటాయించాలని వారు కలెక్టర్ ను కోరారు స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం ప్రెస్ క్లబ్ అంశంపై చర్చించి పరిష్కరిస్తానని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో టీ డబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్ రామచంద్ర%శీ% కొల్లాపూర్ నియోజక వర్గం అధ్యక్షులు జలకం మద్దిలేటి కార్యదర్శి కురుమయ్య జిల్లా ప్రచార కార్యదర్శి బాదం పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
ఆదివారం 31-08 -2025

# ప్రభుత్వ బడిలో పంతుల్ల కొరత



**వెల్దండ ఆగస్టు 30 పల్లె వెలుగు :** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం, అజిలాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఏర్పడి చదువులు ముందుకు సాగడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ యువకులు ఆందోళన చెందుతున్నారు. ఈ పాఠశాలలో మొత్తం 90 మంది విద్యార్థులు ఉన్నారు. 8వ తరగతి వరకు బోధన జరుగుతుంది. ఆంగ్లము, గణితము, సామాన్య శాస్త్రము విభాగాలలో బోధించే సిబ్బందిని విద్యాధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే ఉపాధ్యాయులను భర్తీ చేయాలని కోరారు.

## ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి ఆగస్టు 30 పల్లె వెలుగు ప్రతినిధి:** మొగుళ్ళపల్లి మండలం ఇస్సిపేట గ్రామానికి చెందిన పెద్దబోయిన తన్వి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ పంజాగుట్ట లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా, వారికి ఆపరేషన్ కొరకు రూ.2,50,000 అవసరం ఉండగా, స్థానిక కాంగ్రెస్ నాయకులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకువచ్చారు. హైదరాబాద్ లో అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని కేవలం గంట వ్యవధిలోనే ప్రభుత్వం నుండి అట్టి మొత్తం రూపాయలను మంజూరు చేయించారు. చెక్కును శనివారం సచివాలయంలో ఎమ్మెల్యే తన్వి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రైవేటు ఆసుపత్రిలో ఖరీదైన చికిత్స చేయించుకోలేని నిరుపేదలకు ఎల్ఓసీ చెక్కులు ప్రాణదానం చేస్తున్నాయన్నారు. కష్ట కాలంలో ఆదుకుంటూ, దరఖాస్తు చేసుకున్న వారికి ఎల్ఓసీతో చికిత్స సహాయం పొందుతున్నారని ఎమ్మెల్యే చెప్పారు. ఆపద కాలంలో తమ కుటుంబానికి అండగా ఉంటూ ఎల్ఓసీ చెక్కు రూపంలో సహాయాన్ని అందజేసిన ఎమ్మెల్యేకు తన్వి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికలకు సిద్ధం

### సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు..

### తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు




**పల్లె వెలుగు న్యూస్ :-** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దించింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర?యం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇవాళ భేటీ అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర?యాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర?యించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు, ఇటీవలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. మరోవైపు సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యాబినెట్ నిర?యం తీసుకుంది...

# నేడు ఆళ్లగడ్డ లో గణేష్ నిమజ్జనం

### పోలీసుల సూచనలు పాటించాలి

### పట్టణసి ఐ యుగంధర్



**ఆళ్లగడ్డ ప్రతినిధిఆగష్టు 30,పల్లె వెలుగు** ఆదివారం ఆళ్లగడ్డ లో గణేష్ నిమజ్జనం సందర్భంగా మండపముల నిర్వాహకులు పోలీసుల సూచనలు తప్పక పాటించాలని ఆళ్లగడ్డ పట్టణ సి ఐ యుగంధర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ అన్నదానం, ప్రసాదాల పంపిణీ వీలైనంత త్వరగా ముగించుకుని మధ్యాహ్నం లోపల నిమజ్జనానికి బయలుదేరాలన్నారు. చిన్నపిల్లలు, మద్యం త్రాగిన వారు నిమజ్జనం ప్రదేశానికి రాకూడదని అలాగే డీజేలు, ఆర్కెస్ట్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని, ఎవరైనా ఏర్పాటు చేసినట్లయితే వాటిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. సాయంత్రం చీకటి పడే లోపు నిమజ్జనం పూర్తి చేసే విధంగా పోలీస్ వారికి సహకరించాలని కోరారు. నిమజ్జన ప్రదేశానికి విగ్రహం ఉన్న ఒక వాహనానికి మాత్రమే అనుమతి ఉంటుందని, మిగిలిన వాహనాలన్నీ పోలీస్ స్టేషన్ వద్ద నుంచి వెనుకకు తిరిగి వెళ్ళాలన్నారు. వాహనాలు నడిపే డ్రైవరు కచ్చితంగా లైసెన్స్ కలిగి ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో తాగిన వ్యక్తి వాహనం నడపరాదన్నారు. మహిళలు, ఇతర వ్యక్తుల పట్ల ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, నిమజ్జన ప్రదేశం వద్ద పోలీసు వారి సూచనలు తప్పక పాటించి గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు.

## కాప్రా ప్రెస్ క్లబ్‌లో వినాయక చవితి వేడుకలు..

### ప్రత్యేక పూజలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు



**ఆగస్టు 30 పల్లె వెలుగు పత్రిక** కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శనివారం వినాయక చవితి వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు.

**మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్..** ఉప్పల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ%శా% ప్రెస్ క్లబ్ వంటి ప్రజా వేదికల్లో ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరగడం సమాజంలో సత్సంకల్పాలను పెంపొందిస్తుంది. వినాయకుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితం సుఖసంతోషాలతో నిండిపోవాలి" అని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బీజేపీ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు సంధ్యా నరసింహారెడ్డి, నాయకులు హెచ్‌బి కాలనీ అధ్యక్షుడు రామ్ ప్రదీప్, లక్ష్మణ్ గౌడ్, నాదం, భాగ్యనగర్ గణేష్ సమితి నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

**పరమేశ్వర్ రెడ్డి...** కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొని మాట్లాడుతూ%శా% ప్రెస్ క్లబ్ వంటి వేదికలు సామాజిక, సాంస్కృతిక ఐక్యతకు నిలయాలు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సత్సంకల్పాలను పెంపొందించడమే కాకుండా మన అందరినీ ఒకచోట కలుపుతాయి. వినాయకుని కృపతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు శ్రేయోభిలాష కలగాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సీతారాం రెడ్డి, కొత్త అంజిరెడ్డి, ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి (గడ్డం) ప్రసాద్, పెద్ది శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

**డిసిపి...** రాచకొండ కమిషనరేట్ మల్కాజిగిరి డీసీపీ పి. వి పద్మజా ప్రత్యేక పూజలో పాల్గొని విలేకరులను ఉద్దేశించి మాట్లాడుతూ%శా% ప్రెస్ క్లబ్ అనేది సమాజానికి మార్గదర్శక వేదిక. జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రభుత్వానికి చేరవేస్తున్నారు. మీరు అందించే సమాచారం సమాజ అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుంది. వినాయక చవితి వంటి పండుగలు సత్సంకల్పాలను పెంపొందించడంతో పాటు ఐక్యతను పెంచుతాయి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ భాస్కర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

**కార్పొరేటర్ ప్రభుదాస్...** హెచ్ బి కాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్ కూడా పూజలో పాల్గొని మాట్లాడుతూ%శా% ప్రెస్ క్లబ్ అనేది ప్రజా సమస్యలను ఎత్తిచూపే ఒక ముఖ్యమైన వేదిక. జర్నలిస్టులు సమాజంలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళున్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు జర్నలిస్టుల ఐక్యతను పెంపొందిస్తాయి. వినాయకుని ఆశీస్సులతో ప్రజలకు శ్రేయోభిలాష కలగాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు ఏంపల్లి పద్మారెడ్డి, బేలిదే అశోక్, గుమ్మడి హరి ప్రసాద్, పటేల్ నర్సింహులు, దొమ్మాటి కిరణ్ కుమార్, యాటరాజు, ముత్యం ముఖేష్, రామచంద్ర మూర్తి, డి.శ్రీనివాసరావు, గంగి కృష?, ఓ.నర్సింహ, మమత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నిరంత్ తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూర్ ను కర్నూలు జిల్లాలో కలపాలి.

### వేటూరి రంగస్వామి. డి ఎస్ యు జిల్లా కార్యదర్శి

**నందికొట్కూరు ఆగస్టు 30 (పల్లె వెలుగు** నందికొట్కూరు నియోజకవర్గం కర్నూలు జిల్లాలో కలపాలని కర్నూలు జిల్లాకు అతి సమీపంలోన్న నందికొట్టుకున్న కలపడం వల్ల ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా అభిప్రాయాన్ని గౌరవించి ప్రభుత్వ పాలకులు నందికొట్కూరు కర్నూలు జిల్లాలో కలపాలని డెమొక్రటిక్ స్టూడెంట్ యూనియన్ జిల్లా కార్యదర్శి వేటూరి రంగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోనే స్థానిక పార్టీ కార్యాలయంలో నంద్యాల జిల్లా వద్దు కర్నూలు జిల్లా ముద్దు అనే అంశంపై జిల్లా కార్యదర్శి రంగస్వామి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను నిరుద్యోగ యువకుల, విద్యార్థుల అభిప్రాయాలను పక్కనపెట్టి కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్నూలు జిల్లాలో కాకుండా 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న నంద్యాల జిల్లాలో కలపడం వల్ల ప్రజలు మరియు విద్యార్థులు నిరుద్యోగులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నందికొట్కూరు పట్టణ ప్రాంత ప్రజలకు కర్నూల్ పట్టణానికి సాంస్కృతిక ఆర్థిక విద్య వైద్య సంబంధాలు దృఢంగా ఉన్నాయని, ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంటాయన్న ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకొని నందికొట్కూరు కర్నూలు జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరుద్యోగ మరియు విద్యార్థుల చేత ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. నందికొట్కూరును కర్నూలు జిల్లాలో కలిపే విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజల తరఫున ప్రత్యేక చూపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షాకీర్, రియాజ్, పవన్, ఆఫ్రిద్, రాజు పాల్గొన్నారు.

## కుప్పంలో కృష్ణానది నీళ్లకు జల హారతి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ఆగస్టు 30 కుప్పం :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం మండలం, పరమసముద్రం గ్రామంలోని కృష? నది జల నీరుకు హారతి ఇచ్చి శనివారం హంద్రీనీవా జలాలను కుప్పంకు విడుదల చేశారు. అనంతరం జల నీరుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పరమసముద్రం గ్రామ సమీపంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సభలో ప్రసంగించారు. ఆ సభకు జనం భారీగా తరలివచ్చారు. కృష? జలాలను కుప్పానికి తీసుకువచ్చిన చంద్రబాబుకు కుప్పం ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పరమసముద్రంలోని బహిరంగ సభకు సుమారు 12 వేల మందికి సరిపడేలా బహిరంగ సభ వద్ద ఏర్పాట్లు చేశారు. సభ ప్రాంగణమంతా జనసంద్రంగా మారింది. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పంలో మహిళా ఇండస్ట్రియల్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. హంద్రీనీవా జలాలకు జల హారతి ఇచ్చిన అనంతరం హంద్రీనీవా స్తూపంతో పాటు మహిళా ఇండస్ట్రియల్ పార్క్, మహిళా శక్తి భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, ఎంపీ ప్రసాద్ రావు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి దర్శనానికి వెళ్తూ మృత్యు ఒడిలోకి

**బనగానపల్లె ఆగష్టు 30 పల్లె వెలుగు**

శనివారం ఆర్ఎస్ రంగాపురం లో ఉన్న మద్దిలేటి స్వామి దర్శనానికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో. మృత్యు ఒడిలోకి చేరిన విషాద ఘటన యాగంటి నుండి మద్దిలేటి స్వామికి వెళ్లే కటికవానికుంట రోడ్డులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలకు పెద్దముడియం గ్రామానికి చెందిన భక్తులు శనివారం మద్దిలేటి స్వామి దర్శనం కోసం కటిక వాని కుంట రోడ్డు మార్గం లో ఆటోలో వెళుతుండగా మార్గమధ్యంలో అదుపుతప్పి ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో శివమ్మ అనే, 68 సంవత్సరాల వయసుగల మహిళ మృతిచెందగా ఆటోలో ప్రయానిస్తున్న మరికొంతమందికి గాయాలయ్యాయి. సంఘటనపై బనగానపల్లె పోలీసులు కేసు నమోదు చేసుకుని క్షతగాత్రులను ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## నాగర్ కర్నూల్ పోలీస్ పెట్రోల్ బంక్ దగ్గర కిడ్నెస్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్




**నగర్ కర్నూల్ ఆగస్టు 30 పల్లె వెలుగు దినపత్రిక:** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జిల్లా పోలీస్ పెట్రోల్ బంక్ వద్ద ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, పేద ప్రజలకు అవసరమైన వస్తువులు ఉచితంగా అందుబాటులో ఉండే ఈ %ఖ×చీణచీజుూ ఔఱూూ%ను ఏర్పాటు చేయడం ద్వారా వారి అవసరాలు తీర్చే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఈ %ఖ×చీణచీజుూ ఔఱూూ% యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే, పేద ప్రజలు తమ అవసరాల మేరకు ఇక్కడ ఉన్న వస్తువులు తీసుకోవచ్చు, అలాగే వారు ఉపయోగం కాని వస్తువులను ఇక్కడ ఉంచి, ఇతరులకి ఉపయోగపడేలా చేయవచ్చు. ఇది వారి ముఖాలలో చిరునవ్వులను తేవడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని జిల్లా ఎస్పీ గైక్వాడ్ తెలిపారు. ఆ తర్వాత, జిల్లా ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్ వద్ద గణపతి విగ్రహానికి సంబంధించిన అన్నదాన కార్యక్రమంలో కూడా జిల్లా ఎస్పీ పాల్గొన్నారు.

## ఫలించిన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కృషి.

**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 30, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే మంచిర్యాల రైల్వే స్టేషనులో వందే భారత్ రైలు ప్రారంభమైనప్పటి నుంచి హాల్టింగ్ లేకపోవటం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గ్రహించిన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష?, రైల్వే మంత్రి నీ అధికారులను కలిసి సమస్యను వారికి విన్నవించి, పార్లమెంటులో తన గళం వినిపించి, మంచిర్యాల జిల్లా ప్రజల మీదున్న ప్రేమానురాగాలను వంశీకృష? చెప్పకనే చెప్పారు. మంచిర్యాల జిల్లా ప్రజల కోరిక మేరకు వందే భారత్ రైలును మంచిర్యాల రైల్వే స్టేషనులో నిలుపుదలకు కేంద్ర ప్రభుత్వం అనుమతినివ్వడం తో మంచిర్యాల జిల్లా వాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వందే భారత్ రైలు మంచిర్యాలలో నిలపడానికి ఎంతో కృషి చేసిన పార్లమెంట్ సభ్యులు వంశీ కృష?కు మంచిర్యాల జిల్లా వాసుల నుండి పెద్ద ఎత్తున అభినందనలు వెల్లువే త్తుతున్నాయి.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షుడు



**వెల్దండ ఆగస్టు 30 పల్లె వెలుగు దినపత్రిక:** నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆ గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కొండ్రెడ్డి. రామస్వామి గారి తండ్రి కొండ్రెడ్డి వీరయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు , కొయ్యల.పుల్లయ్య, తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు మల్లేపల్లి. పర్వత్ రెడ్డి, కొమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై సంచలన నిర్ణయం!




**పల్లె వెలుగు న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై సంచలన నిర?యం తీసుకుంది. రిజర్వేషన్ల కోటా పరిమితి ఎత్తివేస్తూ కేబినెట్ కీలక నిర?యం తీసుకుంది.ఈ సంచలన నిర?యం ద్వారా 50% రిజర్వేషన్ సీలింగ్ (కోటా పరిమితి) ను సడలించడాన్ని టార్గెట్ చేస్తోంది. ఈ దిశగా ప్రత్యేక జీవో (గవర్నమెంట్ ఆర్డర్) జారీ చేయడానికి సిద్ధం అవుతోంది. తెలంగాణ ప్రభుత్వం 42% బీసీ రిజర్వేషన్ ను ప్రత్యేక జీవో ద్వారా అమలు చేయనుంది.

**పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 285(%ూ%) కు సవరణ:** పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 285(%ూ%) లో సవరణలు చేయాలని కూడా తెలంగాణ ప్రభుత్వం నిర?యించింది. ఈ సవరణతో బీసీ వర్గాలకు పంచాయతీ రాజ్ ఎన్నికలలో అధిక రిజర్వేషన్లు కల్పించే అవకాశం ఉంటుంది. ఈ సవరణ ద్వారా, బీసీ వర్గాలు ప్రాతినిధ్యం పెంచుకొని, వారికి మరింత స్థానం, అధిక అవకాశాలు కల్పించడానికి మద్దతు లభిస్తుందిరాష్ట్ర ప్రభుత్వం 50% సీలింగ్‌ను సడలించేందుకు చట్ట సవరణ బిల్లు ప్రవేశపెట్టే నిమిత్తం ప్రణాళికలు సిద్ధం చేసింది. దీనితో, రిజర్వేషన్ల కోటా పరిమితిని నెమ్మదిగా పెంచవచ్చు. ప్రస్తుతం దేశంలో ఉన్న 50% రిజర్వేషన్ సీలింగ్ (పరిమితి) ను తొలగించడం ద్వారా, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు మరిన్ని అవకాశాలు ఉండనున్నట్లు తెలుస్తోంది.

**ఆర్డినెన్స్‌కు ఆమోదం లభించకపోవడం:** ప్రభుత్వం ఈ నిర?యం తీసుకున్నప్పటికీ, ఆర్డినెన్స్ కు ఆమోదం లభించకపోవడంతో, జీవో (గవర్నమెంట్ ఆర్డర్) ద్వారా ఈ నిర?యాన్ని అమలు చేయాలని రేవంత్ ప్రభుత్వం నిర?యించింది. ఈ జీవో ద్వారా, కొత్త రిజర్వేషన్ విధానాన్ని త్వరలో అమలు చేయనుంది. ఈ జీవో కోసం ప్రభుత్వ ఆమోదం ఇప్పటికే సిద్ధం అవుతోంది. ఈ జీవో అమలు చేయడం ద్వారా, తెలంగాణలో బీసీ వర్గాలకు విద్య, ఉద్యోగాలు, పంచాయతీ ఎన్నికలలో మరింత ప్రాతినిధ్యం ఉంటుంది...

## యూరియా కొరత అన్నదాతల ఆందోళన

**వెల్దండ ఆగస్టు 30 పల్లె వెలుగు దినపత్రిక:** నాగర్ కర్నూల్ జిల్లావెల్దండ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు యూరియా కోసం రైతులు ఆందోళన చేశారు. చేతికొచ్చిన వరి, మొక్కజొన్న పంటలు ఎదుగుదల సమయంలో యూరియా అందక పంట దిగుబడి తగ్గిపోతుందని గోస పడుతున్నారు. ఉదయం 7 గంటలకు వచ్చి క్యూలైన్లో నిలిచినా యూరియా దొరకని పరిస్థితి. ప్రభుత్వం తక్షణమే స్పందించి వెంటనే రైతులకు యూరియా అందించాలని కోరారు.



# డ్రగ్స్ వద్దు బ్రో" అనే పోస్టర్లు ఆవిష్కరణ చేసిన....
# ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ ఐపియస్.

**అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న... ఈగల్ ఐజి .**
**డ్రగ్స్ అనర్థాలపై , సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన తీసుకురావడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.**
**డ్రగ్స్ సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ 1972 నెంబరుకు తెలియజేయండి.**
**ప్రజలు, యువత ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 కు తెలిజేయండి.**

కర్నూలు పల్లె వెలుగు .... డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని, సమిష్టి క ృషితో డ్రగ్స్ ను పారద్రోలుదామని, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఈగల్ ఐజి ఆకే రవిక ృష? ఐపియస్ పిలుపునిచ్చారు. శనివారం కర్నూల్ , దూపాడు దగ్గర ఉన్న అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈగల్ ఐజి ముఖ్య అతిథిగా పాల్గొని " డ్రగ్స్ వద్దు బ్రో " అనే కార్యక్రమం పై అవగాహన చేశారు. ఈసందరరేగా ఈగల్ ఐజి ఆకే రవి క ృష? మాట్లాడుతూ...డ్రగ్స్ వద్దు బ్రో అనే పేరుతో పోస్టర్స్ ను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ పోస్టర్స్ ఆవిష్కణలో "డ్రగ్స్ మిమ్మల్నే కాదు, మీ కుటుంబాలని నాశనం చేస్తుంది", "బాల్యాన్ని బలి తీసుకుంటున్న డ్రగ్స్ మత్తులో పిల్లల పై అఘాయిత్యాలు ", "డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కోంటున్న విద్యార్థులు " అనే పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. యువత తప్పు ద్రోవ పడకూడదన్నారు.విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. ప్రజల జీవితాలు, ఆరోగ్యాలతో చెలగాటమాడే డ్రగ్స్, గంజాయిను సమిష్టిగా నిరోధించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్, గంజాయిని కట్టడి చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఈగల్ పేరుతో యాంటీ డ్రగ్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసిందన్నారు. ఎక్కడైనా గంజాయి సాగు, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం, తదితరాల గురించి సమాచారం టోల్ ఫ్రీ నంబర్ 1972 కు అందించాలన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మరియు నంద్యాల జిల్లాలకు చెందిన అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ ఆర్. హనుమంత రావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ డ్రగ్స్ రమాదేవి , అశోక గ్రూప్స్ ఆఫ్ ఇన్ స్టిట్యూషన్స్ సి ఈ ఓ డా. హరిక ృష? , అశోక్ ఇంజనిరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ . నవీన్ , ఈగల్ టీం పోలీసు అధికారులు , సిఐ ప్రసాద్, ఎస్సై సుజన్ కుమార్, పోలీసు సిబ్బంది ఉన్నారు.






# నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులుగా చిన్న వెంకటస్వామికి అవకాశం ఇవ్వాలి

**ఉమ్మడి జిల్లాలలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేసిన దళితులకు తగిన ప్రాధాన్యత కల్పించాలి..**
**టిడిపి నమ్ముకొని దశాబ్దాలుగా పనిచేస్తున్న నిజమైన కార్యకర్తలను, దళిత నాయకులను పార్టీ గుర్తించాలి..**
**జిల్లా అధ్యక్ష పదవితోపాటు నామినేటెడ్ పదవులకు దళితులు అర్హుల కాదా..**
**నంద్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్..**



నంద్యాల పల్లె వెలుగు ఆగస్ట్ 30:- నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా నందికొట్కూరు నియోజకవర్గానికి చెందిన చిన్న వెంకటస్వామికి అవకాశం ఇవ్వాలని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎం. లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శనివారం నంద్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యాలయంలో నంద్యాల, నందికొట్కూర్, శ్రీశైలం, ఆళ్లగడ్డ, పాణ్యం, బనగానపల్లె డోన్ నియోజకవర్గాలకు చెందిన ఎమ్మార్పీఎస్(దళిత నాయకులు) నాయకులతో కలిసి ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రస్తుత టిడిపి కూటమి ఏర్పాటులో దళిత పాత్ర కీలకమన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఎందరో దళితులు కష్టాలు, నష్టాలు, బాధలు, అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ తమ నమ్ముకున్న తెలుగుదేశం పార్టీని వీడలేదన్న విషయాన్ని పార్టీ అధిష్టానం గుర్తించాలన్నారు. ఉమ్మడి జిల్లాలోని కొందరు అగ్రకులాలకు చెందిన రాజకీయ నాయకులు తమ వ్యాపారాలు, రాజకీయ పలుకుబడి కోసం పార్టీ లు మారినప్పటికీ దళితులు మాత్రం టిడిపిని వీడలేదన్నారు. తెలుగుదేశం పార్టీకి ఇంత నమ్మకమైన దళితులు నామినేటెడ్ పదవులకు, జిల్లా అధ్యక్ష పదవులకు అర్హులు కదా అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను కోరుతున్నామన్నారు. తమ అవసరాల కోసం పార్టీలు మారే వారిని నమ్ముతున్న ముఖ్యమంత్రి గారు.. దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న వారికి న్యాయం చేయాలని దళితమైన మేము వేడుకుంటున్నామన్నారు. ప్రస్తుతం నంద్యాల జిల్లాలోని నందికొట్కూరు నియోజకవర్గంలో చిన్న వెంకటస్వామి, శ్రీశైలం నియోజకవర్గం లో లక్ష్మణ్, నంద్యాల నియోజకవర్గంలో మద్దికేర కైలాస్ గత కొన్ని సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ నమ్ముకుని పనిచేస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో లేని ప్రతిసారి దళితులమైన మేము ఎన్నో అవమానాలు, మాకు ఉన్న కొద్దిపాటి ఆస్తులు అమ్ముకొని పార్టీ బలోపేతానికి క ృషి చేశామన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేసిన కొందరు దళితులను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లాలోని అన్ని నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇన్చార్జిలు, తదితర, దళిత నాయకులు, ఇతరులు పాల్గొన్నారు.

# కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ



ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 30 పల్లె వెలుగు చిత్తూరు జిల్లా పుణ్యక్షేత్రం కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి అందులో భాగంగా శనివారం ముసిక వాహన సేవ కాణిపాకం మండలంలోని ఏడు గ్రామాల విశ్వబ్రాహ్మణ వంశీయుల ఆధ్వర్యములో ఉదయం అభిషేకం సాయంత్రం వాహన సేవ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అభివ ృద్ధి మరియు సంక్షేమ కార్పొరేషన్ చైర్పర్సన్ పార్వతమ్మ పాల్గొన్నారు. ఆలయం వద్దకు చేరుకున్న పార్వతమ్మ కు దేవాలయ అధికారులు సాదర స్వాగతం పలికారు పార్వతమ్మ స్వామివారిని దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందించిన. అనంతరం గజమాలతో సత్కరించి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నాయకులతో పాటు ఆళ్లగడ్డ తాలూకా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కే విజయ్ కుమార్ ఆచారి. ఎం సురేష్ ఆచారి. వి మోహనా చారి. వి సుబ్బయ్య ఆచారి. కే రామాచారి విశ్వకర్మ పాల్గొన్నారు

# రైతులకి నానో యూరియా, డి ఏ పి మీద అవగహన సదస్సు

**-మండల వ్యవసాయ అధికారి ఏమిరున్నిసా బేగం**



కొత్తపల్లి -పల్లె వెలుగు రైతులకి కొత్తపల్లి రైతు సేవ కంద్రం లో నానో యూరియా, నానో డి ఏ పి అవగహన సదస్సు ఏర్పాటు చేయడము జరిగింది రైతులు కేవలం ఎరువులు మీద మాత్రమే ఆధారపడకుండా ప్రక ృతి వ్యవసాయం వైపు మొగ్గి చూపాలి అని తెలియచేసారు. నానో యూరియా, నానో డి ఏ పి లను రైతులు వేసుకోవాలి అని సూచించారు నానో యూరియా వేసుకోవడము వల్ల నత్రజని ఎరువుల వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది.పంట ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచుతుంది.యూరియా ఎరువు వినియోగాన్ని 50శాతం వరకు తగ్గిస్తుంది.పంటల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.రైతులకు లాభం ని పెంచుతుంది అని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసులు,నాగశ్రీ, రైతు సేవ సిబ్బంది జావీద్, నరసింహ, వాజీద్,మన గ్రోమోర్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# ఇదే విద్యాశాఖ మంత్రి ప్రొఫైల్: యాంకర్ శ్యామల

ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల పరోక్షంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. పరీక్షలు నిర్వహించడంలో విద్యాశాఖ మంత్రి ఫెయిల్ అంటూ శ్యామల సోషల్ మీడియాలో స్పందించారు. "పదవ తరగతి పరీక్షలు నిర్వహించడంలో ఫెయిల్! డీఎస్సీ పరీక్షలు నిర్వహించడంలో ఫెయిల్!... ఇదే విద్యాశాఖ మంత్రి ప్రొఫైల్! ఇక పాయింట్ కి వస్తే ... గతంలో జగన్ ప్రభుత్వం సుమారు 1.30 లక్షల సచివాలయ ఉద్యోగాలు, వైద్య శాఖలో మరో 50 వేల ఉద్యోగాలు, ఇలా మిగతా విభాగాల్లో భర్తీ చేసిన ఉద్యోగాలు మొత్తం కలిపితే సుమారు 2.50 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలను ఎటువంటి అవకతవకలు లేకుండా చేపట్టింది! ఇప్పుడు చెప్పండి సమర్థుడు ఎవరు? అసమర్థుడు ఎవరు?" అంటూ శ్యామల ప్రశ్నించారు.

# ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని కలిసిన నూతన సీఐ నాగభూషణం



ప్రొద్దుటూరు ఆగస్టు 30 పల్లె వెలుగు ప్రొద్దుటూరు రూరల్ సిఐగా బదిలీపై వచ్చిన నాగభూషణం నేడు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని ఆయన స్వగ ృహం నందు మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది ఈ సందరరేగా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు టౌన్ లో ప్రజలకు అందుబాటులో ఉండి సమన్యాయం చేయాలని అదేవిధంగా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా పనిచేయాలని నూతన సీఐ నాగభూషణం కు ఎమ్మెల్యే వరదరాల రెడ్డి సూచించారు

# పశుసంవర్ధక శాఖలో 54 మంది ఉన్నతాధికారులకు పదోన్నతులు

**రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి అచ్చెయన్నాయుడుకు కృతజ్ఞతలు తెలిపిన పశుసంవర్ధక శాఖ అధికారులు**

విజయవాడ చీఫ్ బ్యూరో ఆగస్టు 30 పల్లె వెలుగు రాష్ట్రంలోని పశుసంవర్ధక శాఖలో 54 మంది ఉన్నతాధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతిని కల్పించారు. సహాయ సంచాలకులు ఏడి నుండి ఉప సంచాలకులుగా (డిడి) 32 మందికి, ఉపసంచాలకుల నుండి (డి డి) సంయుక్త సంచాలకులుగా (జెడి) 17 మందికి,బి లైన్ లో సహాయ సంచాలకులుగా(ఎ డి) నుండి ఉపసంచాలకులుగా( డి డి)3 ఉప సంచాలకులు ( డి. డి) నుండి సంయుక్త సంచాలకు(జె డి) ఒకరికి సీ లైన్ లో సహాయ సంచాలకులుగా( ఎ డి) నుండి ఉపసంచాలకులుగా (డి డి) ఒకరికి పదోన్నతులు కనిపించారుఈ సందరరేగా రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు చొరవతో సుదీరికాలంగా పెండింగ్ లో ఉన్న సర్వీస్ సంబంధించి సమస్యలను పరిష్కారం చేసి అత్యంత పారదర్శకతతో ఎటువంటి వివాదాలు లేకుండా అందరికీ సంత ృప్తికరంగా ఈ ప్రక్రియ నిర్వహించినందుకు ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కల్లూరి సత్యనారాయణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ కి దామోదర్ నాయుడు రాష్ట్ర మంత్రి అచ్చేన్నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఈ సందరరేగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు అలాగే ఎన్టీఆర్,వి యస్ యస్ హెచ్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ చంద్ ఇంత సత్వరంగా పదోన్నతులు ఇవ్వడం పట్ల ఆయన తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# శనివారపుపేట జడ్పీ పాఠశాలలో కిశోరి వికాసం కార్యక్రమం

**చిన్నారులు,విద్యార్థులు ఎలాంటి వేధింపులు ఎదురైనా, తక్షణమే ధైర్యంగా పెద్దలకు తెలియజేసి సహాయం పొందాలి..**
**జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**




ఏలూరుచీఫ్ బ్యూరో,ఆగస్టు 30 పల్లె వెలుగు :కిశోరి వికాసం 2.%ూ% కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్యర్యంలో పాఠశాలలు కళాశాలలో విద్యార్థులకు విస్త ృత స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించబడుచున్నాయి, ప్రతి శనివారం (%చీశీ ధీుస్త్ర ఖుఎ%) ప్రత్యేక అంశాలపై యువ, సఖి గ్రూపులకు మహిళాభివ ృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టటం జరుగుతున్నది. ఈ కార్యక్రమాలలో భాగంగా స్థానిక శనివారపుపేట జడ్పీ హై స్కూల్ లో జరిగిన కిశోరి వికాశం 2.%ూ% కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు,విద్యార్థులు ఎలాంటి వేధింపులు ఎదురైనా, తక్షణమే ధైర్యంగా పెద్దలకు తెలియజేసి సహాయం పొందాలన్నారు. పోక్సో యాక్ట్ యొక్క ప్రాముఖ్యత మరియు పిల్లలలకు లభించే చట్టపరమైన రక్షణ, అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గుర్తించే విధానం గురించి వివరించారు.చిన్నారులు, విద్యార్థులు ఎలాంటి వేధింపులు ఎదురైనా, తక్షణమే ధైర్యంగా, పెద్దలకు తెలియచెయ్యాలని, సహాయం పొందాలని విద్యార్థులకు యువ మరియు సఖి (గ్రూప్స్) అర్థం అయ్యే విధంగా విస ృతమైన అవగాహన కల్పించారు. ఒకవేళ ఎప్పుడైనా అనుకోకుండా ఆపద వస్తే, ఆపద నుండి ఎలా బయటపడాలో అవగాహన కల్పిస్తూ హెల్ప్ లైన్ నెంబర్లు అయిన చైల్డ్ హెల్ప్ లైన్ (1098), విమెన్ హెల్ప్ లైన్ (181) మరియు ఎమర్జన్సీ హెల్ప్ లైన్ 112,1972 నెంబర్లపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చిన్న వయస్సులో స్వీయరక్షణ చైతన్యం పెంపొందించుకోవటం అవసరం అని అన్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా స్పందించి కలెక్టర్ వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఇలాంటి కార్యక్రమాలు పిల్లలలో చైతన్యం పెంపొందించడానికి, భద్రతా వాతావరణం ఏర్పరచడానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.యస్. పిడి పి.శారద, నోడల్ ఆఫీసర్ ఇ. తులసి, ఏలూరు సి.డి.పి.ఓ. ఎ. పద్మావతి, డి.సి.పి.ఓ., సి.హెచ్. సూర్య చక్రవేణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పోలీసు, విద్యాశాఖ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె .వెట్రిసెల్వి

**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్**



ఏలూరు,చీఫ్ బ్యూరో ఆగస్టు,30 పల్లె వెలుగు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక శనివారపుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి శనివారం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఆహారాన్ని స్వీకరించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఆహారాన్ని తీసుకునే ముందు చేతులను సబ్బుతో పరిశుభ్రంగా కడగాలని సూచించారు.విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను గ్రహించాలని అందుకు ఏకాగ్రత అవసరం అన్నారు. పాఠ్యాంశాల్లో సందేహాలు ఉంటే వెంటనే నివ ృత్తి చేసుకోవాలి అన్నారు.భవిష్యత్తులో ఏం కావాలను కుంటున్నారని కలెక్టర్ విద్యార్థులను ప్రశ్నించారు. ఇప్పటినుంచే ప్రణాళిక బద్ధంగా చదివి కలను నెరవేర్చుకోవాలన్నారు. వీరి వెంట ఐసిడిఎస్ పిడి పి.శారద ఏలూరు తాహసిల్దార్ గాయత్రి, సిడిపిఓ పద్మావతి తదితరులు ఉన్నార్.



# తాడిపత్రికి వెళ్లనున్న పెద్దారెడ్డి: జేసీ ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

తాడిపత్రి నియోజకవర్గంలో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. వైసీపీ నేత కేతిరెడ్డి పెద్దారెడ్డికి తాడిపత్రిలోకి ప్రవేశించేందుకు సుప్రీంకోర్టు అనుమతి ఇవ్వడంపై టీడీపీ నేత, మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పెద్దారెడ్డి రాకను తాను అడ్డుకోవడం లేదని, ఆయన వల్ల నష్టపోయిన బాధితులే వ్యతిరేకిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పెద్దారెడ్డి అధికారాన్ని అడ్డంపెట్టుకుని అనేక దౌర్జన్యాలకు, అక్రమాలకు పాల్పడ్డారని జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. "మహిళలని కూడా చూడకుండా టీడీపీకి చెందిన మహిళా కౌన్సిలర్లను వెంటాడి మరీ కొట్టిన చరిత్ర పెద్దారెడ్డిది. పోలీసుల అండతో ఎంతోమంది టీడీపీ కార్యకర్తలపై పీడీ యాక్టు కింద అక్రమ కేసులు బనాయించి, జిల్లా నుంచి బహిష్కరించారు" అని ఆయన విమర్శించారు. గతంలో టీడీపీ నేత పొట్టి రవికి రాష్ట్రపతి నుంచి అనుమతి ఉన్నప్పటికీ తాడిపత్రిలోకి అడుగుపెట్టనివ్వలేదని జేసీ గుర్తుచేశారు. తాడిపత్రిలో రాజకీయాలు చేసే నైతిక అర్హత పెద్దారెడ్డి కుటుంబానికి లేదని ఆయన అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో వేగం పెంచాలి.





**- ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు ప్రకారమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి.**

**- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వెంటనే నిర్మాణం ప్రారంభించాలి.**

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారమే లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. శనివారం వెంకట పూర్ మండలం లోని లక్ష్మి దేవి పేట గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారమే నిర్మించుకుంటేనే 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయంకు అర్హులు అవుతారని తెలిపారు. నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. గ్రామం లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరి అయి నిర్మాణ పనులు ప్రారంభించనీ లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ వెంటనే నిర్మాణం ప్రారంభించాలనీ సూచించారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రోత్సహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణపు పనులు పూర్తి చేయడంలో జిల్లాను అగ్రగామి గా ఉంచాలని కోరారు. ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని లబ్ధిదారులకు తెలియ జేయా లన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం అడవి రంగ పూర్ ఎర్రకుంట చెరువు మత్తడి క్రింద నున్న రోడ్డు కాజువే భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహానికి తెగి పోయి నందునతాత్కాలిక మరమ్మతు లను కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, డి ఈ రవీందర్ రెడ్డి, ఎంపి డి ఓ రాజు, పంచాయితి కార్యదర్శులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుడు...శిశుపాలుడి కథలో దాగి ఉన్న రహస్యం ఏమిటి!

మంత్రాలయం ఆగష్టు 30 పల్లె వెలుగు (ప్రతినిధి)

పురాణాల్లో ఎన్నో కథలు ఉన్నాయి ఒక్కో కథలోను ఎన్నో నీతి పాఠాలున్నాయి. మహాభారతంలో ఒక ముఖ్యమైన కథ శ్రీకృష?డు శిశుపాలుడుది. శ్రీకృష?డికి మేనత్త కుమారుడు శిశుపాలుడు కానీ అతనికి శ్రీకృష?డు అంటే విపరీతమైన ద్వేషం. శిశుపాలుడు శ్రీకృష?డిని నిరంతనం అవమానించేవాడు. శ్రీకృష?డు అతన్ని 100 తప్పుడు వరకు క్షమిస్తానని ఆతర్వాతే ఆతప్పులకు దండనగా వధిస్తాను అని చెప్పడం జరిగింది. అయితే ఈకథలో దాగి ఉన్న లోతైన రహస్యం ఏమిటి అనేది మనం ఇప్పుడు చూద్దాం. మహాభారతంలో శ్రీకృష?డు శిశు పాలుడు కథ కేవలం శత్రుత్వం కాదు, గత జన్మల కర్మ సంబంధం. శిశుపాలుడు చేదిరాజు, కృష?డి బంధువైనప్పటికీ ఆయనను తీవ్రంగా అవమానించేవాడు. ఈకథ భాగవత పురాణం మహాభారతంలో వివరించ బడింది. శిశుపాలుడు గత జన్మలో విష?వు ద్వార పాలకుడైన జయవిజయంలో ఒకడు. సనత్ కుమారుల శాపం వల్ల మానవ జన్మలో శిశుపాలుడుగా జన్మిస్తాడు. శిశుపాలుడు పుట్టినప్పుడు నాలుగు చేతులతో జన్మిస్తాడు ఆవికృత రూపాన్ని చూసి అందరూ భయపడతారు అప్పుడే ఆకాశవాణి ఎవరైతే ఈబాలుని ఎత్తుకున్నప్పుడు మాములు రూపానికి వస్తాడో అతని చేతిలోనే ఇతను వధించబడతాడు అని అదేఇతని వరంశాపం అని పలుకుతుంది. ఒకరోజు శ్రీకృష?డు బలరాముడు తన మేనత్త ఇంటికి వస్తారు ఉయ్యాల్లో ఉన్న శిశుపాలుని శ్రీకృష?డి ఎత్తుకుంటాడు వెంటనే అతను నాలుగు చేతులు పోయి సాధారణ రూపానికి వస్తాడు వెంటనే ఆయన మేనత్తకు అర్థమవు తుంది వెంటనే శ్రీకృష?ని పాదాలపై పడి నాకుమారుడు నీ చేతిలోనే మరణిస్తాడు నాకు ఒక వరం ఇవ్వు అని అడుగుతుంది. నాకుమారుడు పెద్దవాడై మంచివాడైనా లేదా చెడ్డవాడైనా నిన్నుదూషించినా నీమీద శత్రుత్వాన్ని పెంచు కున్న 100 తప్పుల వరకు అతని క్షమించు అని వేడుకుంటుంది. శ్రీకృష?డు అలాగే అని ఆమెకు వరం ఇస్తాడు. 100 తప్పుల తర్వాత మాత్రం కచ్చితంగా వధిస్తాను అని శ్రీకృష?డు తెలుపుతాడు. అలా అత్తకి ఇచ్చిన మాట కోసం శ్రీకృష?డు శిశుపాలుని వంద తప్పుల వరకు క్షమించు కుంటూ వస్తాడు. అయినా వినకుండా రాజసూయగంలో శ్రీకృష?డికి అగ్రతాంబూలం అందుతుందనిఅది భరించలేక శ్రీకృష?ని దూషిస్తూనే ఉంటాడు వెంటనే శ్రీకృష?డు శిశుపాలుడికి 101 తప్పులు చేశావు అని చెప్పి తన సుదర్శన చక్రంతో వధిస్తాడు. ఇలా



శిశుపాలుడు మరణిస్తాడు. ఈసంఘటన కేవలం శిక్షకాదు శిశుపాలుడి ఆత్మకు మోక్షం ప్రసాదించే దైవికచర్య. భాగవతంలో శిశుపాలుడు మరణించిన అప్పుడు ఆయన ఆత్మ కాంతివంతంగా శ్రీకృష?నిలో లీనమైనట్లు చెప్పబడుతుంది. ఈకథ కర్మ క్షేమ మోక్ష యొక్క ఆధ్యాత్మిక సందేశాన్నిస్తుంది. శిశుపాలుడు శత్రుత్వం కృష?డిపై ద్వేషం నుంచి వచ్చినప్పటికీ అది ఆయన నిరంతరం స్మరించేలా చేసింది. ఎప్పుడు శ్రీకృష?డుని అవమానించడం కోసం ఆయన పేరుని తలుస్తూనే శక్తిని మనకు అర్థమయ్యేలా చెబుతున్నాయి.

# భారతదేశంలో బౌద్ధమత క్షీణతకు కారణం.



**-అవినీతి క్రమశిక్షణ లోపించడమే.**

మంత్రాలయం ఆగష్టు30 పల్లె వెలుగు (ప్రతినిధి)

బౌద్ధుల సంఖ్య తగ్గిపోవడంబీ ముఖ్యంగా రాజులమద్దతు తగ్గిపోవడం, మరియు బౌద్ధ మతబోధనలు సాధారణ ప్రజల జీవితాలకు సులభంగా అర్ధం కానివిధంగా మారడం వంటివి ముఖ్యమైనవి. **బౌద్ధమతం క్షీణతకు దారితీసిన అంశాలు:** హిందూమత పునరుద్ధరణ : ఆది శంకరాచార్యులు వంటి మత పండితులు వేదాంతాన్ని ప్రచారం చేసి హిందూమతాన్ని పునరుద్ధరింపజేయడం. బౌద్ధమతంలో భగవంతుని ఉనికి గురించి స్పష్టత లేకపోవడం, ఆత్మ సిద్ధాంతాన్ని తిరస్కరించడం హిందూ మతాన్ని మళ్లీ ఆకర్షణీయంగా చేసింది. వేద విద్యా పునరుద్ధరణ : బౌద్ధమతం వేదాలను తిరస్కరించింది. కానీ తరువాతి కాలంలో వేదాలు తిరిగి ప్రాచుర్యం పొందాయి. వేదాంత, భక్తి ఉద్యమాలు ప్రజలను ఆకర్షించాయి, ఇదిబౌద్ధమతానికి పోటీగా మారింది. సాధారణ ప్రజలకు అర్థం కాకపోవడం:బౌద్ధమత బోధనలు, ముఖ్యంగా మహాయాన సంప్రదాయంలో, సాధారణ ప్రజలకు అర్థం చేసుకోవడం కష్టమైంది. కొన్నిసార్లు, అవిహిందూ మతంలో విలీనం చేయ బడ్డాయి. విదేశీదాడులు మరియు ఆక్రమణలు : హూణులు, కుషానులు, ముస్లింలు వంటి విదేశీ దాడుల వల్ల బౌద్ధ విహారాలు ధ్వంసమయ్యాయి. నలందా, విక్రమశీలా వంటి విశ్వ విద్యాలయాలు నాశనం అయ్యాయి, ఇది బౌద్ధవిద్యా వ్యవస్థకు పెద్ద దెబ్బ.

**బౌద్ధమతంలో విభజనలు :** హీనయాన,మహాయాన వంటి శాఖలుగా విభజించడంతో అంతర్గత సంఘర్షణలు ఏర్పడ్డాయి. ప్రజలకుస్పష్టమైన మార్గదర్శనం లేకపోవడం వల్ల మతం బలహీనపడింది. బౌద్ధ తత్వ ఆచరణ కష్టతరం కావడం : సాధారణ ప్రజలకు బుద్ధుని బోధనలు నాలుగు సత్యాలు, అష్టాంగ మార్గం అర్థం చేసుకోవడం కష్టంగా మారింది. హిందూ మతంలోని పూజా విధానాలు, దేవతల ఆరాధన, కథలు ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా ఉండేవి. రాజాశ్రయం కోల్పోవడం: అశోకుడు, హర్షవర్ధనుడు వంటి రాజులు బౌద్ధమతాన్ని ప్రోత్సహించారు తరువాతి కాలంలో రాజులు హిందూమతానికి ప్రాధాన్యం ఇవ్వడం వల్ల బౌద్ధమతానికి మద్దతు తగ్గింది.బౌద్ధవిహారాల ఆర్థిక బలహీనత : బౌద్ధ విహారాలు రాజాశ్రయం కోల్పోయిన తర్వాత ఆర్థికంగా బలహీనమయ్యాయి. విహారాల నిర్వహణ, విద్యా వ్యవస్థలు క్రమంగా క్షీణించాయి. బౌద్ధ మతం ఖిన్న శాఖలుగా విడిపోవడం, హీనయాన, మహాయాన, వజ్రయాన వంటి శాఖలు ఏర్పడటం వల్ల బౌద్ధమతం ఏకత్వం కోల్పోయింది. ప్రజలకు ఏది అసలు బౌద్ధం అనే సందిగ్ధత కలిగింది. ప్రజల జీవనశైలిలో మార్పులు బౌద్ధమతంలోని వైరాగ్య భావన, సన్యాస జీవితం సామాన్య ప్రజలకు ఆచరణలో కష్టంగా అనిపించింది. హిందూ మతంలో గృహస్థాశ్రమం, పూజా విధానాలు ప్రజల జీవనశైలికి దగ్గరగా ఉండటం వల్ల ప్రజలు దానివైపు మొగ్గు చూపారు. బౌద్ధమతం విదేశాలకు వ్యాప్తి బౌద్ధమతం శ్రీలంక, చైనా, జపాన్, థాయ్ లాండ్ వంటి దేశాలకు విస్తరించడంతో,భారతదేశంలో ప్రజలు దానిని విదేశీ మతంగా భావించడంతో ప్రభావం తగ్గింది. ఈకారణాల సమ్మిళితమే బౌద్ధమతం భారతదేశంలో క్రమంగా క్షీణించడానికి దారితీసింది. అయినప్పటికీ, బుద్ధుని బోధనలు అహింస, సమానత్వం, మానవతా దృక్పథం. ఇవి నేటికీ ప్రపంచవ్యాప్తంగా ప్రభావ వంతంగాకొనసాగుతున్నాయి.

## కొడాలి నానికి ఊరట... నేటితో ముగిసిన బెయిల్ షరతుల గడువు

**మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు దుకాణంపై దాడి కేసు**

**రెండు నెలల పాటు ప్రతి శనివారం పీఎస్ లో సంతకం**

**చేయాలంటూ కండిషనల్ బెయిల్ నేటితో ముగిసిన కొడాలి నాని బెయిల్ కండిషన్**

వైసీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నానికి పెద్ద ఊరట లభించింది. ఓ కేసులో కోర్టు ఆయనకు విధించిన బెయిల్ షరతుల గడువు నేటితో ముగిసింది. దీంతో ఇకపై ఆయన పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సంతకాలు చేయాల్సిన అవసరం లేదు. వివరాల్లోకి వెళితే, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు వస్త్ర దుకాణంపై జరిగిన దాడి కేసుకు సంబంధించి కొడాలి నాని బెయిల్‌పై బయట ఉన్నారు. ఈ కేసులో ఆయనకు బెయిల్ మంజూరు చేసిన న్యాయస్థానం కొన్ని షరతులు విధించింది. ప్రతి మంగళవారం, శనివారం గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో హాజరై సంతకం చేయాలని తొలుత ఆదేశించింది.



అయితే, ఈ షరతులపై కొడాలి నాని హైకోర్టును ఆశ్రయించారు. ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం, షరతులను సవరించింది. వారానికి రెండుసార్లు కాకుండా, కేవలం ప్రతి శనివారం మాత్రమే సంతకం చేస్తే సరిపోతుందని స్పష్టం చేసింది. ఈ నిబంధనను రెండు నెలల పాటు పాటించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు విధించిన ఆ రెండు నెలల గడువు ఈరోజు పూర్తి కావడంతో, కొడాలి నానిపై ఉన్న బెయిల్ షరతులు పూర్తిగా తొలగిపోయినట్లయింది. దీంతో ఆయనకు ఈ కేసులో సంతకాల బాధ్యత నుంచి పూర్తి విముక్తి లభించింది.

## ఒక తల పోతే రెండో తల పొందలేరు నాలాగా...

**హెల్మెట్ ప్రాధాన్యతను చాటి చెప్పడం అభినందనీయం.**




కేసముద్రం, ఆగస్ట్ 30 పల్లె వెలుగు :శనివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సాక్షి గణపతి యూత్ ఆధ్వరంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగాజరిగే కార్యక్రమంలో తహశీల్దార్ వివేక్, ఎస్ఐ మురళీధర్ రాజ్ లు కాంగ్రెస్ మండల నాయకులు తరాల వీరేష్ యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువత అధిక వేగంతో వెళ్లకుండా, హెల్మెట్ ధరించాలని లేకపోతే ఒక తల పోతే రెండో తల తన లాగా పొందలేరంటూ వినాయకుడు చెప్తున్న బ్యానర్ ప్రదర్శించడం పట్ల తహశీల్దార్, ఎస్ఐ లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రభు రాణి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వెలుగోడు పట్టణంలో వినాయక నిమజ్జన వివాదానికి శాంతియుత పరిష్కారం..



పల్లె వెలుగు ఆగస్టు 30 వెలుగోడు:వెలుగోడు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేశ్ నిమజ్జన సమయంలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో డీఐజీ కోయ ప్రవీణ్ కుమార్ స్వయంగా విచారణ చేసి సమస్యను శాంతియుతంగా పరిష్కరించారు. డీఐజీ మాట్లాడుతూ, నిన్న రాత్రి నిమజ్జన కార్యక్రమంలో ఒక చిన్న సమస్య తలెత్తిందని, దానిపై అన్ని వర్గాలు మాట్లాడుకొనీ సామరస్యపూర్వక నిర?యానికి వచ్చారని అసంపూర్ణంగా మిగిలిపోయిన విగ్రహ నిమజ్జనానికి అనుమతి ఇవ్వడంతో పాటు, పూర్తి చేయడానికి అవకాశం కల్పించారని తెలిపారు. పెద్దల సలహాతో నిర?యం తీసుకుని, విగ్రహం ఏర్పాటు చేసి పూర్తి నిమజ్జనం నిర్వహించడంతో వివాదం పూర్తిగా ముగిసిందని డీఐజీ స్పష్టం చేశారు. చిన్న సమన్వయ లోపం వల్ల జరిగిన ఈ పొరపాటు ఎటువంటి పెద్ద సమస్య కాదని ఆయన తెలిపారు.

## తెలంగాణ సీఎం సహాయనిధికి రూ. 50 లక్షల విరాళం ప్రకటించిన బాలకృష్ణ

**కామారెడ్డి సహా తెలంగాణలో భారీ వర్షాలు, వరదలు**

**బాధితుల సహాయార్థం విరాళం ప్రకటించిన బాలకృష్ణ**

**ఉడుతాభక్తి సాయం చేస్తున్నట్లు వెల్లడి**




హిందూపురం శాసనసభ్యుడు, ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష? మానవత్వం చాటుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కామారెడ్డిలో వరద బాధితులను ఆదుకునేందుకు ఆయన ముందుకొచ్చారు. కామారెడ్డితో పాటు తెలంగాణలో వరద బాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 50 లక్షల విరాళం ప్రకటించారు. ఇది తన ఉడుతాభక్తి సహాయంగా ఆయన పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా తెలంగాణలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ముఖ్యంగా కామారెడ్డి జిల్లా అతలాకుతలమైంది. వాగులు, వంకలు ఏకమై, చెరువులు నిండి పట్టణాలు, గ్రామాలపైకి వరద పోటెత్తింది.

## ఉగ్రవాదానికి క్రిప్టో కరెన్సీ ఉపయోగిస్తున్న పాకిస్థాన్... దర్యాప్తులో విస్తుపోయే నిజాలు!

**జమ్ముకశ్మీర్‌లో క్రిప్టోకరెన్సీ ద్వారా ఉగ్ర నిధుల బదిలీ**

**రాష్ట్ర దర్యాప్తు సంస్థ (ఎస్ఐఏ) దాడుల్లో బయటపడిన నెట్‌వర్క్**

**హవాలా స్థానంలో అజ్ఞాతంగా నిధులు పంపుతున్న పాకిస్థాన్**

**అధికారికంగానే క్రిప్టో కౌన్సిల్ ఏర్పాటు చేసిన పాక్ ప్రభుత్వం**

**టెర్రర్ ఫండింగ్‌కు కొత్త టెక్నాలజీ.. భారత ఏజెన్సీలకు పెనుసవాల్**

జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూర్చేందుకు పాకిస్థాన్ సరికొత్త, అత్యంత ప్రమాదకరమైన మార్గాన్ని ఎంచుకుంది. ఇప్పటివరకు హవాలా, నార్కోటిక్స్, నకిలీ కరెన్సీ వంటి పాత పద్ధతులపై ఆధారపడిన పాక్, ఇప్పుడు వాటిని పక్కనపెట్టి క్రిప్టోకరెన్సీ ద్వారా గుట్టుచప్పుడు కాకుండా నిధులు పంపుతున్నట్లు వెలుగులోకి వచ్చింది. గత నెలలో జమ్ముకశ్మీర్ రాష్ట్ర దర్యాప్తు సంస్థ (ఎస్ఐఏ) జరిపిన దాడుల్లో ఈ డిజిటల్ కుట్ర బట్టబయలైంది. దేశంలో ఉగ్రవాదానికి క్రిప్టో నిధులు అందుతున్నట్లు నిర్ధారణ కావడం ఇదే మొదటిసారి.గత నెలలో ఎస్ఐఏ నిర్వహించిన సోదాల్లో కీలకమైన ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దర్యాప్తులో, సరిహద్దుల నుంచి కశ్మీర్‌లోని ఉగ్రవాదులకు క్రిప్టోకరెన్సీ రూపంలో నిధులు అందుతున్నట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి. “దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడటంలో మా నిబద్ధతకు ఈ సోదాలే నిదర్శనం” అని ఎస్ఐఏ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.సాధారణంగా హవాలా వంటి మార్గాల్లో నిధులు పంపినప్పుడు, దర్యాప్తు సంస్థలకు ఏదో ఒక దశలో నిధుల జాడ (మనీ ట్రయల్) దొరికేది. ఈ ఆధారాలతోనే గతంలో అనేక ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్‌కు సంబంధం ఉందని భారత ఏజెన్సీలు నిరూపించగలిగాయి. కశ్మీర్‌లో వేర్పాటువాదుల వెన్ను విరవడంలో వారి నిధుల మార్గాలను అడ్డుకోవడం కీలక పాత్ర పోషించింది.అయితే క్రిప్టో లావాదేవీలు చాలావరకు అజ్ఞాతంగా జరుగుతాయి. పంపినవారు, అందుకున్నవారి వివరాలు సులభంగా గుర్తించలేం. దీంతో దర్యాప్తు సంస్థలకు నిధుల మూలాలను కనిపెట్టడం పెనుసవాల్‌గా మారింది. ఈ ఏడాది మార్చి 2025లో పాకిస్థాన్ ప్రభుత్వం అధికారికంగా “పాకిస్థాన్ క్రిప్టో కౌన్సిల్” ఏర్పాటు చేయడం గమనార్హం.అంతేకాకుండా, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుటుంబంతో సంబంధాలున్న “వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్” అనే క్రిప్టో సంస్థతో ఒప్పందం కూడా కుదుర్చుకుంది. పెట్టుబడులను ఆకర్షించేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు పాకిస్థాన్ బాహ్య ప్రపంచానికి చెబుతున్నప్పటికీ, దీని వెనుక ఉగ్ర నిధులను సులభతరం చేసే కుట్ర దాగి ఉందని భారత ఏజెన్సీలు అనుమానిస్తున్నాయి.ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, సామాజిక మాధ్యమాలు, వర్చువల్ ఆస్తులను దుర్వినియోగం చేస్తున్నారని ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) కూడా తన నివేదికలో హెచ్చరించింది. 2019లో హమాస్ ఉగ్రవాద సంస్థ తొలిసారిగా క్రిప్టో ద్వారా విరాళాలు సేకరించడం మొదలుపెట్టింది. గత ఏడాది జరిగిన రామేశ్వరం కేఫ్ పేలుడు (2024), పుల్వామా దాడి (2019) వంటి కేసుల దర్యాప్తులోనూ ఉగ్రవాదులు క్రిప్టో వ్యాలెట్లు, చైనీస్ యాప్‌లు, డార్క్‌నెట్‌ను వాడుతున్నట్లు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) గుర్తించింది.

# వినాయకుడి నుండి మనం నేర్చుకోవాల్సిన 9 గుణాలు

**1. పెద్ద తల:** జ్ఞానాన్ని విస్తరించడం

వినాయకుడి పెద్ద తల జ్ఞానాన్ని, అవగాహనను, మరియు ఆలోచనా శక్తిని సూచిస్తుంది. ఇది మనం విషయాలను లోతుగా అర్థం చేసుకోవాలని, నిరంతరం నేర్చుకుంటూ ఉండాలని సూచిస్తుంది.

**2. చిన్న కళ్లు:** నిశిత పరిశీలన

ఆయన చిన్న కళ్ళు మనం విషయాలను నిశితంగా, ఏకాగ్రతతో పరిశీలించాలని సూచిస్తాయి. ఇది మనకు ఏ పని చేసినా, దాన్ని పూర్తి శ్రద్ధతో చేయాలని గుర్తు చేస్తుంది.

**3. పెద్ద చెవులు:** మంచి వినే శక్తి

వినాయకుడి పెద్ద చెవులు ఇతరులు చెప్పేది శ్రద్ధగా వినడాన్ని సూచిస్తాయి. ఇది మనం మంచి శ్రోతగా ఉండాలని, ఇతరుల అభిప్రాయాలను గౌరవించాలని తెలియజేస్తుంది.

**4. చిన్న నోరు**: తక్కువగా మాట్లాడటం

ఆయన చిన్న నోరు తక్కువగా, అవసరమైనంత మాత్రమే మాట్లాడాలని సూచిస్తుంది. ఇది మనకు అనవసరమైన మాటలు తగ్గించి, ఆలోచించి మాట్లాడటం నేర్పిస్తుంది.

**5. తొండం:** అనుకూలత, సామర్థ్యం

వినాయకుడి తొండం బలం, అనుకూలతను సూచిస్తుంది. ఇది మనం ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని, కష్టాలకు భయపడకూడదని చెబుతుంది.

**6. దంతం:** త్యాగం :ఆయన విరిగిన దంతం మనలోని కొన్ని చెడు గుణాలను త్యాగం చేయడాన్ని సూచిస్తుంది. మంచి కోసం, సమాజం కోసం మనం కొన్ని కష్టాలను భరించడానికి సిద్ధంగా ఉండాలని ఇది మనకు నేర్పుతుంది.

**7. పాశం**: ప్రపంచాన్ని బంధించడం

వినాయకుడి చేతిలో ఉండే పాశం, కోరికలను, అహంకారాన్ని అదుపులో ఉంచుకోవాలని సూచిస్తుంది. మనం మనలోని చెడు ఆలోచనలను నియంత్రించుకోవాలి.

**8. అంకుశం:** మనస్సును నియంత్రించడం

అంకుశం మన మనస్సును సరైన మార్గంలో నడిపించడానికి సహాయపడుతుంది. ఇది మనల్ని చెడు మార్గాల నుంచి తప్పించి, మంచి దారిలో నడిపించగలదు.

**9. ఎలుక:** కోరికలను అదుపు చేసుకోవడం

వినాయకుడి వాహనమైన ఎలుక, కోరికలను అదుపులో ఉంచుకోవడం మనకు నేర్పుతుంది. మన కోరికలు మనల్ని అదుపు చేయకుండా, మనం వాటిని అదుపు చేయాలి. ఈ గుణాలు కేవలం వినాయకుడి రూపంలోనే కాకుండా, మనం జీవితంలో విజయం సాధించడానికి అవసరమైన ముఖ్యమైన లక్షణాలను సూచిస్తాయి. వీటిని అనుసరిస్తే, మనం మంచి మనుషులుగా మారవచ్చు.

పెరుమాళ్ళ వెంకట సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)



# సభలో అంతరాయం కలిగించడంపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వ్యాఖ్యలు

పార్లమెంటులో తరచూ అంతరాయం కలిగిస్తే ప్రభుత్వానికి నష్టమేమీ ఉండదని, సభ్యులకే నష్టం వాటిల్లుతుందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు. సభలో జరిగే చర్చల్లో పాల్గొనేలా ఆయా పార్టీల ఎంపీలు తమ నాయకులపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. గొడవలు, అంతరాయాలకు పాల్పడితే చివరకి పార్లమెంటు సభ్యులకే నష్టం వాటిల్లుతుందని అన్నారు. సభకు అంతరాయం కలిగించాలని ఆదేశాలను ఎంపీలు అడ్డుకోవాలని సూచించారు. 'ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంలో పార్లమెంటరీ వ్యవస్థ' అనే అంశంపై కరా?టక హైకోర్టు న్యాయవాదులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సభలో గందరగోళం స ృష్టించడం తప్ప చర్చల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపని నేతలపై ఒత్తిడి తేవాలని అన్నారు. సభలో అంతరాయం కలిగిస్తే ప్రభుత్వానికి నష్టం లేదని, సభ్యులకే నష్టమని ఆయన స్పష్టం చేశారు. అవసరమైనప్పుడు ప్రభుత్వం బిల్లులను ప్రవేశపెడుతుందని తెలిపారు. ఇటీవల ముగిసిన వర్షాకాల సమావేశాలపై మాట్లాడుతూ, చర్చల్లో పాల్గొనాలని విపక్ష పార్టీలకు అనేకసార్లు విజ్ఞప్తి చేశామని గుర్తు చేశారు. సభా కార్యకలాపాలకు సంబంధించి ప్రతిరోజు ఉదయమే జాబితా సిద్ధమవుతుందని ఆయన అన్నారు. ఏయే అంశాలపై, ఎంతసేపు చర్చించాలనే విషయాలను ముందుగానే నిర?యిస్తారని తెలిపారు. కానీ నేతల సూచనల మేరకు ఆయా విపక్ష పార్టీ సభ్యులు సభలో వ్యవహరిస్తారని తెలిపారు.

## ఆఫ్ఘన్‌క్రికెటర్ రషీద్ ఖాన్ కుటుంబంలో తీవ్ర విషాదం... ఓదార్చిన పాక్ ఆటగాళ్లు

క్రికెట్ మైదానంలో ప్రత్యర్థులుగా తలపడినా, క్రీడాకారుల మధ్య ఉండే మానవతా సంబంధాలకు షార్జాలో జరిగిన ఓ సంఘటన నిదర్శనంగా నిలిచింది. ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ జట్టు కెప్టెన్ రషీద్ ఖాన్ కుటుంబంలో విషాదం నెలకొన్న నేపథ్యంలో, పాకిస్థాన్ క్రికెట్ జట్టు సభ్యులు అతడిని వ్యక్తిగతంగా కలిసి పరామర్శించి తమ గొప్ప మనసును చాటుకున్నారు.గత వారం అనారోగ్యం కారణంగా రషీద్ ఖాన్ అన్నయ్య హాజీ అబ్దుల్ హలీం షిన్వారీ కన్నుమూశారు. తీవ్రమైన కుటుంబ విషాదంలో ఉన్నప్పటికీ రషీద్ ఖాన్, షార్జా వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన టీ20 త్రైపాక్షిక సిరీస్‌లో తొలి మ్యాచ్ ఆడేందుకు మైదానంలోకి అడుగుపెట్టాడు. ఈ మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్ 39 పరుగుల తేడాతో ఓడిపోయినప్పటికీ, రషీద్ కేవలం 16 బంతుల్లో 39 పరుగులు చేసి తన పోరాటపటిమను ప్రదర్శించాడు.మ్యాచ్ ముగిసిన అనంతరం పాకిస్థాన్ ఆటగాళ్లు షాహీన్ షా అఫ్రిది, ఫఖర్ జమాన్, సాహిబ్జాదా ఫర్హాన్ తదితరులు ఆఫ్ఘనిస్థాన్ డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లారు. అక్కడ రషీద్ ఖాన్‌ను కలిసి, ఆయన సోదరుడి మ ృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అతడి అన్నయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేశారు. ఈ భావోద్వేగ క్షణాలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, క్రీడాభిమానులు పాకిస్థాన్ జట్టు క్రీడాస్ఫూర్తిని ప్రశంసిస్తున్నారు. ఈ విషయంపై ఆఫ్ఘన్ ఓపెనర్ ఇబ్రహీం జాద్రాన్ స్పందిస్తూ, "కుటుంబంలో అన్నయ్య తండ్రితో సమానం. రషీద్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి" అని తెలిపారు. మాజీ కెప్టెన్ అస్ఘర్ ఆఫ్ఘన్ కూడా రషీద్ కుటుంబానికి దేవుడు ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసియా కప్ 2025 సన్నాహాల్లో భాగంగా ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్, యూఏఈల మధ్య ఈ త్రైపాక్షిక సిరీస్ జరుగుతోంది. ఈ సంఘటన ఆటలో గెలుపోటములకు అతీతంగా క్రీడాకారుల మధ్య ఉన్న ఐక్యతను, మానవత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది.

# విధి విసిరే చివరి అస్త్రం అంటే..?

మంత్రాలయం పల్లె వెలుగు (ప్రతినిధి) జీవితంలో ఎదుర్కొనే చివరి, అత్యంత మనస్సు నెమ్మదిగా క్షీణించడం అనేది ఒక సార్వత్రిక సత్యం. దీన్ని ఎవరూ ఆపలేరు, తప్పించుకోలేరు. అందుకే దీన్ని "విధి విసిరే చివరి అస్త్రం"గా చిత్రిస్తారు ఇది అనివార్యమైనది.

**వ ృద్ధాప్యం యొక్క ప్రభావాలు :** శారీరక ప్రభావాలు : శక్తి క్షీణత : శరీరంలో శక్తి తగ్గుతుంది. సామాన్య పనులు చేయడంలో కూడా అలసట ఏర్పడుతుంది. ఇంద్రియాల తీవ్రతలో తగ్గుదల : ద ృష్టి మందగించడం, వినికిడి తగ్గడం, రుచి, వాసన మరియు స్పర్శల్లో కూడా మార్పు వస్తుంది.

ఎముకల బలహీనత : ఎముకలు పెళుసుగా మారి, సులభంగా విరిగిపోయే ప్రమాదం ఉంటుంది. కీళ్ళ నొప్పులు సామాన్యం. రోగనిరోధక శక్తి తగ్గడం : శరీరం రోగాలతో పోరాడే సామర్థ్యం తగ్గుతుంది, అందువల్ల సన్నిపాతాలు ఎక్కువగా వస్తాయి.

**జీర్ణక్రియ మందగించడం :** జీర్ణక్రియ నెమ్మదిగా పనిచేస్తుంది, నిద్ర ధర్మాలు మారతాయి. మానసిక మరియు అభిజ్ఞా ప్రభావాలు : జ్ఞాపకశక్తిలో మార్పు : సల్ప కాలంలో జరిగిన సంఘటనలు, పేర్లు మరచిపోవడం ప్రారంభమవుతుంది. అయితే, పాత జ్ఞాపకాలు స్పష్టంగా నిలిచి ఉండవచ్చు. నేర్చుకోవడంలో ఇబ్బంది : కొత్త విషయాలు నేర్చుకోవడం, అర్థం చేసుకోవడం కష్టతరమవుతుంది. నిర?యాలు తీసుకోవడంలో సవాళ్లు : సంక్లిష్టమైన నిర?యాలు తీసుకోవడంలో కష్టమౌతుంది. కొందరికి డిమెన్షియా లాంటి తీవ్రమైన సమస్యలు ఎదుర అవుతాయి. భావోద్వేగ మార్పులు : కొందరు ఎక్కువ భావోద్వేగాలతో ప్రతిస్పందించ వచ్చు, మరికొందరు భావశూన్యతకు గురవుతారు. సామాజిక మరియు భావనాత్మక ప్రభావం .సామాజికంగా ఏకాకి కావడం : పని నుండి నిష్క్రమణ, స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు దూరం అవడం వల్ల ఏకాంతం ఏర్పడుతుంది. గుర్తింపు సంక్షోభం : తమ జీవితాంతం చేసిన పని, పదవి లేకపోవడం వల్ల "నేను ఎవరు?" అనే భావన కలుగవచ్చు.

**ఆధారపడటం :** ఇతరులపై %--% బంధువులు లేదా సంరక్షకులపై %--% శారీరకంగా మరియు భావనాత్మకంగా ఆధారపడటం ప్రారంభమవుతుంది. ఇది స్వాతంత్ర్యాన్ని కోల్పోయినట్లు భావించడానికి దారి తీస్తుంది.

**మరణ భయం :**

జీవితం చివరి దశలో ఉన్నట్లు తెలిసి, మరణం గురించి ఆలోచించడం, భయపడడం సహజం.

ఆధ్యాత్మికతలో పెరుగుదల : చాలా మంది వ ృద్ధులు జీవిత అర్థాన్ని వెతుక్కుంటూ ఆధ్యాత్మికత వైపు మళ్ళుతారు.

ముగింపు : విధి విసిరే చివరి అస్త్రం వ ృద్ధాప్యం" అనేది జీవిత చక్రంలోని అనివార్యమైన, కఠినమైన సత్యాన్ని సూచిస్తుంది. అయితే, ఇది పూర్తిగా నిరుత్సాహ పరిచే దశ కాదని గమనించాలి.

వ ృద్ధాప్యం అనేది జీవితంలోని మరొక అధ్యాయం, తుది కాదు. ఈ దశలో జ్ఞానం, అనుభవం, ఓర్పు మరియు జీవితాన్ని చూసే ద ృష్టికోణంలో గొప్పతనం ఉంటుంది. సరైన ఆరోగ్య సంరక్షణ, కుటుంబ మద్దతు మరియు సకరాత్మక ద ృక్పథంతో, వ ృద్ధాప్యాన్ని గౌరవంగా మరియు సంతోషంగా ఎదుర్కోవచ్చు. ఇది ఒక సవాలు కావచ్చు, కానీ జీవితానికి అర్థాన్ని మరియు లక్ష్యాన్ని అందించే ఒక అవసరమైన ప్రయాణంలోని భాగం

## పవన్ కల్యాణ్ ను కలిసిన ఆసియా కప్ టీమిండియా మేనేజర్

### ఆసియా కప్‌కు టీమిండియా మేనేజర్‌గా ప్రశాంత్ నియామకం

### విశాఖలో పవన్ ను కలిసిన ప్రశాంత్

### భీమవరం జనసేన ఎమ్మెల్యే అంజిబాబు కుమారుడే ప్రశాంత్



ఆసియా కప్ టీ20 టోర్నమెంట్‌కు భారత క్రికెట్ జట్టు మేనేజర్‌గా నియమితులైన పీవీఆర్ ప్రశాంత్‌ను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుతం విశాఖపట్నంలో పర్యటిస్తున్న పవన్‌ను ప్రశాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా, తెలుగు వ్యక్తికి ఇంతటి కీలక బాధ్యత దక్కడం పట్ల పవన్ కల్యాణ్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ప్రశాంత్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.సెప్టెంబర్ 9వ తేదీ నుంచి దుబాయ్, అబుదాబి వేదికలుగా ఆసియా కప్ పోటీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. భీమవరం జనసేన ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ అయిన పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కుమారుడే ప్రశాంత్ కావడం విశేషం. అంతేకాకుండా, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు ప్రశాంత్ అల్లుడు కూడా. గతంలో ప్రశాంత్ క్రీడా రంగంలో పలు బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా తరపున క్రికెటర్‌గా ప్రాతినిధ్యం వహించడంతో పాటు ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) ఉపాధ్యక్షుడిగా కూడా పనిచేశారు. ఇప్పుడు జాతీయ జట్టుకు మేనేజర్‌గా ఎంపికవడం ద్వారా ఆయన తన కెరీర్‌లో మరో మైలురాయిని చేరుకున్నారు.

## ముంబైకి రిలయన్స్ డబుల్ గిఫ్ట్: రెండు భారీ ప్రాజెక్టులు ప్రకటించిన నీతా అంబానీ

### ముంబైలో 2000 పడకల మెడికల్ సిటీ, భారీ కోస్టల్ గార్డెన్

### రిలయన్స్ ఏజీఎంలో నీతా అంబానీ కీలక ప్రకటనలు

### ఆరోగ్యం, పర్యావరణంపై రిలయన్స్ ఫౌండేషన్ దృష్టి



రిలయన్స్ ఇండస్ట్రీస్ 48వ వార్షిక సర్వసభ్య సమావేశం (%గా+వీ%) వేదికగా రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీ రెండు భారీ ప్రాజెక్టులను ప్రకటించారు. ముంబై నగరంలో ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఈ ప్రణాళికలను ఆవిష్కరించారు. అత్యాధునిక వసతులతో 2,000 పడకల మెడికల్ సిటీని, నగరానికి స్వచ్ఛమైన గాలిని అందించేలా 130 ఎకరాల కోస్టల్ గార్డెన్‌ను అభివ ృద్ధి చేయనున్నట్లు ఆమె వెల్లడించారు.రిలయన్స్ లాభాపేక్ష రహిత విభాగమైన రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ మెడికల్ సిటీని నిర్మించనున్నారు. ఏజీఎంలో నీతా అంబానీ మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్ భారత వైద్య రంగంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. ఏఐ (%గా×%) ఆధారిత డయాగ్నోస్టిక్స్, అత్యాధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచ స్థాయి సేవలు అందిస్తామని చెప్పారు. భారత్‌తో పాటు విదేశాల నుంచి కూడా అగ్రశ్రేణి వైద్య నిపుణులను ఈ ఆసుపత్రికి తీసుకురానున్నట్లు ఆమె వివరించారు. ఈ మెడికల్ సిటీలో ఒక మెడికల్ కాలేజీని కూడా ఏర్పాటు చేసి, భవిష్యత్ వైద్యులను తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు.వైద్య రంగంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా రిలయన్స్ ఫౌండేషన్ ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా ముంబై తీరం వెంబడి 130 ఎకరాల విస్తీర?ంలో భారీ పచ్చదనాన్ని అభివ ృద్ధి చేయనున్నారు. ఈ 'కోస్టల్ రోడ్ గార్డెన్' నగరంలో కాలుష్యాన్ని తగ్గించి, గాలి నాణ్యతను మెరుగుపరచడానికి దోహదపడుతుంది. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు ఇందులో ఒక ప్రొమెనేడ్ (విహార ప్రదేశం) కూడా నిర్మిస్తారు. ఒకేసారి వైద్య, పర్యావరణ రంగాలపై ద ృష్టి సారించడం ద్వారా ముంబై వాసుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే తమ లక్ష్యమని రిలయన్స్ ఫౌండేషన్ స్పష్టం చేసింది. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయితే ముంబై నగర స్వరూపంలో గణనీయమైన మార్పులు రానున్నాయి.

## అసెంబ్లీకి రాకపోతే తప్పు ఒప్పుకున్నట్టే: కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ఫైర్



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై రేపటి నుంచి శాసనసభలో చర్చ జరగనుందని, ఈ చర్చకు కేసీఆర్ తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ సభకు రాకపోతే కాళేశ్వరం విషయంలో జరిగిన తప్పును స్వయంగా అంగీకరించినట్లే అవుతుందని అన్నారు.కాళేశ్వరం అంశంలో తప్పు జరిగింది కాబట్టే కేసీఆర్ భయపడుతున్నారని కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. ఆ భయంతోనే ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారని ఆరోపించారు. "అసెంబ్లీకి రావాల్సిందే.. తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే" అని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ సభకు వచ్చి చర్చలో పాల్గొని, ప్రభుత్వ ఆరోపణలకు జవాబివ్వాలని సవాల్ విసిరారు. మరోవైపు, తెలంగాణ శాసనసభ సమావేశాల్లో భాగంగా దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మ ృతి పట్ల సంతాప తీర్మానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారు. ఈ సందరరేగా, గోపీనాథ్ విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుగ్గా ఉండేవారని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా, శాసనమండలిలో మాజీ ఎమ్మెల్సీలు రత్నాకర్, రంగారెడ్డి మ ృతి పట్ల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టి నివాళు లర్పించారు.

## ఉక్రెయిన్‌లో దారుణం.. పార్లమెంట్ మాజీ స్పీకర్ కాల్చివేత

### ఉక్రెయిన్‌లో పార్లమెంట్ మాజీ స్పీకర్ ఆండ్రీ పరుబియ్ దారుణ హత్య

### పశ్చిమ నగరమైన లీవ్‌లో కాల్పుల ఘటన

### సంఘటనా స్థలంలోనే కుప్పకూలిన 54 ఏళ్ల పరుబియ్

### దీనిని 'భయంకరమైన హత్య'గా ఖండించిన అధ్యక్షుడు జెలెన్‌స్కీ

### ఘటనపై పూర్తిస్థాయి విచారణకు ప్రభుత్వం ఆదేశం

ఉక్రెయిన్‌లో తీవ్ర కలకలం చోటుచేసుకుంది. దేశ పార్లమెంట్ మాజీ స్పీకర్, సీనియర్ రాజకీయ నాయకుడు ఆండ్రీ పరుబియ్ (54) దారుణ హత్యకు గురయ్యారు. పశ్చిమ ఉక్రెయిన్‌లోని లీవ్ నగరంలో శనివారం గుర్తుతెలియని దుండగులు ఆయనపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన పరుబియ్ అక్కడికక్కడే మరణించినట్లు స్థానిక అధికారులు ధ ృవీకరించారు. ఈ సంఘటనతో దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాలు దిగ్భ్రాంతికి గురయ్యాయి. పరుబియ్ హత్యపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్రంగా స్పందించారు. దీనిని ఒక 'భయంకరమైన హత్య'గా అభివరి?ంచారు. ఈ దారుణ ఘటనపై పూర్తిస్థాయిలో, వేగవంతంగా విచారణ జరపాలని ఆయన అధికారులను ఆదేశించారు. దోషులను కఠినంగా శిక్షిస్తామని జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, లీవ్ నగరంలో పరుబియ్‌ను లక్ష్యంగా చేసుకుని దుండగులు కాల్పులు జరిపారు. బుల్లెట్ గాయాల కారణంగా ఆయన సంఘటనా స్థలంలోనే మరణించారని వెల్లడించారు. 2010వ దశకంలో పార్లమెంట్ స్పీకర్‌గా పనిచేసిన ఆండ్రీ పరుబియ్, దేశంలో సుపరిచితులైన రాజకీయ నేతలలో ఒకరిగా గుర్తింపు పొందారు. ఆయన హత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.




## గుండెపోటు మందులతో కొందరు మహిళలకు ముప్పు: తాజా అధ్యయనంలో సంచలన విషయాలు!

గుండెపోటు చికిత్సలో గత 40 ఏళ్లుగా ప్రామాణికంగా వాడుతున్న 'బీటా-బ్లాకర్' మందులు కొందరు మహిళల్లో మేలు చేయకపోగా, ప్రాణాలకే ముప్పు తెచ్చిపెట్టవచ్చని ఒక తాజా అంతర్జాతీయ అధ్యయనం హెచ్చరించింది. తీవ్రత తక్కువగా ఉండి, గుండె పనితీరు సాధారణంగా ఉన్న రోగులకు ఈ మందుల వల్ల ఎలాంటి అదనపు ప్రయోజనం లేదని ఈ పరిశోధన తేల్చి చెప్పింది. ఈ సంచలన అధ్యయన వివరాలను మాడ్రిడ్‌లో జరిగిన యూరోపియన్ సొసైటీ ఆఫ్ కార్డియాలజీ కాంగ్రెస్‌లో ప్రజెంట్ చేయగా, ప్రముఖ 'ది న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్', 'యూరోపియన్ హార్ట్ జర్నల్'లలో ఏకకాలంలో ప్రచురించారు. గుండె సంబంధిత సమస్యలకు, ముఖ్యంగా గుండెపోటు వచ్చిన తర్వాత బీటా-బ్లాకర్లను వైద్యులు విస్త ృతంగా సూచిస్తుంటారు. అయితే, స్పెయిన్, ఇటలీలోని 109 ఆసుపత్రులలో 8,505 మంది రోగులపై దాదాపు నాలుగేళ్ల పాటు ఈ అధ్యయనం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న రోగులను రెండు బ ృందాలుగా విభజించి, ఒక బ ృందానికి బీటా-బ్లాకర్లు ఇచ్చి, మరో బ ృందానికి ఇవ్వకుండా పర్యవేక్షించారు. అధ్యయనం ముగిసేసరికి, రెండు బ ృందాల మధ్య మరణాల రేటు, మళ్లీ గుండెపోటు రావడం లేదా గుండె వైఫల్యంతో ఆసుపత్రిలో చేరడం వంటి విషయాల్లో పెద్దగా తేడాలు కనిపించలేదు.అయితే, ఉపవర్గాలను విశ్లేషించినప్పుడు ఒక ఆందోళనకరమైన విషయం బయటపడింది. బీటా-బ్లాకర్లు వాడిన మహిళల్లో, వాడని మహిళలతో పోలిస్తే మరణాల ముప్పు 2.7 శాతం అధికంగా ఉన్నట్లు తేలింది. అంతేకాకుండా, గుండెపోటు లేదా గుండె వైఫల్యంతో ఆసుపత్రిలో చేరే ప్రమాదం కూడా వీరిలోనే ఎక్కువగా కనిపించింది. ఆశ్చర్యకరంగా, పురుషుల్లో మాత్రం ఇలాంటి ప్రతికూల ప్రభావాలు కనిపించలేదు.ఈ ఫలితాలు వైద్య ప్రపంచంలో పెనుమార్పులకు దారితీయవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. "ప్రస్తుతం సాధారణ గుండెపోటు వచ్చిన రోగుల్లో 80 శాతానికి పైగా బీటా-బ్లాకర్లతోనే డిశ్చార్జ్ అవుతున్నారు. ఈ అధ్యయన ఫలితాలు గుండెపోటు చికిత్సా విధానంలో గత కొన్ని దశాబ్దాల్లో వచ్చిన అత్యంత కీలకమైన పురోగతి" అని అధ్యయన ప్రధాన పరిశోధకుడు బోర్జా ఇబానెజ్ తెలిపారు."ఈ అధ్యయనం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని వైద్య మార్గదర్శకాలను పునఃసమీక్షించేలా చేస్తుంది" అని మౌంట్ సినాయ్ ఫస్టర్ హార్ట్ హాస్పిటల్ ప్రెసిడెంట్, సీనియర్ ఇన్వెస్టిగేటర్ వాలెంటిన్ ఫస్టర్ అన్నారు. సాధారణంగా బీటా-బ్లాకర్ల వల్ల అలసట, గుండె స్పందన రేటు తగ్గడం, లైంగిక సమస్యలు వంటి దుష్ప్రభావాలు ఉంటాయని తెలిసినప్పటికీ, మహిళలపై ఇంతటి తీవ్ర ప్రభావం చూపడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

# అత్తగారి పాడె మోసిన చిరంజీవి...

### అల్లు రామలింగయ్య సతీమణి కనకరత్నమ్మ కన్నుమూత

### పాడె మోసిన చిరంజీవి, అల్లు అర్జున్

### కోకాపేటలో జరుగుతున్న అంత్యక్రియలు



ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన మాత ృమూర్తి, దివంగత నటుడు అల్లు రామలింగయ్య భార్య అల్లు కనకరత్నమ్మ (94) ఈ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె, తన నివాసంలోనే కన్నుమూశారు. ఆమె అంత్యక్రియలు కోకాపేటలోని ఫామ్‌హౌస్‌లో జరుగనున్నాయి. ఈ సందరరేగా ఓ భావోద్వేగ ద ృశ్యం అందరినీ కదిలించింది. మెగాస్టార్ చిరంజీవి తన అత్తమ్మ కనకరత్నమ్మ పాడెను భుజాలపై మోశారు. అల్లు అర్జున్ తో కలిసి ఆయన కనకరత్నమ్మ పాడెను మోశారు. రామ్ చరణ్ కూడా అక్కడే ఉండి, అంత్యక్రియల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఉదయమే అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్న చిరంజీవి, రామ్ చరణ్ అల్లు కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# సగానికి తగ్గిన టమోటా ధర..





మదనపల్లె టమోటా మార్కెట్(%మీుఖుఅఖుజుఖుశ్రీశ్రీవ ౹శీఫ్శీ మీుతీనెవ్%)కు అనంతపురం టమోటా మార్కెట్ దెబ్బతీస్తోంది. గత పది రోజులుగా మదనపల్లె మార్కెట్‌కు విక్రయానికి వస్తున్న టమోటా 80 శాతం తగ్గిపోగా, ధరలు కూడా సగానికి సగం తగ్గిపోయాయి. దీంతో రైతులు బేర్ మంటున్నారు. నిత్యం 1500 టన్నుల టమోటా విక్రయానికి వస్తున్న పరిస్థితి నుంచి నేడు కేవలం నిత్యం 90 టన్నుల టమోటా మాత్రమే విక్రయానికి వస్తుండటం చూస్తే మదనపల్లె మార్కెట్ ఎంత అధ్వాన స్థితికి దిగజారిందో.. తద్వారా మార్కెట్ వార్షిక ఆదాయంపై పెద్ద దెబ్బపడుతోంది.


**మదనపల్లె మార్కెట్ దినదినం తిరోగమనం** దేశంలోనే అతి పెద్ద టమోటా మార్కెట్‌గా పేరొం దిన మదనపల్లె దినదిన ప్రవర్ధమానం కాకుండా దినదినం తిరోగమనంలోకి పడిపోతోంది. 11 ఎకరాల విస్తీర?ం వున్న మార్కెట్ ఇరుకుగా మారిపోవడం, లారీ యూనియన్ల మధ్య సమ స్యలు, టమోటా లోడింగ్, అన్‌లోడింగ్, జాక్‌పాట్ విధానం, క్రేట్లకు బాడుగ తీయడం, ముఖ్యంగా ఉదయం మార్కెట్‌కు వచ్చిన రైతులకు టమోటా ట్రేడర్స్ సాయంత్రం వరకు టమోటా బిల్లులకు డబ్బులు చెల్లించకోవడం వెరసి మదనపల్లె మార్కెట్ దినదినం అథోగతి పాలవుతోంది. దీంతో టమోటా సీజన్ ముగియకనే ఇక్కడికి ప్రతిరోజు 1500 టన్నులు నుంచి నేడు 90 టన్నుల వరకు మాత్రమే విక్రయాలకు పడి పోయాయి. ఈ దెబ్బకు ఇక్కడి టమోటా ధరలు కూడా సగానికి సగం పడిపోతున్నాయి.

గత రెండు నెలలుగా మదనపల్లె మార్కెట్‌లో టమోటా ధరలు నిలకడగానే సాగాయి. కాని నాలుగు రోజులుగా ధరలు ఒక్కసారిగా సగానికి సగం పడిపోయాయి. గత జూన్, జూలై నెలలు, ఆగస్టు 22వ తేది వరకు మదనపల్లె మార్కెట్‌లో టమోటా గరిష్ఠంగా కిలో రూ.50 పలుకగా, కనిష్టగా కిలో రూ.20 పలికాయి. ఈ ధరలు పలికిన సమయంలో రైతులకు గిట్టుబాటు ధరలతో పాటు కాస్త లాభాలు కళ్ల చూసారు. కాని ఆగస్టు 22వ తేది నుంచి మదనపల్లె మార్కెట్‌లో టమోటా ధరలు ఒక్కసారిగా పతనం అవుతు న్నాయి. గరిష్ట ధర కిలో రూ. 50 నుంచి రూ.44, రూ.36, రూ.26కు పడిపోయాయి. అలాగే కనిష్ట ధర కూడా కిలో రూ.20 నుంచి కిలో రూ.15 వరకు పడిపోయింది. అంతేకాకుండా జూన్ నెలలో ప్రతిరోజు మార్కెట్‌కు సరాసరిన 1500 మెట్రిక్ టన్నుల టమోటా విక్రయానికి రాగా, జూలైలో వెయ్యి మెట్రిక్ టన్నుల టమోటా విక్రయానికి వచ్చింది. కాని జూలై 18వ తేది నుంచి మార్కెట్‌కు వచ్చే టమోటా గణనీయంగా తగ్గిపోతూ ప్రతి రోజు 500 మెట్రిక్ టన్నులకు పడిపోయింది. ఇదే ఆగస్టు నెల ప్రారంభంలో 300 టన్నులు రాగా నేడు కేవలం 96 మెట్రిక్ టన్నులకే టమోటా దిగుబడి పడిపోయింది.

**అనంతపురం సీజన్ ఎఫెక్ట్...** అనంతపురం జిల్లాలో జూలై నెల నుంచి టమోటా దిగుబడి ప్రారంభమవుతుంది. ముఖ్యంగా వేడి వాతావరణం పోయి, వాతావరణం చల్లబడటం, వర్షాలు పడుతుండటంతో అక్కడి టమోటా తోటల్లో దిగుబడి ఒక్కసారిగా పెరిగిపోయింది. దీంతో వ్యాపారులు కూడా మదనపల్లె మార్కెట్‌ను వదిలేసి అనంతపురం మార్కెట్‌కు పోలోమంటూ వెళ్లి పోయారు. ఇది కూడా మదనపల్లె మార్కెట్‌లో ధరలు పడిపోవడానికి ఒక కారణంగా చెబుతు న్నారు. అంతేకాకుండా ఇక్కడ సీజన్ ముగుస్తుం డడంతో టమోటా నాణ్యత కూడా తగ్గిపోవడం మరో కారణంగా చెప్పవచ్చు. అంతేకాకుండా మదనపల్లె మార్కెట్‌తో పోలిస్తే ములకలచెరువు, అంగళ్లు, గుర్రంకొండ మార్కెట్‌లో రైతులు తీసు కొచ్చే టమోటాలకు మంచి ధరలు వస్తుండటంతో రైతులు ఈ మార్కెట్‌లకే ప్రాధాన్యత ఇస్తూ మదన పల్లె మార్కెట్‌ను తిరస్కరిస్తున్నారు.

దీంతో దేశంలో అతిపెద్ద టమోటా మార్కెట్‌గా పేరుపొందిన మదనపల్లె మార్కెట్ తిరోగమనంలో పడిపోతోంది. మదనపల్లె టమోటా మార్కెట్‌కు గతంలో మార్కెట్ సెస్సు కింద వసూలు చేయడం, మండీల అద్దెలు, మార్కెట్‌లో షాపింగ్ గదుల అద్దె కలిపి వార్షిక ఆదాయం రూ.3కోట్లకు పైగా వచ్చేది. భవిష్యత్‌లో పై తెలిపిన పరిస్థితులు కొనసాగితే మదనపల్లె మార్కెట్ వార్షిక ఆదాయం గణనీయంగా పడిపోయి, సగానికి సగం తగ్గిపోయినా ఆశ్చర్యపడనవసరం లేదని విశ్లేషకుల అభిప్రాయం. ఇకనైనా జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు మదన పల్లె మార్కెట్ అభివ ృద్ధికి క ృషి చేయాల్సి వుంది.

## వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళతా: సీఎం చంద్రబాబు




పవిత్రమైన సంకల్పంతో ఏ పని మొదలుపెట్టినా విజయం తథ్యమని, ఆ తిరుమల వెంకన్నపై పూర్తి భారం వేసి రాష్ట్రాభివ ృద్ధి కోసం బుల్లెట్‌లా ముందుకు దూసుకెళతానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. కరవుతో అల్లాడే రాయలసీమను రతనాల సీమగా మార్చే పూర్తి బాధ్యత తనదేనని ఆయన ఉదాటించారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని పరమసముద్రం వద్దకు క ృషా? జలాలు చేరుకున్న చారిత్రక సందరరేగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముందు ఆయన క ృషా? నదికి జలహారతి ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సభలో చంద్రబాబు మాట్లాడుతూ, "ఈ జలాలతో కుప్పానికి రెండేళ్ల ముందే క ృషా? పుష్కరాలు వచ్చాయి. ఒకప్పుడు కరవు వస్తే పశువుల దాహం తీర్చడానికి రైళ్లలో నీళ్లు తెప్పించుకున్న దుస్థితి నుంచి, ఇవాళ 738 కిలోమీటర్ల దూరం నుంచి క ృషా? జలాలను ఇక్కడికి తీసుకురాగలిగాం. ఇది తెలుగుదేశం ప్రభుత్వ ఘనత. మల్యాల నుంచి 27 లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా నీటిని తరలించి అసాధ్యాన్ని సుసాధ్యం చేశాం. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లోని 110 చెరువులను నింపే అవకాశం ఇప్పుడు కలిగింది" అని వివరించారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించగలిగితే తన జన్మ సార్థకమవుతుందని ఆయన భావోద్వేగంగా అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "2014-19 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టుల కోసం మేము రూ.12,500 కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ ఐదేళ్ల పాలనలో కేవలం రూ.2 వేల కోట్లతో సరిపెట్టింది. వాళ్లు అసత్యాలు చెప్పడంలో దిట్టలు. గేట్లతో సెట్టింగ్‌లు చేసి నీళ్లు తెచ్చినట్లు నాటకాలడటం తప్ప చేసిందేమీ లేదు. మేము కష్టపడి నీళ్లు తీసుకొస్తే ఇప్పుడు జీరి?ంచుకోలేకపోతున్నారు" అని మండిపడ్డారు. మంచి పనులను అడ్డుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీ ఒక విషవ ృక్షంగా మారిందని, దమ్ముంటే అభివ ృద్ధి, సంక్షేమంలో పోటీ పడాలని సవాల్ విసిరారు. భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ, హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 ప్రాజెక్టుల ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించడంతో పాటు పరిశ్రమలకు కూడా నీళ్లు ఇస్తామని తెలిపారు. "ఇప్పుడు కుప్పానికి నీళ్లు వచ్చాయి. రాబోయే ఏడాది కాలంలోగా హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లు ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటున్నాను" అని హామీ ఇచ్చారు. పోలవరం-బనకచర్ల అనుసంధానం పూర్తి చేసి, వంశధార నుంచి పెన్నా నది వరకు నదులను అనుసంధానిస్తే రాష్ట్రంలో కరవు అనే మాటే వినిపించదని స్పష్టం చేశారు. నీళ్లు లేని పరిస్థితి వస్తేనే నీటి విలువ తెలుస్తుందని, భూమిని కూడా ఒక జలాశయంగా మార్చడం ఎంతో ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. నదుల అనుసంధానం ప్రయోజనాలను తెలంగాణ నేతలు కూడా గ్రహించాలని ఈ సందరరేగా ఆయన సూచించారు.

## చెన్నైలో ఉన్నప్పటి నుంచి కనకరత్నమ్మ గారు ఎంతో ఆప్యాయత చూపేవారు: పవన్ కల్యాణ్

ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్ కుటుంబంలో విషాదం నెలకొంది. ఆయన మాతృమూర్తి, దివంగత ప్రముఖ నటుడు అల్లు రామలింగయ్య అర్ధాంగి అల్లు కనకరత్నమ్మ తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలియగానే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కనకరత్నమ్మ మ ృతి పట్ల ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందరరేగా పవన్ కల్యాణ్, అల్లు కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. చెన్నైలో ఉన్నప్పటి నుంచి కనకరత్నమ్మ ఎంతో ఆప్యాయత చూపేవారని ఆయన స్మరించుకున్నారు. ఆమె గొప్ప మాత ృమూర్తి అని, తమ వదినమ్మ అయిన సురేఖ గారిని ఎంతో ప్రేమాభిమానాలతో తీర్చిదిద్దారని పవన్ కల్యాణ్ కొనియాడారు. చుట్టూ ఉన్నవారి పట్ల ప్రేమగా మెలగడం సురేఖ గారు తల్లి కనకరత్నమ్మ నుంచే నేర్చుకున్నారని ఆయన పేర్కొన్నారు. కనకరత్నమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ కష్ట సమయంలో అల్లు అరవింద్ గారికి, వారి కుటుంబ సభ్యులందరికీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

## భిన్న ప్రతిభావంతుల సమస్యలను కేబినెట్ లో చర్చిస్తాం: పవన్ కల్యాణ్

**విశాఖలో ఉప ముఖ్యమంత్రి పవన్‌ను కలిసిన దివ్యాంగులు**
**తమ సమస్యలపై వినతిపత్రం అందజేత**
**జీవో నంబర్ 2 సవరణ, వ్యక్తిగత రేషన్ కార్డుల మంజూరుపై విజ్ఞప్తి**
**సమస్యలను కేబినెట్‌లో చర్చిస్తానని పవన్ హామీ**
**ఆటో డ్రైవర్ల సమస్యలపైనా డిప్యూటీ సీఎంకు వినతి**
**స్త్రీ శక్తి పథకంతో తగ్గిన ఆదాయంపై ఆటో డ్రైవర్ల ఆవేదన**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక ద ృష్టి సారించారు. విశాఖపట్నం పర్యటనలో భాగంగా తనను కలిసిన విభిన్న ప్రతిభావంతులు, ఆటో డ్రైవర్ల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను మంత్రివర్గ సమావేశంలో చర్చించి, పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు.శనివారం నాడు విశాఖలో విజువల్లీ ఛాలెంజ్డ్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసి తమ ఇబ్బందులను విన్నవించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 2ను సవరించి, రోస్టర్ పాయింట్ 6ను జనరల్ కేటగిరీకి మార్చాలని కోరారు. ఈ మార్పు వల్ల, అర్హులైన అంధ పురుష అభ్యర్థులకు కూడా ఉద్యోగావకాశాల్లో మేలు జరుగుతుందని వారు వివరించారు.దీనితో పాటు, విభిన్న ప్రతిభావంతులకు వ్యక్తిగత రేషన్ కార్డులు మంజూరు చేస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతాయని విజ్ఞప్తి చేశారు. సామాజిక పింఛన్ల పంపిణీలో ఎదురవుతున్న సమస్యలను కూడా వారు పవన్ ద ృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలను ఓపికగా విన్న పవన్, ఈ అంశాలన్నింటినీ కేబినెట్ సమావేశంలో ప్రస్తావించి, పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా, విశాఖపట్నానికి చెందిన పలువురు ఆటో డ్రైవర్లు కూడా వినతి పత్రం సమర్పించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో తమ ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన పవన్ కల్యాణ్, 'స్త్రీ శక్తి' పథకం అనేది సూపర్ సిక్స్ హామీలలో భాగమని, మహిళలకు ఆర్థికంగా అండగా నిలవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. అయితే, ఆటో డ్రైవర్లు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు పెంచుకునే అంశాన్ని, వారు ప్రస్తావించిన ఇతర సమస్యలను కూడా మంత్రివర్గం ద ృష్టికి తీసుకువెళతానని తెలిపారు.

## అనుమతిస్తే బీజేపీ అగ్రనేతల మద్దతు కోరతాను: జస్టిస్ సుదర్శన్ రెడ్డి

వ్యక్తిగత సామర్థ్యాలను పరిగణలోకి తీసుకుని, పార్టీలతో సంబంధం లేకుండా తనకు మద్దతు ఇవ్వాలని రాజ్యసభ, లోక్‌సభ సభ్యులందరినీ కోరుతున్నానని ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రతిపక్షాల అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఒకవేళ అనుమతి లభిస్తే, బీజేపీ అగ్రనేతల మద్దతు కోరేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని ఆయన పేర్కొన్నారు. తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరుతూ ఎంపీలందరికీ లేఖలు రాసినట్లు ఆయన వెల్లడించారు. బీహార్‌లో చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. మెజార్టీ ఉన్నంత మాత్రాన ఇష్టానుసారం వ్యవహరించడానికి అధికారం ఇచ్చినట్లు కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఝార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కేంద్రం ఇబ్బందులకు గురి చేసిందని ఆయన ఆరోపించారు. ఆయన వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసిందని ఆయన అన్నారు. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. ఎన్డీయే కూటమి అభ్యర్థిగా సీపీ రాధాక ృష?న్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి పోటీ చేస్తున్నారు. పలు రాష్ట్రాల్లో పర్యటిస్తున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి మద్దతు కూడగడుతున్నారు. ఉపరాష్ట్రపతిని ఎన్నుకునేది రాజకీయ పార్టీలు కాదని, గౌరవ పార్లమెంటు సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ అని తెలిపారు. విచక్షణా శక్తితో ఓటు వేయాలని ప్రతి ఒక్క ఎంపీకి లిఖితపూర్వక అభ్యర్థన పంపుతున్నట్లు ఆయన చెప్పారు.

## అభివ ృద్ధి ఎక్కడ బ్రదర్స్..?

**సమస్యల వలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రకాషరెడ్డి స్వగ్రామం**
**తోపుదుర్తిలో డ్రైనేజీ కాలువలు కూడా లేని దుస్థితి**
**రోడ్లపైనే మురుగునీరు**
**అసంపూర్తిగా నాడు-నేడు పనులు**
**జగనన్న కాలనీలో ఆగిపోయిన ఇళ్ల నిర్మాణాలు**
**ఐదేళ్లు అధికారంలో ఉన్నా.. సొంతూరికి చేసింది శూన్యం**



రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాషరెడ్డి స్వగ్రామం మండలంలోని తోపుదుర్తి సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. నియోజకవర్గాన్ని ఎంతో అభివ ృద్ధి చేశామని తోపుదుర్తి బ్రదర్స్ గొప్పలు పోతుంటారు. వారి స్వగ్రామంలోనే అభివ ృద్ధి కరువైంది. గెలిపించిన ఊరినే తోపుదుర్తి సోదరులు పట్టించుకోలేదని గ్రావమస్థులు విమర్శిస్తున్నారు. గ్రామంలో 520 కుటుంబాలు నివాసముంటున్నాయి. వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చేశారనే విమర్శలు ఉన్నాయి. గ్రామంలో తాగునీరు లేక, మురుగునీటితో నిండిన వీధులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**రోడ్లపైనే మురుగునీరు** గ్రామంలో మురుగు కాలువలు లేక రోడ్డుపైనే మురుగు నీరు ప్రవహిస్తోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్ల ముందు నడవలేకపోతున్నారు. పీర్ల మసీదు వీధి, ప్రధాన రోడ్డు, బీసీ కాలనీ, వాల్మీకి విగ్రహం పడమటి వీధి, చెరువు దారి పక్క వీధి, కాపుగేరి తదితర ప్రాంతాల్లో మురుగు నీటితో తీవ్ర అసౌకర్యంగా మారింది. రోడ్లపైనే మురుగునీరు నిల్వ ఉంటోంది. దుర్వాసన వెదజల్లుతోందని గ్రామస్థులు వాపోతున్నారు. సమస్యలతో సతమవుతున్నామని వాపోతున్నారు.

## ప్రాణం తీసిన కుటుంబ కలహాలు

**ఆత్మహత్య చేసుకున్న అసిస్టెంట్ ప్రొఫెసర్**
**రావికంపాడు వద్ద రైలు కింద పడి మృతి**
**తనను క్షమించాలంటూ వాట్సాప్ మెసేజ్**



కాకినాడ జేఎన్టీయూలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న మట్ల శ్రీనివాస్(36) రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ కలహాలే అతడి మరణానికి కారణమని తెలుస్తోంది. ఆత్మహత్య చేసుకునే ముందు 'నన్ను క్షమించండి' అంటూ తల్లిదండ్రులకు, పిల్లలకు వాట్సాప్ మెసేజ్ పెట్టారు. కాకినాడ జిల్లాలోని తుని రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని తొండంగి మండలం రావికంపాడు రైల్వే యార్డు సమీపంలో శుక్రవారం రాత్రి ఈ ఘటన జరిగింది. తుని రైల్వే ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాసరావు, మ ృతుడి బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తొండంగి మండలం రావికంపాడు గ్రామానికి చెందిన మట్ల శ్రీనివాస్(36) కాకినాడ జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీలో కాంట్రాక్టు పద్ధతిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా 13ఏళ్లుగా పనిచేస్తున్నారు. అతడు భార్య దివ్య, పిల్లలు సాన్విత(11), అవినాష్ (8)లతో కలిసి కాకినాడలో నివసిస్తున్నారు. భార్యభర్తల మధ్య వచ్చిన వివాదం కారణంగా అన్నవరం పోలీస్ స్టేషన్‌లో భార్య కేసు పెట్టారు. దీంతో మనస్తాపానికి గురైన పోలీస్ స్టేషన్‌కు వెళ్తున్నానంటూ తండ్రికి చెప్పి బయటకు వెళ్లారు. ఇంటి నుంచి వెళ్లిన శ్రీనివాస్ రావికంపాడు రైల్వే యార్డు సమీపంలో రైలు కింద తలపెట్టి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి మ ృతదేహాన్ని బంధువులకు అప్పగించామని రైల్వే పోలీసులు తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్తానని చెప్పి.. వెళ్లిన కాసేపటికే 'క్షమించండి' అంటూ సాన్విత, అవినాష్, అమ్మానాన్నలకు మెసేజ్ పెట్టాడని, దాన్ని చూసి అతడి కోసం గాలించగా.. రైలు పట్టాలపై శవమై కనిపించాడని బంధువులు చెప్పారు. గతంలో రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో శ్రీనివాస్ తల్లి గంగ నడవలేని స్థితిలో ఉన్నారు. తనకు మందులు తెచ్చి ఇచ్చి.. ఇంతలోనే ఈ దారుణానికి పాల్పడ్డాడని ఆ తల్లి విలపిస్తోంది. తండ్రి కూడా తీవ్ర అనారోగ్యంతో ఉన్నారు. ఇంటికి ఆసరాగా ఉన్న కొడుకు.. కళ్లెదుటే కడతేరిపోవడంతో వారిని ఓదార్చడం ఎవరి తరం కావడం లేదు.

## అమిత్ షా విమానంలో సాంకేతిక లోపం.. తన ఫ్లైట్ ఇచ్చిన ఏక్‌నాథ్ షిండే!

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముంబై పర్యటనలో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. రెండు రోజుల ముంబై పర్యటన ముగించుకుని తిరిగి గుజరాత్‌కు బయలుదేరే సమయంలో ఆయన ప్రయాణించాల్సిన విమానంలో ఆకస్మికంగా సాంకేతిక లోపం తలెత్తింది. ఈ విషయం తెలిసిన వెంటనే మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే స్పందించి, తన విమానాన్ని దేశ హోంమంత్రి వినియోగానికి అందించారు. దీంతో అమిత్ షా తన కుటుంబ సభ్యులతో కలిసి షిండే విమానంలో గుజరాత్‌కు బయలుదేరి వెళ్లారు. నిన్న రాత్రి ముంబై చేరుకున్న అమిత్ షా, తన పర్యటనలో భాగంగా పలు కీలక సమావేశాల్లో పాల్గొన్నారు.

## ఐటీబీపీ కానిస్టేబుల్ ఆత్మహత్య

విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం పందలపాక సమీపంలోని 56వ ఇండో టిబెటెన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) బెటాలియన్ హెడ్ క్వార్టర్స్‌లో ఒక కానిస్టేబుల్ (జీడీ) శుక్రవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నట్టు సీఐ చింతా వాసునాయుడు తెలిపారు. కర్నూలు జిల్లా డోన్ మండలం ఆర్ఎస్ రంగాపురం ప్రాంతానికి చెందిన జగదల నరేంద్రనాథ్ (32) ఐటీబీపీలో కానిస్టేబుల్‌గా (జీడీ)గా పనిచేస్తున్నారు. 2014లో పోలీస్ శాఖలో చేరిన నరేంద్రనాథ్ గత 15 నెలలుగా 56వ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. శుక్రవారం గార్డు విధులు నిర్వర్తిస్తూ రాత్రి ఏడు గంటల ప్రాంతంలో బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌లోని మామిడి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు బెటాలియన్ ఇన్‌చార్జి సూరజ్ ప్రకాష్ జోషి ఆనందపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి సీఐ చింతా వాసునాయుడు, ఎస్ఐ సంతోష్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు. నరేంద్రనాథ్ కొంతకాలంగా మానసిక సమస్యతో బాపడుతున్నారని, గతంలో ఢిల్లీలో చికిత్స తీసుకున్నారని తెలిసింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com